శనివారం
17•2•2018
హైదరాబాద్
• వెల.5 రూ.
• సంపుటి 7 • సంచిక 251
• పేజీలు : 24 + (24/20/16)

మన రాష్ట్రం • మన పత్రిక

నమస్తే తెలంగాణ

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM HYDERABAD I KARIMNAGAR I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD





రిజర్వాయర్లలో స్వల్పంగా తగ్గిన నీటిమట్టం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉన్న 91 ప్రధాన రిజర్వాయర్లలో నీటిమట్టం రెండు శాతానికి తగ్గిందని కేంద్ర జలవనరులశాఖ తెలిపింది. వివిధ రిజర్వాయర్లలో 41 శాతం నుంచి 39 శాతానికి నీటిమట్టం తగ్గిందని పేర్కొన్నది. గత ఫిబ్రవరి 15న ఈ రిజర్వాయర్లలో 63.597 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిమట్టం ఉన్నదని పేర్కొన్నది. గత ఏడాది ఈ సమయంలో రిజర్వాయర్లలో 88శాతం నీటిమట్టం ఉన్నదని తెలిపింది. పంజాబ్, రాజస్థాన్, జార్ఖండ్, ఒడిశా, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ర్టాల్లోని రిజర్వాయర్లలో గత ఏడాదికన్న నీటిమట్టం తక్కువగా నమోదైందని తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రిజర్వాయర్లలో గత ఏడాది ఉన్న స్థాయిలోనే ఈ ఏడుకూడా నీటిమట్టం ఉన్నదని తెలిపింది.

మాల్దీవులు సంక్షోభ పరిష్కారానికి చొరవ తీసుకోండి

ఐరాసను కోరిన ప్రతిపక్ష పార్టీల కూటమి

కొలంబో, ఫిబ్రవరి 16: మాల్దీవుల్లో నెలకొన్న రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరించడానికి రాజకీయ పార్టీలు, ప్రభుత్వంతో చర్చలు జరుపాలని ప్రతిపక్షపార్టీలు ఐక్యరాజ్యసమితి(ఐరాస)ని కోరాయి. ప్రతిపక్షాలకు నేతృత్వం వహిస్తున్న మాజీ అధ్యక్షుడు మహ్మద్ నషీద్ మాట్లాడుతూ ప్రతిపక్షపార్టీల కూటమికి, ప్రభుత్వానికి మధ్య చర్చలు జరిగేలా ఐరాస చొరవ తీసుకోవాలని కోరామని, తమ వినతికి ఐరాస సానుకూలంగా స్పందించిందని తెలిపారు. జైలులో ఉన్న రాజకీయ నాయకులను విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని నషీద్ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఆవరణలో ఉన్న సైన్యాన్ని వెనుకకు పిలువాలని, పార్లమెంట్ సజావుగా సాగేలా చూడాలని సూచించారు.





శనివారం
17•2•2018
హైదరాబాద్

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE





తెలంగాణ రాష్ట్రాన్ని దిగ్విజయంగా సాధించిన పోరాట యోధుడు, బంగారు తెలంగాణ
సాధనకు అలుపెరుగక కృషి చేస్తున్న మహానేత... తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో
అగ్రగామిగా నిలబెట్టిన దార్శనికుడు... వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులందరిలో
అగ్రస్థాన నిలిచిన జననేత, ఇంటింటికీ తాగునీటిని అందిస్తున్న అపర భగీరథుడు...
కోట్లాది హృదయాలు కొల్లగొట్టిన ప్రజానేత... నాయకత్వానికి నయా నిర్వచనంగా
నిలిచిన కారణ జన్ముడు, నిష్కల్మష నాయకుడు
ఫార్మర్స్ నుండి ఫార్మాస్యుటికల్స్ వరకూ ప్రతి రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న
శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
HETERO
Hetero Group of Companies
Catalysis Advt.



25 సంవత్సరాలుగా R.S.బ్రదర్స్‌ని ఆదరిస్తున్న...
మీ నమ్మకమే మా విజయం!
గత 25 సంవత్సరాలుగా
లక్షలాది పెళ్లిళ్లకు సాంప్రదాయ
పట్టుచీరలనందించిన ఏకైక సంస్థ
R.S. బ్రదర్స్ అదే నాణ్యత...
అదే నమ్మకం...అవే తక్కువ ధరలు
నాటితరం నుండి నేటితరం
వరకూ... ఏ శుభకార్యమైనా...
అందరూ మొదట ఎంచుకునేది
అందరికీ నమ్మకమైనది
R.S. బ్రదర్స్
సుమాంజలి పట్టు ₹950 ₹695
కామాక్షి పట్టు ₹3850 ₹2695
కావేరి పట్టు ₹3450 ₹2150
కళాంజలి పట్టు బ్రొకేట్ ₹6850 ₹4295
కంచి జరి బ్రొకేట్ ₹17450 ₹8995
మీనాక్షి పట్టు ₹4450 ₹2995
కోవై పట్టు ₹2250 ₹1595
టిష్యు పట్టు ₹1995 ₹1250
హై ఫ్యాన్సీ డిజైనర్ శారీస్, డ్రెస్‌మెటీరియల్స్,
బ్రాండెడ్ మెన్స్ వేర్, ఎత్నిక్ వేర్, మరియు
ప్రముఖ మిల్లుల సూటింగ్స్ & షర్టింగ్స్,
సరికొత్త వెరైటీలలో కిడ్స్ వేర్
BAJAJ FINSERV
ప్రతివారం ఒక
లక్కీ విజేత
ట్యాబ్‌ను ఉచితంగా పొందండి
R.S. Brothers™
Retail India Pvt. Ltd.
Hyderabad | Secunderabad
*Conditions apply

శనివారం
17•2•2018

మన రాష్ట్రం • మన పత్రిక

నమస్తే తెలంగాణ

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE





కార్యసాధకుడు మన కేసీఆర్!

నేడు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు జన్మదినం

అద్భుతాలను కలగనడం ఆయన హాబీ! వాటిని అవలీలగా సాకారం చేసేయడం ఆయన స్టైల్! అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఆయనకలవాటు! ముళ్లూరాళ్లూ అవాంతరాలున్న బాటలను ముచ్చటైన రహదారులుగా తీర్చిదిద్దే కార్మికుడు! తెలంగాణపై ఆపేక్ష.. తెలంగాణకు రక్ష.. బంగారు తెలంగాణ నిర్మాణానికి సంకల్పం తీసుకున్న దక్ష! కేసీఆర్! మూడక్షరాల పేరున్న తెలంగాణ మహర్షి! ఉచ్ఛ్వాసనిశ్వాసల్లో తెలంగాణనే నింపుకొన్న నిలువెత్తు మూర్తిమత్వం! గిట్టనిశక్తులు విమర్శలను, విషాగ్నులను కురిపిస్తున్నా.. బెదరక, సడలక ముందుకు సాగుతున్న ధీరుడు! లక్ష్యసాధన కోసం మృత్యువునే ముద్దాడేందుకు తెగించి.. సాధించిన సాహసి.. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు!!

ఆయన కృషికి సాక్ష్యమే నేటి స్వేచ్ఛా తెలంగాణం! ఆయన త్యాగానికి రూపమే నేటి స్వరాష్ట్రం! యాచించే స్థితి నుంచి.. శాసించుకునే స్థాయికి కష్టపడి తెచ్చిన తెలంగాణను ఇష్టపడి చేస్తున్న అభివృద్ధి! అందుకు ఉదాహరణలే.. స్ఫూర్తిదాయకంగా పూర్తవుతున్న కాళేశ్వరం సహా సాగునీటి దేవాలయాలు.. గంగాళాలుగా మారి జలకళ సంతరించుకుంటున్న కాకతీయ చెరువులు.. ఫ్లోరైడ్ రక్కసిని వెక్కిరిస్తూ భగీరథ ప్రయత్నంతో ఇంటింటికీ అందుతున్న స్వచ్ఛమైన తాగునీళ్లు.. హరితహారంతో పరుచుకుంటున్న పచ్చదనం.. భద్రంగా శాంతిభద్రతలు.. మళ్లీ పరిశ్రమల కోలాహలం.. వెల్లువలా పెట్టుబడుల జాతరలు.. విశిష్ట అంతర్జాతీయ సదస్సుల తళుకులు.. ఐటీ మెరుపులు.. రాష్ట్రమంతటా నిరంతర విద్యుత్ ధగధగలు.. అబ్బురపడిన దేశ విదేశీ నేతల ప్రశంసలు!

నాలుగు కోట్ల మందికేకాదు.. నలుగురు బడుగులకు ప్రయోజనం కల్పించేదైతే చాలు.. పదిమందికీ పనికొస్తుందంటే చాలు.. చేసి తీరాలన్న తపన! నాటి ఉద్యమ నినాదాలకు వాస్తవరూపం కల్పించాలన్న ఆర్తి! భావి సమాజం భద్రంగా ఉండాలన్నదే ఆలోచన! గోసపడుతున్న కుటుంబాలకు ఆయన పెద్ద దిక్కు!! అందుకు తార్కాణాలే సబ్బండవర్ణాలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు.. ఆసరాగా నిలుస్తున్న పింఛన్లు.. వినూత్నంగా ప్రకటించిన పంట పెట్టుబడి పథకం.. తల్లీపిల్లల క్షేమాన్ని

మిగతా 6వ పేజీలో



కర్ణాటకకు అదనంగా 14 టీఎంసీలు

కావేరి కేటాయింపుల్లో సీడబ్ల్యూడీటీ అవార్డును సవరించిన సుప్రీంకోర్టు 18

సలామ్ హైదరాబాద్!

ప్యార్ మొహబ్బత్‌కా షహర్



ఇరాన్ అధ్యక్షుడు రౌహానీ ప్రశంసలు 9

అగ్గువకే డబుల్‌కు ఉక్కు

డబుల్ బెడ్‌రూం ఇండ్లకు టన్ను ఉక్కుపై రూ.10 వేల తగ్గింపునకు స్టీల్ కంపెనీల అంగీకారం

- ఉక్కు కంపెనీల యజమానులతో ఫలించిన మంత్రులు కేటీఆర్, ఇంద్రకరణ్‌రెడ్డి చర్చలు
- గృహనిర్మాణశాఖపై తగ్గిన రూ.264.60 కోట్ల భారం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి ఉక్కును తక్కువ ధరకు విక్రయించేందుకు స్టీల్ కంపెనీలు ముందుకొచ్చాయి. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలకశాఖల మంత్రి కే తారకరామారావు, గృహనిర్మాణశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పలుదఫాలుగా చర్చలు జరిపిన నేపథ్యంలో టన్ను ఉక్కును దాదాపు పదివేల రూపాయల తక్కువ ధరకు అమ్మేందుకు కంపెనీల యజమానులు అంగీకరించారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో టన్ను ఉక్కు ధర రూ.53,100 (జీఎస్టీతో కలిపి) ఉండగా, డబుల్ బెడ్‌రూం ఇండ్లకు రూ.43,660కే విక్రయించేందుకు అంగీకరించాయి. బహిరంగ మార్కెట్‌తో పోల్చుకొంటే, రూ.9,440 తక్కువ. దీంతో గృహనిర్మాణశాఖపై రూ.264.60 కోట్ల భారం తగ్గినట్టయ్యింది. డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పథకం ప్రారంభించినపుడు టన్ను స్టీల్ ధర పన్నులతో కలుపుకొని రూ.32,550 ఉండేది. శుక్రవారం బేగంపేటలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి కేటీఆర్.. ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి స్టీల్‌కంపెనీల యజమానులతో సమావేశమయ్యారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఉక్కును నిర్దిష్ట ధర(బేస్‌రేటు)కు అందించాలని స్టీల్ కంపెనీలను మంత్రులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడాలేనివిధంగా నిరుపేదలకు నాణ్యతతో విశాలమైన డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మిస్తున్నదని, ఇటువంటి ఉన్నత కార్యక్రమానికి లాభాపేక్షతో

మిగతా 9వ పేజీలో

తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి రూ.547 కోట్లు

కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ పాత ఉమ్మడి జిల్లాల్లో రహదారుల నిర్మాణం

కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కృతజ్ఞతలు 17



శుక్రవారం తుర్కయాంజాల్ జేబీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన భారీ బహిరంగసభలో హయత్‌నగర్ మాజీ జెడ్పీటీసీ నోముల క్రిష్ణగౌడ్‌కు టీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, తీగల కృష్ణారెడ్డి తదితరులు కూడా ఉన్నారు.

దేశానికే ఆదర్శం తెలంగాణ అభివృద్ధి

అన్ని రంగాల్లో దూసుకుపోతున్న రాష్ట్రం.. సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు భరోసా

పాలమూరు ఎత్తిపోతలతో 85వేల ఎకరాలకు సాగునీరు

సాగునీటి కోసం ఏటా రూ.25వేల కోట్లు ఖర్చు

గడ్డాలు పెంచితే గబ్బర్‌సింగ్‌లు కారు..

తుర్కయాంజాల్ బహిరంగసభలో మంత్రి కే తారకరామారావు 9



ఖమ్మంలో టాస్క్ సెంటర్

- ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి కేటీఆర్
- అనుమతి పత్రాలు అందజేసిన టాస్క్ సీఈవో సుజీవ్‌నాయర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: హైదరాబాద్, వరంగల్‌తోపాటు కొత్తగా ఖమ్మంకు టాస్క్ మంజూరైంది. తెలంగాణ యువతను కార్పొరేట్ కొలువులకు సిద్ధం చేయడంలో భాగంగా ఐటీశాఖ సారథ్యంలో రూపుదిద్దుకున్న టాస్క్ ద్వితీయ శ్రేణి నగరాల బాట పడుతున్నది. హైదరాబాద్‌లోని టాస్క్ కేంద్రం విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉద్యోగాల కల్పనలో ముందుకు సాగుతుండగా, వరంగల్‌లో కొద్దికాలం కిందట టాస్క్ ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. ఖమ్మంలో టాస్క్ ఏర్పాటుచేయాలన్న స్థానిక ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ చేసిన విజ్ఞప్తికి మంత్రి కేటీఆర్‌కు ఓకే చెప్పారు. ఈ మేరకు అనుమతి పత్రాలను ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కు టాస్క్ సీఈవో సుజీవ్‌నాయర్ అందజేశారు. ఇదే విషయాన్ని మంత్రి కేటీఆర్‌కు ట్వీట్ ద్వారా ఎమ్మెల్యే అజయ్ తెలిపారు. మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో స్పందిస్తూ ఉద్యోగాలకు సిద్ధమయ్యేలా యువతలో సామర్థ్యాలను పెంపొందించేందుకు ఖమ్మంలో టాస్క్ ఏర్పాటుకానుండడం సంతోషకరమని పేర్కొన్నారు.

ఇంటింటికీ బ్రాడ్‌బ్యాండ్ పైలెట్ ప్రాజెక్టు

- వరల్డ్ ఐటీ కాంగ్రెస్ వేదికగా ఆవిష్కారం
- ప్రతిష్ఠాత్మక సదస్సులో దిగ్గజాల సమక్షంలో ప్రాజెక్టు పనితీరు వివరించనున్న మంత్రి కేటీఆర్
- 30వేల కిలోమీటర్ల మేర ఆప్టిక్‌ఫైబర్ లైన్ల పూర్తి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఇంటింటికీ బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీర్చిదిద్దిన టీ-ఫైబర్‌గ్రిడ్ పథకం పైలట్ ప్రాజెక్టు వరల్డ్ ఐటీ కాంగ్రెస్ వేదికగా ఆవిష్కారం కానుంది. సాంకేతిక విప్లవంలో మొదటిసారిగా ప్రతి గ్రామంలోని ప్రతి నివాసానికీ బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్ అందించేందుకు ఈ పథకాన్ని ఉద్దేశించారు. ఈ నెల 19 నుంచి 24 వరకు జరుగనున్న ప్రపంచ ఐటీ కాం గ్రెస్‌కు హాజరయ్యే వివిధ దేశాల ప్రతినిధులకు ఈ ప్రాజెక్టు పనితీరు గురించి మంత్రి కేటీఆర్ వివరించనున్నారు. పౌరసేవలను నేరుగా ప్రజలకే అందుబాటులోకి తేవడం, సామాన్యుడికి సాంకేతిక విప్లవ ఫలాలను అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకం మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కే తారక రామారావు టీ-ఫైబర్‌గ్రిడ్‌కు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ ప్రాజెక్టుతో కలిపి ఐటీ శాఖ టీ-ఫైబర్‌గ్రిడ్‌ను ముందుకుతీసుకుపోతున్నది. శరవేగంగా డక్ట్‌లు నిర్మిస్తూ, ఆప్టిక్ ఫైబర్ లైన్లు వేస్తున్నది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 30,000 కిలోమీటర్ల మేర ప్రధాన ఆప్టిక్ ఫైబర్ వేశారు. డిసెంబర్ 2018 నాటికి పూర్తిస్థాయిలో ఆప్టిక్ ఫైబర్ వేయాలని నిర్ణయించుకున్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.5500 కోట్లు కాగా, మిషన్ భగీరథతో సమన్వయం చేసుకోవడంవల్ల డక్ట్‌ల తవ్వకంలో రూ.1500 కోట్లు ఆదా అయ్యాయి. భారత్‌నెట్ కింద కేంద్రం రూ.1,242 కోట్లు అందించనుంది. మిగతా మొత్తాన్ని రుణం రూపంలో రాష్ట్ర ప్రభుత్వం సేకరించనుంది. పైలెట్ ప్రాజెక్ట్ దశలోనే అంతర్జాతీయ దిగ్గజాలు ఇందులో పాలుపంచుకుంటున్నాయి. ఇప్పటికే సిస్కో, హెచ్‌పీ, ఎల్‌ఆండ్‌టీ, టెరాసాఫ్ట్, కార్పస్, తేజాస్ నెట్‌వర్క్, డీలింక్, ఇంటెక్స్, స్మార్టాన్, హెచ్‌ఎఫ్‌సీఎల్ గ్రూపులు ముందుకు వచ్చాయి. పలు సంస్థలు దాదాపు రూ.11 కోట్లతో భాగస్వామ్యం పంచుకున్నాయి. టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ నెట్‌వర్క్(టీడీఎన్) పేరుతో హైదరాబాద్ సమీపంలోని మహేశ్వరంలో నాలుగు గ్రామాల్లో ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టు సర్వం సిద్ధమయింది. వచ్చే జనవరి నుంచి సేవలను అందించనుంది. మహేశ్వరం, తుమ్మలూరు, మన్సాన్‌పల్లి, సింగూర్‌పూర్ గ్రామాల్లో ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టుగా అధ్యయనం చేయనున్నారు. దాదాపు 500 నివాసాలు, 50 ప్రభుత్వ కార్యాలయాలో సేవలను అందించనున్నారు. ఈ నాలుగు గ్రామాల్లో మీసేవ కార్యక్రమాలు, టీసాట్‌కు చెందిన విద్య, నిపుణ ప్రసారాలు, ఐపీటీవీ సేవలు, హెచ్‌పీ డిజిటల్ ఎడ్యుకేషన్ కింద ఈ ఎడ్యుకేషన్, టెలీమెడిసిన్, కియోస్క్ బ్యాంకింగ్ ట్రాన్సాక్షన్స్ అందిస్తున్నారు. అర్బన్ కనెక్టివిటీ బాధ్యతలను ఎల్‌అండ్‌టీ చూస్తున్నది. స్మార్టాన్ సంస్థ స్మార్ట్ హోం పరిష్కారాలు, ఇంటర్నెట్ ఓవర్ థింగ్స్, హెచ్‌ఎఫ్‌సీఎల్ ద్వారా రూరల్ కనెక్టివిటీ భాగస్వామ్యం, ఆప్టికల్ లైన్ టెర్మినేషన్ సేవలను అందిస్తున్నది. ఆప్టికల్ టెర్మినల్ నెట్‌వర్క్ సేవలను డీలింక్, తేజాస్, దసన్ సంస్థలు సమకూర్చుతున్నాయి. ఈ సేవలను అధ్యయనం చేస్తున్న ఫైబర్ గ్రిడ్.. వరల్డ్ ఐటీ కాంగ్రెస్‌లో వాటిని ప్రదర్శించనుంది. ఈ మేరకు ఏర్పాట్లను రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ పరిశీలించారు.



వరల్డ్ ఐటీ కాంగ్రెస్ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన ప్రదర్శనను దేశ విదేశీ ప్రతినిధులతో కలిసి వీక్షిస్తున్న ఐటీ కార్యదర్శి జయేశ్ రంజన్

లండన్ 'కింగ్స్'లో తెలంగాణ బిడ్డ

- ఏకైక భారతీయుడు రోహన్
- పాలమూరులో జననం, హైదరాబాద్‌లో పాఠశాల విద్యాభ్యాసం



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: న్యాయశాస్త్రం పరిశోధనలో రెండు శతాబ్దాలుగా అగ్రగామిగా నిలుస్తున్న లండన్‌లోని కింగ్స్ కాలేజ్ ఆఫ్ లా యూనివర్సిటీకి తెలంగాణకు చెందిన ఆలూరు వెంకటరోహన్ ఎంపికయ్యారు. యూనివర్సిటీలో కాంపిటీషన్ లా, ఇంటలెక్చువల్ ప్రాపర్టీస్ రైట్స్ కోర్సుల్లో ఎల్‌ఎల్‌ఎం సీటును పొందిన ఏకైక భారతీయుడు రోహన్ కావడం విశేషం. రోహన్ తండ్రి ఆలూరు గిరిధర్‌రావు హైకోర్టు న్యాయవాది. గతంలో రెవెన్యూశాఖ ప్రభుత్వ న్యాయవాదిగా వ్యవహరించారు. వీరి స్వస్థలం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని ఆలూరు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో పాఠశాల విద్యను పూర్తిచేసిన రోహన్.. ఢిల్లీలోని ఓపీ జిందాల్ గ్లోబల్ లా కాలేజీలో ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సును పూర్తి చేశారు. తాజాగా కింగ్స్ కాలేజ్ ఆఫ్ యూనివర్సిటీలో ఎల్‌ఎల్‌ఎం సీటు సాధించారు. 1831లో స్థాపించిన ఈ యూనివర్సిటీ ప్రపంచవ్యాప్తంగా న్యాయశాస్త్ర విద్యలో అగ్రగామిగా పేరొందింది.

షాద్‌నగర్ అభివృద్ధికి రూ.8.97 కోట్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో 37 బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక అభివృద్ధి నిధి కింద రూ.8.90 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీచేశారు.





గవర్నర్‌తో సీఎం కేసీఆర్ భేటీ

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్ నరసింహన్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఢిల్లీ పర్యటన నుంచి నగరానికి చేరుకున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు శుక్రవారం రాత్రి గవర్నర్ నరసింహన్‌ను కలిశారు. ఢిల్లీలో తన నాలుగురోజుల పర్యటన వివరాలను ఆయనకు తెలియజేశారు. ఢిల్లీ నుంచి తిరిగిరాగానే సీఎం కేసీఆర్ రాజ్‌భవన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా గవర్నర్ నరసింహన్ సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. శనివారం తాను అందుబాటులో ఉండటం లేదని దీంతో ముందుగానే జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు గవర్నర్ తెలిపారు.



సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వీడియోసాంగ్ ఆల్బంను ఆవిష్కరిస్తున్న ఎంపీ కవిత

సీఎం కేసీఆర్‌పై వీడియోసాంగ్ ఆల్బం

ఆవిష్కరించిన ఎంపీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా టీఆర్‌ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన వీడియోసాంగ్ ఆల్బంను నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత శుక్రవారం ఆవిష్కరించారు. సీఎం కేసీఆర్ ఆలోచనలకు ప్రతిరూపంగా రూపుదిద్దుకున్న పథకాల వివరాలు, వాటి ఫలాలను తెలియజెప్పేలా వీడియో అల్బమ్‌ను రూపొందించిన యువజన విభాగం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఎంపీ కవిత అభినందించారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, కార్పొరేటర్లు జగన్, సత్యనారాయణ, రావుల శేషగిరి, ఎండీ రఫీక్, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ బర్త్‌డేకు భారీ ఏర్పాట్లు

రాష్ట్ర పండుగలా వేడుకలు జరిపేందుకు సర్వం సిద్ధం ■ రాష్ట్రవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు
రక్తదాన శిబిరాలు, ఆలయాల్లో అన్నదానాలు ■ ట్రై సైకిళ్లు, చేతికర్రల పంపిణీ, బైక్ ర్యాలీలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు వేడుకలు శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగనున్నాయి. ప్రతిగ్రామంలో, పట్టణాలు, నగరంలో పెద్దఎత్తున కేసీఆర్ బర్త్ డే నిర్వహించేందుకు టీఆర్‌ఎస్ శ్రేణులు, అభిమానులు ఉత్సాహంగా ఏర్పాట్లుచేశారు. రక్తదాన శిబిరాలు, అన్నదానాలు, దేవాలయాల్లో పూజలు, రోగులకు పండ్లు, వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ, బైక్ ర్యాలీలు, కేక్ కటింగ్‌లకు సర్వంసిద్ధం చేశారు. రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్షకు పూనుకుని, మూడున్నర కోట్ల ప్రజానీకాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చి రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ పుట్టినరోజును రాష్ట్ర పండుగ స్థాయిలో జరిపేందుకు రెడీ అయ్యారు.

తెలంగాణభవన్‌లో, నెక్లెస్‌రోడ్డులో భారీగా ఏర్పాట్లు

తెలంగాణభవన్‌లో టీఆర్‌ఎస్ యువజన విభాగం, టీఆర్‌ఎస్వీ సంయుక్తంగా శనివారం ఉదయం రక్తదాన శిబిరం, కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో మధ్యాహ్నం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుగనున్నాయి. హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని జలవిహార్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం, మహిళలకు కుట్టు మిషన్లు, వికలాంగులకు చేతికర్రల పంపిణీకి ఏర్పాట్లుచేశారు. ఇక్కడే భారీ కేక్‌ను కట్ చేయనున్నారు. టీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ వద్ద మెగా రక్తదాన శిబిరం, కంటి వైద్యశిబిరం జరుగనున్నది. ఓయూలో కేటీఆర్ నాటిన మొక్క వద్ద శుక్రవారం ఓయూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో దూదిమెట్ల బాలరాజు యాదవ్ కేక్ కట్ చేశారు. టీఆర్‌ఎస్ సీనియర్ నేత జెల్లా మార్కండేయులు ఆధ్వర్యంలో చేనేత కార్మికులు నారాయణగూడ పద్మశాలి భవన్ నుంచి బేగంపేటలోని మయూర్‌మార్గ్ వరకు ర్యాలీ నిర్వహించి అంధ విద్యార్థుల పాఠశాలలో కేసీఆర్ పుట్టిన రోజు జరుపుతారు. సికింద్రాబాద్‌లోని దేవాలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు, అన్నదానం, ప్రసాదాల వితరణ చేయనున్నట్టు తెలంగాణ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్నాథం ప్రవీణ్ తెలిపారు. ఉప్పల్ స్టేడియంలో జీహెచ్‌ఎంసీ 25 వేల మందితో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటుచేసింది.



సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కొమ్ములవంచకు చెందిన వెంకటేశ్ కందునూరి గీసిన చిత్తరువు



మెల్‌బోర్న్‌లో కేక్ కట్‌చేస్తున్న ఎన్నారై టీఆర్‌ఎస్ సెల్ నేతలు

విశ్వవ్యాప్తంగా సీఎం కేసీఆర్ జన్మదినోత్సవాలు

ఆక్లాండ్‌లో గణపతి హోమం.. బహ్రెయిన్‌లో రక్తదానం

ఆస్ట్రేలియాలోని పలు నగరాల్లో ప్రత్యేక పూజలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను వివిధ దేశాల్లోని తెలంగాణ ఎన్‌ఆర్‌ఐలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ పాపకురా గణేశ్ ఆలయంలో టీఆర్‌ఎస్ న్యూజిలాండ్ అధ్యక్షుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఆయన సతీమణి ఉమెన్స్ అఫైర్స్ చైర్‌పర్సన్ సునీత విజయ్, గౌరవ చైర్మన్ కల్యాణ్‌రావు కాసుగంటి దంపతులు, జనరల్ సెక్రటరీ నర్సింగరావు ఇనగంటి దంపతులు హోమం నిర్వహించారు. కోశాధికారి అభిలాషరావు యాచమనేని, లీగల్ అఫైర్స్ చైర్‌పర్సన్ సుశాంతి అరుణ్ ప్రకాశ్, మెంబర్‌షిప్ ఇంచార్జి కిరణ్‌కుమార్ పోకల, హైదరాబాద్ ఇంచార్జి మల్లికార్జున్‌రెడ్డి బద్దం తదితరులు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియా, బహ్రెయిన్‌లో కేక్‌కట్, రక్తదానం

సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎన్నారై టీఆర్‌ఎస్ సెల్ ఆధ్వర్యంలో బహ్రెయిన్, ఆస్ట్రేలియా దేశాల్లో కేక్ కట్ చేశారు. బహ్రెయిన్‌లోని సల్మానియా దవాఖానలో పలువురు రక్తదానం చేశారు. మెల్‌బోర్న్‌లోని మురుగన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. మెల్‌బోర్న్, సిడ్నీ, కాన్‌బెర్రా, బ్రిస్‌బేన్, ఆడిలైడ్ పట్టణాల్లో టీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి కాసర్ల ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదినోత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. తెలంగాణ జాగృతి గల్ఫ్ అధ్యక్షుడు చెల్లంశెట్టి హరిప్రసాద్, నాయకులు విజయ్‌వర్ధన్, మామిడాల ప్రభాకర్, శ్రీనివాస్, అనిల్ రాముల, రాధారపు సతీశ్‌కుమార్, బొలిశెట్టి వెంకటేశ్ పాల్గొన్నారు.

కార్యసాధకుడు మన కేసీఆర్!

ఐదోపేజీ తరువాయి...

కాంక్షించే కేసీఆర్ కిట్లు.. ఒంటరి మహిళలకు భృతి.. గుప్పెడు మందే ఉన్నా, బోదకాలు బాధితులకు అండదండలు.. పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే డబుల్ బెడ్‌రూం ఇండ్లు.. విద్యార్థులకు సన్నబియ్యం అన్నాలు.. ఉద్యోగార్థులకు ఎడతెగక విడుదలవుతున్న కొలువుల భర్తీ నోటిఫికేషన్లు!! గొర్రెల పంపకాలు.. చేపల పెంపకాలు.. మగ్గాలకు వెన్నుదన్నులు.. నాయీబ్రాహ్మణులకు నవీన సదుపాయాలు.. హోంగార్డులకు వరాలు.. ఉద్యోగులకు పీఆర్సీలు.. ఒకటారెండా.. ప్రతి వృత్తి.. ప్రతి కులవృత్తి వికసించాలని.. విలసిల్లాలని తపిస్తున్న అచ్చ తెలంగాణ హృదయం! ఒకప్పటి వలసల కేంద్రాలను పాడిపంటలకు పసిడిరాశులకు నిలయాలను చేసి.. తిరుగువలసలకు దారులుతీసిన వ్యూహకర్త! తెలంగాణ సంపదను, సంస్కృతిని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా సమైక్య పాలన చేసిన గాయాన్ని ఓర్పుతో మాన్పుతున్న నేర్పరి!

అభివృద్ధి అంటే దశాబ్దాలతరబడి సాగే దుస్సంప్రదాయాలను కూకటివేళ్లతో పెకిలించి.. మూడున్నరేండ్లలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పర్యాటకానికి ఆదర్శంగా నిలిపి, అధ్యయనాంశంగా మార్చిన కార్యసాధకుడు మన కేసీఆర్! విధానాలకు సామాజిక దృక్పథాన్నద్ది.. పాలనకు మానవీయకోణం జోడించి.. కొత్త, చిన్న రాష్ట్రాన్ని 'దేశంలోనే తెలంగాణ నంబర్ వన్' అని సాక్షాత్తూ కేంద్రమంత్రుల నోట పలికించిన అపూర్వనేత.. జననేత.. తెలంగాణ జాతిపితకు.. పుట్టిన రోజు సందర్భంగా సమస్త తెలంగాణం నమస్తే అంటూ హృదయపూర్వకంగా అందిస్తున్న శుభాకాంక్షలివి!

కారణజన్ముడా కార్యసాధకుడా



మిట్టపల్లి సురేందర్

రైతు నాగలి నల్లరేగడి రాజు నీవని దీవిస్తుంటే
పూరి గుడిసెలే సందమామలా నిన్ను దాచుకుంటే..

పెద్దకొడుకని వృద్ధులందరూ ఆత్మపూర్తి ఆలింగనమిస్తే
ఆడబిడ్డలే కన్నతండ్రిలా నిన్ను కొలుస్తుంటే..

పచ్చ పచ్చనీ పైరులు మొలచే రైతన్నల పెదవుల్లో
పైరు నీవే పంటా నీవే పాడీ నీవే
ఆ శివుని శిగను తలపించుచున్నదే తెలంగాణలో చెరువే
నీరూ నీవే యేరూ నీవే నదులూ నీవే
ఈ నేలకు ఆనందాలూ ప్రతి పల్లెకు సంతోషాలూ
నీ పాలనలో పథకాలై ప్రతి గడప చేరినాయె
మన పాలమూరు భూముల్లో పల్లేరు ముల్లనే తెంచి
తరలిపోయే కృష్ణమ్మా చనుబాలు పంచినావె

కారణ జన్ముడా వో కార్యసాధకుడా చీకటి ఛేదించి
వెలుగు వెదజల్లే చందురుడా
కారణ జన్ముడా వో కార్యసాధకుడా చీకటి ఛేదించి
వెలుగు వెదజల్లే చందురుడా

పంట కాల్వలూ పరవళ్లూ
పరుగులెత్తెలే నాగండ్లూ
కరువు కోరలకు ఉరితాళ్లూ
వరిని ముద్దాడె కొడవండ్లూ
బంజరూ భూముల మడినీ
బంగారు పంటల వడిగా
మార్చినా మట్టి మనిషి నీవే

కారణజన్ముడా వో కార్యసాధకుడా చీకటి ఛేదించి
వెలుగు వెదజల్లే చందురుడా

కోతలేని విద్యుత్తు రాకతో కలతలెన్నోతీరే
పలుగు పారతో పట్టణాలకూ వలసలాగిపోయే
చేప పిల్లే పల్లెటూల్లకు సంపదగా నిలిచే

ఊరికి ఉపాధి కదిలొచ్చి తాతల తరాలు గురుతొచ్చే
గొల్ల కురుమల వాడలలో మూగ జీవి సిరులనిచ్చే
హరితా హారం చిగురించీ వేళకు వానలు దిగివచ్చే
యవుసం పండుగలా మారే అది నీ ముందు చూపువల్లే

కారణ జన్ముడా వో కార్యసాధకుడా చీకటి ఛేదించి
వెలుగు వెదజల్లే చందురుడా

రచన - గానం: మిట్టపల్లి సురేందర్

దర్శకత్వం : పూర్ణచందర్ బదావత్,
సంగీతం : ఎస్ఎస్ రాజేశ్, సమర్పణ : టీ న్యూస్

ముహూర్తం



సూర్యోదయం: 6.45 గంటలకు



సూర్యాస్తమయం: 6.15 గంటలకు

హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, శుక్లపక్షం విదియ రా.తె. 4.53 వరకు తదుపరి తదియ, నక్షత్రం: శతభిషం ఉదయం 11.28 వరకు, తదుపరి పూర్వాభాద్ర, అమృతఘడియలు: తె. 3.45 నుంచి 5.21 వరకు, రాహుకాలం: ఉదయం 9.38 నుంచి 11.04 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 6.45 నుంచి 8.17 వరకు, వర్జ్యం: సాయంత్రం 6.13 నుంచి రాత్రి 7.49 వరకు.

లోకం పోకడ



స్కాం సంగతి తర్వాత.. ముందు ఆయన బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం అయ్యిందా, లేదా? అది కనుక్కోండి!

ఎర్రజొన్న రైతులకు గుర్తింపు కార్డులు

కొనుగోళ్లపై నేడు ఉన్నతస్థాయి సమావేశం ■ రైతుల ముసుగు వేసుకునే దళారులపై కఠినచర్యలు

పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి కాకుండా కట్టడి ■ కొనుగోళ్లలో అక్రమాలను సహించేదిలేదు

■ సమీక్ష సమావేశంలో మార్కెటింగ్‌శాఖ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఎర్రజొన్నల సేకరణ ప్రక్రియపై తక్షణమే ఆర్మూరును సందర్శించాలని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. ఎర్రజొన్నల కొనుగోలుపై ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకున్న దరిమిలా అంతకుముందు తీసుకోవాల్సిన చర్చలకుగాను శనివారం ఆర్మూరును సందర్శించాలని వ్యవసాయ, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులను కోరారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌తోపాటు వ్యవసాయ శాఖ కమిషనర్, మార్కెటింగ్ డైరెక్టర్, మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులతో ప్రత్యేక ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఈ అంశంపై శుక్రవారం జలసౌధలో మంత్రి హరీశ్‌రావు వివిధశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎర్రజొన్న రైతులకు గుర్తింపు కార్డులను జారీచేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ విస్తరణాధికారి, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ పరిశీలన అనంతరమే నిజమైన రైతుల నుంచి ఎర్రజొన్నలు కొనుగోలు చేయాలని సూచించారు. ఎకరానికి 12 క్వింటాళ్లకు మించి ఎర్రజొన్నను మార్కెట్‌కు తీసుకువచ్చేవారిపై విజిలెన్స్ నిఘా పెట్టాలని కోరారు. కొనుగోలు చేసిన సరుకుకు డబ్బును రైతు అకౌంట్‌లోనే జమచేయాలని స్పష్టంచేశారు. ఒక్కపైసా కూడా దుర్వినియోగం కావడానికి వీలులేదని హెచ్చరించారు. తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అన్నిజాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



శుక్రవారం జలసౌధలో ఎర్రజొన్నల కొనుగోలుపై వివిధశాఖ అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి హరీశ్‌రావు

పొరుగు జొన్నల రాకపై కట్టడి

కర్ణాటక వంటి పొరుగురాష్ట్రంలో దాదాపు మూడున్నర లక్షల క్వింటాళ్ల ఎర్రజొన్న నిల్వలు ఉన్నట్టు సమాచారం అందిందని, అక్కడ క్వింటాలు ధర రూ.1600 ఉన్నందున అవి తెలంగాణకు దిగుమతి కావచ్చని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. వాటితోపాటు తెలంగాణ జిల్లాల్లో మరికొన్ని చోట్ల కోల్డ్ స్టోరేజీల్లో గత సీజన్ నుంచి నిల్వ ఉంచిన సరుకు కూడా పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందన్నారు. వాటన్నింటినీ అరికట్టాలని అధికారులను కోరారు. తెలంగాణ వెలుపలి నుంచి నిజామాబాద్ జిల్లాలోకి ఎర్రజొన్నలు రాకుండా కట్టడి చేయాలని అన్నారు. అలాంటి వ్యక్తుల కార్యకలాపాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఇక ఎర్రజొన్న క్రయ, విక్రయాల్లో అవకతవకలు, అక్రమాలకు పాల్పడే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

పరిశోధన విభాగంతో బహుళ ప్రయోజనాలు

మార్కెటింగ్ రంగంలో పరిశోధనా విభాగం ఏర్పాటు చేయాలని మంత్రి హరీశ్‌రావు అభిప్రాయపడ్డారు. ఇతరదేశాల్లో, మన దేశంలోని ఇతర రాష్ట్రాల్లో మార్కెటింగ్ రంగంలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, కొత్తగా వస్తున్న ధోరణులపై ఎప్పటికప్పుడు పరిశీలన జరుపడానికి ఇలాంటి పరిశోధన విభాగం అవసరమని అన్నారు. వచ్చే ఏడాదికి తెలంగాణలో సాగునీటి వసతి అనూహ్యంగా పెరుగనున్నందున దిగుబడిని కూడా ముందుగానే అంచనా వేయాల్సి ఉంటుందని చెప్పారు. సమావేశంలో వ్యవసాయశాఖ కమిషనర్ డాక్టర్ జగన్ మోహన్, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, ఆపెడా, ఉద్యానవనశాఖ అధికారులు పాల్గొన్నారు.

19 నుంచి ఎర్రజొన్న కొనుగోళ్లు

క్వింటాలుకు రూ.2300 మద్దతుధర

ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

కనీస మద్దతుధర లేక ఆందోళన చెందుతున్న ఎర్రజొన్న రైతులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుంబిగించింది. ఈ నెల 19 నుంచి 45 రోజులపాటు నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్ జిల్లాల్లో కొనుగోళ్లను చేపట్టాలని నిర్ణయించింది. క్వింటాలుకు రూ.2300 మద్దతుధరతో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహించాలని శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మూడు జిల్లాల పరిధిలోని 33 మండలాల్లో 27,506 మంది రైతు లు 51,234 ఎకరాల్లో వేసిన ఎర్రజొన్న పంట ద్వారా 87099 టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు నివేదిక సమర్పించినట్టు జీవోలో పేర్కొన్నారు.

గజ్వేల్ సర్కిల్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మరో సర్కిల్ ఏర్పాటుకు నీటిపారుదలశాఖ కసరత్తు చేస్తున్నది. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఇద్దరు చీఫ్ ఇంజినీర్లు ఉన్నారు. కరీంనగర్ చీఫ్ ఇంజినీర్‌తోపాటు కాళేశ్వరం ప్రాజెక్టు, హైదరాబాద్‌కు ఒక చీఫ్ ఇంజినీర్ ఉన్నారు. ఇందులో కరీంనగర్ చీఫ్ ఇంజినీర్ పరిధిలో కరీంనగర్, రామగుండం సర్కిళ్లు ఉన్నాయి. గోదావరిపై నిర్మిస్తున్న మూడు వరుస బ్యారేజీలతోపాటు మూడు పంపుహౌజ్‌లు, ఎల్లంపల్లి-మిడ్ మానేరు వరకు జలాల తరలింపు కోసం చేపడుతున్న ప్యాకేజీ-6 నుంచి ఎనిమిది వరకు పనులను ఈ రెండు సర్కిళ్లు పర్యవేక్షిస్తున్నాయి. హైదరాబాద్ చీఫ్ ఇంజినీర్ పరిధిలో సిద్దిపేట, భువనగిరి సర్కిళ్లు ఉండగా.. మిడ్ మానేరు నుంచి మిగిలిన అన్ని ప్యాకేజీల పనులను ఈ సర్కిళ్లు పర్యవేక్షిస్తున్నాయి. అయితే తాజాగా గజ్వేల్ సర్కిల్ ఏర్పాటుకు నీటిపారుదల శాఖ నిర్ణయించి.. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది. ఇందులో ప్రత్యేకంగా మల్లన్నసాగర్‌కు ఒక డివిజన్, కొండపోచమ్మ రిజర్వాయర్‌కు ఒక డివిజన్ ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు అధికారికవర్గాలు తెలిపాయి. త్వరలో దీనికి ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తుందని అధికారులు తెలిపారు.


బంగారు తెలంగాణ
రూపుదిద్దుకుంటోంది
అలుపెరుగని శక్తికి
ఆయుష్మాన్ భవ!
తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన నాటినుంచే పాలక వర్గాన్ని,
ప్రజలను నిరంతరం అనుసంధానిస్తూ, కల్వకుర్తి నియోజకవర్గానికి
తీరని కలగా మిగిలిన సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం క్రింద
KLI ద్వారా సాగునీటినందించి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ,
రైతు రుణమాఫీ, వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్,
రైతుల శ్రేయస్సుకై సాగునీటి ప్రాజెక్టులు, డబుల్‌బెడ్ రూం ఇళ్ళు,
కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు మొదలైన
గొప్ప పథకాలతో భారత రాష్ట్రాల్లో మేటిగానే గాక
ప్రపంచ దేశాల్లో సైతం అభివృద్ధికి సరికొత్త విధానాలను,
అందుకోలేని వేగాన్ని సృష్టించి తెలంగాణ పౌరుల ఆత్మాభిమానాన్ని
అందలమెక్కించిన మా నాయకులు
గౌ॥ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
TRS
మీ
కశిరెడ్డి నారాయణరెడ్డి
MLC MAHABUBNAGAR.
Chairman, Brilliant Group of Institutions
Brilliant Grammar High Schools
Brilliant Engineering Colleges
Sloka RO-CM/BRIL/2343



యూపీ పోలీసులు ఈ మధ్య నేరస్తులను ఎన్‌కౌంటర్లలో మట్టుబెట్టారు. దీన్ని ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. ప్రతిపక్షాలు నేరస్తులకు కొమ్ముకాయడమేంటి? నేరస్తులకు మద్దతు ఎవరిస్తున్నారో ప్రజలకు తెలుసు. ఎన్‌కౌంటర్లు కొనసాగుతాయి.


యోగీ ఆదిత్యనాథ్, యూపీ ముఖ్యమంత్రి

త్రిపురలో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఓడించటం కోసం బీజేపీ స్థానిక గిరిజన వేర్పాటువాదులైన ఇండిజినస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐపీఎఫ్‌టీ)తో చేతులు కలిపింది. త్రిపురపై కక్షగట్టి నిధులివ్వకుండా ఆర్థిక దిగ్బంధనం చేసిన కేంద్రం ఇప్పుడు అభివృద్ధి గురించి కాకమ్మ కబుర్లు చెబుతున్నది. త్రిపుర ప్రజలు కుట్రదారులను ఓడించి తీరుతారు.

మాణిక్ సర్కార్, త్రిపుర ముఖ్యమంత్రి




చరిత్రలో నేడు



1870
అమెరికాలో మొదటి మహిళా న్యాయమూర్తిగా నియమితులైన ఈస్టర్ మోరిస్.

1933
అమెరికా వారపత్రిక 'న్యూస్‌వీక్' ప్రచురణ ప్రారంభం.





1938
లండన్‌లో 'కలర్ టీవీ' తయారీ, ప్రదర్శన.

భారతీయ ప్రభుత్వరంగ బ్యాంకుల కష్టాలు తీరటం లేదు. తాజాగా వెలుగులోకి వచ్చిన 11,400 కోట్ల పీఎన్‌బీ కుంభకోణం బ్యాంకింగ్ రంగాన్ని వణికిస్తున్నది. గత కొన్నేండ్లుగా నిరర్థక ఆస్తులు, మొండి బకాయిలతో తీవ్ర సంక్షోభంలో ఉన్న బ్యాంకింగ్ వ్యవస్థను పీఎన్‌బీ కుంభకోణం మరింత అగాధంలోకి నెట్టింది. కోట్ల రూపాయలు ఎగేసుకుపోయిన నీరవ్ మోదీ విదేశాలకు పారిపోయిన తీరు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ ఉదాసీనతను చాటిచెబుతున్నది. ఇప్పటికైనా బ్యాంకింగ్ రంగాన్ని సంస్కరించాలి. దేశాన్ని కుంభకోణాల నుంచి సంరక్షించాలి.

ది టైమ్స్ ఆఫ్ ఇండియా

దక్షిణాఫ్రికా అధ్యక్షుడు జాకబ్ జుమాపై ఇంటా, బయటా పెరిగిన ఒత్తిళ్ల నేపథ్యంలో ఆయన రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. తొమ్మిదేండ్ల జుమా పాలన ఆశ్రిత పక్షపాతం, అవినీతి ఆరోపణలతో నిలువెల్లా కూరుకుపోయింది. భారత సంతతికి చెందిన గుప్తా సోదరులు జుమా చుట్టూ చేరి చేయని అరాచకం లేదు. దీంతో జుమా సొంతపార్టీ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌లోనే తీవ్ర వ్యతిరేకత పెరిగి అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. జుమా రాజీనామాతోనైనా ప్రభుత్వ వ్యవస్థల్లో పేరుకుపోయిన అవినీతి ప్రక్షాళన అవుతుందేమో చూడాలి.

ది హిందూ

కర్ణాటకకు ఊరట

కావేరీ జలాల పంపకం వివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కర్ణాటకకు ఊరట కలిగిస్తున్నది. అయితే కావేరీ జల వివాద ట్రిబ్యునల్ కేటాయింపు విధానాన్ని న్యాయస్థానం దాదాపుగా ఆమోదించడం వల్ల తమిళనాడుకు కూడా భారీ నష్టం కలిగించినట్టు కాదు. 2007లో వచ్చిన ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం తమిళనాడు రాష్ర్టానికి కర్ణాటక 192 టీఎంసీల (అడుగుల) నీరు వదలాల్సి ఉంది. కాగా, సుప్రీంకోర్టు తాజాగా కర్ణాటకకు తమిళనాడు వాటా నుంచి 14.75 టీఎంసీలు కేటాయించింది. దీంతో ఇక కర్ణాటక బిల్లిగుండ్లు ప్రాజెక్టు నుంచి మెట్టూరు డ్యామ్‌కు 177.2 టీఎంసీలు వదలాల్సి ఉంటుంది. మొత్తంగా చూస్తే కావేరీ జలాల నుంచి తమిళనాడు గతంలో 419 టీఎంసీల కేటాయింపు ఉండగా, ఇప్పుడు కొంచెం తగ్గి 404.25 టీఎంసీలు పొందుతుంది. కేరళకు 30 టీఎంసీలు, పుదుచ్చేరికి ఏడు టీఎంసీల కేటాయింపు యథాతథంగా ఉన్నది. తీర్పును ఏ పక్షమూ ఉల్లంఘించకూడదని ముగ్గురు సభ్యుల ధర్మాసనం స్పష్టంగా చెప్పింది. బెంగళూరు 'ప్రపంచ స్థాయి' నగరం అనీ, నీటి అవసరాలు అనేకవిధాలుగా పెరిగాయనీ న్యాయస్థానం అభిప్రాయపడ్డది. మంచినీటి అవసరాలు అన్నిటికన్నా ప్రాధాన్యం పొందుతాయని కూడా స్పష్టంచేసింది. బెంగళూరుకు పెరుగుతున్న అవసరాలను ట్రిబ్యునల్ పరిగణనలోకి తీసుకోలేదు. ఈ నగరం అరువై శాతం భూగర్భ జలాలతో తన అవసరాలు తీర్చుకుంటుందని భావించింది. కానీ, నగర జనాభా భారీగా పెరుగడం వల్ల భూగర్భ జలాలు అడుగంటాయనీ పేర్కొంటూ, బెంగళూరు నగరానికి న్యాయస్థానం 4.75 టీఎంసీల నీటిని కేటాయించింది. బెంగళూరు నగరం కావేరీ బేసిన్‌కు బయట ఉన్నది కావడం గమనార్హం.

ఈ వివాదాన్ని సుప్రీంకోర్టు విచారించడానికి కేంద్రం మొదట్లో అభ్యంతరం చెప్పింది. 1956 అంతర్రాష్ట్ర జల వివాద చట్టం, రాజ్యాంగంలోని 262(2)ను ఉమ్మడిగా పరిగణనలోకి తీసుకుంటే, ట్రిబ్యునల్ అవార్డు అంతిమమని, దీనిపై అప్పీళ్ళను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించకూడదని కేంద్రం వాదించింది. కానీ కోర్టు గతంలోనే ఈ వాదనను తిరస్కరించింది.

కావేరీలోకి తగినన్ని నీరు చేరనప్పటికీ, తమిళనాడుకు నీరు విడుదల చేయాలనడం భావ్యం కాదని కర్ణాటక ప్రభుత్వం వాదించింది. ట్రిబ్యునల్ అవార్డులు, చట్టాలు అన్ని పక్షాలకు న్యాయం చేయాలె. ప్రజలు తమకు అన్యాయం జరిగిందని భావిస్తే, ఎంత బలమైన చట్టాలైనా అమలుచేయడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు కర్ణాటకకు ఊరట కలిగించడం వల్ల, తమిళనాడుకు మిగతా 177.2 టీఎంసీల జలాలు విడుదల చేస్తుందనే భరోసా ఏర్పడుతున్నది.

136 అధికరణం ప్రకారం న్యాయం పొందడం రాజ్యాంగ హక్కు అనీ, శాసనంద్వారా దీనిని హరించడం సాధ్యం కాదని స్పష్టంచేసింది. రెండు రాష్ర్టాల మధ్య వివాదాలు, కర్ణాటక ప్రజలు తమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన చెందడం నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పును అర్థం చేసుకోవలసి ఉంది. పదిహేనేండ్ల పాటు ఈ కేటాయింపుల్లో మార్పులుండవని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఈ తీర్పు ప్రభావం రెండు రాష్ర్టాలలో ఉండవచ్చునని భావించి ఇప్పట్లో మార్పు ఉండదని స్పష్టంగా చెప్పి ఉంటుంది. కేటాయించిన అవసరాలకు వాడకుండా, ఇతర అవసరాలకు మళ్లించకూడదని కూడా కోర్టు స్పష్టంగా చెప్పడం గమనార్హం. ట్రిబ్యునల్ నదీజలాలను న్యాయబద్ధ ఉపయోగం ప్రాతిపదికగా పంపిణీ చేయడం సబబే అని న్యాయస్థానం సమర్థించింది. న్యాయబద్ధత, హేతుబద్ధత అంశాలను ప్రాతిపదికగా తీసుకోవడం సబబే అని పేర్కొన్నది. భూగర్భజలాలను పరిగణనలోకి తీసుకోవడం ఇదే మొదటిసారి. ఇప్పటివరకు ట్రిబ్యునళ్లు ఈ అంశాన్ని స్పృశించలేదు. తమిళనాడులో 20 టీఎంసీల భూగర్భ జలాలను ట్రిబ్యునల్ పరిగణనలోకి తీసుకోలేదని అంటూ, పది టీఎంసీలను వాడుకోవచ్చునని సుప్రీం కోర్టు పేర్కొంది. పది టీఎంసీలు భూగర్భజలాల ద్వారా తీసుకోవచ్చు కనుక, తమిళనాడుకు తగ్గించింది 4.75 టీఎంసీలేనని కోర్టు అభిప్రాయం.

ట్రిబ్యునల్ అవార్డుపై ప్రధాన అభ్యంతరం కర్ణాటక నుంచి అయినప్పటికీ, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి కూడా తమకు అన్యాయం జరిగిందని వాదిస్తున్నాయి. తాజా తీర్పు కూడా ఏ పక్షానికి పూర్తి సంతృప్తిగా ఉండకపోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. అయితే ఇక్కడ ప్రధానంగా నష్టపోయామని బాధపడుతున్నది కర్ణాటక. తమిళనాడు మద్రాసు రెసిడెన్సీలో భాగంగా ఉన్నప్పుడు, మైసూరు సంస్థానంతో కుదిరిన ఒప్పందం 1974 నాటికి కాలం చెల్లిపోయింది. నీటి లభ్యతకు అనుగుణంగా తమ పంటల వ్యవస్థ ఉన్నందువల్ల తమ వాటా తగ్గించకూడదనేది తమిళనాడు వాదన. కానీ న్యాయబద్ధమైన పంపిణీ జరుగలేదనేది కర్ణాటక భావన. ట్రిబ్యునల్ తమిళనాడుకు 419 టీఎంసీలు, కర్ణాటకకు 270 టీఎంసీలు, కేరళకు 30 టీఎంసీలు, పుదుచ్చేరికి ఏడు టీఎంసీలు కేటాయించింది. ఇప్పుడు న్యాయస్థానం తమిళనాడు వాటా నుంచి స్వల్పంగా తగ్గించి, కర్ణాటకకు కేటాయించింది. గతంలో ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం, కర్ణాటక నీరు విడుదల చేయాలని తమిళనాడు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నీటిని విడుదల చేయమంటూ సుప్రీంకోర్టు ఆదేశించినప్పుడు కర్ణాటకలో ఆందోళన భగ్గుమన్నది. కావేరీలోకి తగినన్ని నీరు చేరనప్పటికీ, తమిళనాడుకు నీరు విడుదల చేయాలనడం భావ్యం కాదని కర్ణాటక ప్రభుత్వం వాదించింది. ట్రిబ్యునల్ అవార్డులు, చట్టాలు అన్ని పక్షాలకు న్యాయం చేయాలె. ప్రజలు తమకు అన్యాయం జరిగిందని భావిస్తే, ఎంత బలమైన చట్టాలైనా అమలుచేయడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు కర్ణాటకకు ఊరట కలిగించడం వల్ల, తమిళనాడుకు మిగతా 177.2 టీఎంసీల జలాలు విడుదల చేస్తుందనే భరోసా ఏర్పడుతున్నది.

జనగళం

విజయ దరహాసం

సత్యమే నీ లక్ష్యం అయితే
నిజాయితీ నీ లక్షణం అయితే
ఇక పోరాటమే నీ కర్తవ్యం!
నీవు ఒక్కడివే అయినా
నీది ఒక్క అడుగే అయినా
భుజ బలం లేకపోయినా
జనబలం కనిపించకపోయినా
చిమ్మచీకట్లు నీ దారిని మరిపిస్తున్నా
శూన్యమే నీ గమ్యంగా అనిపిస్తున్నా
గమనాన్ని ఆస్వాదిస్తూ..
గమ్యాన్ని స్మరిస్తూ.. గతాన్ని మారుస్తూ..
వెనుకకు చూడక, వెన్ను చూపక
నీ శ్వాస.. విశ్వాసాన్ని వెతుకుతూ..
ఇక ఆలోచించక వేయి నీ అడుగు
స్వేచ్ఛా ప్రపంచపు జాగలకై
నిస్వార్థమే నీలోని బలం..
మానవత్వమే నీ బలగం!
శీలవంతమైన తనువు
మనస్సే యోధుడిగా నీకు ఆయుష్షు..

ఈ నీ ప్రయత్న అంతిమ ఫలితం విజయమే అయితే..అనుసరిస్తుంది ప్రపంచం నీ అడుగు జాడలను.. అంటూ..

ధృఢ వ్యక్తిత్వంతో కూడిన తన ఉద్యమ పోరాట పటిమతో ఎంతోమంది చైతన్యవంతులవడానికి కారణమై, యావత్ ప్రపంచంలోనే ఒక సరికొత్త పోరాట విధానాన్ని అనుసరించి.. పుట్టిన నేల మీద స్వేచ్ఛగా బతుకాలి అని అనుకోవడం 'కల' కాదు, హక్కు అని చాటిన.. ఓ యుగవీరా!.. మా తెలంగాణ 'చేగువేరా' చంద్ర శేఖరా.. ఈ జగములోని నీ జనమంతా కలిసి తెలుపుతున్నారు. ఓ కారణజన్మ.. మీకివే మా జన్మ దిన శుభాకాంక్షలు..

– వెంకటేశ్ కందునూరి, 73865 14840

ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@namasthetelangaana.com Fax-040-23291118

ముక్తసరి



దేవులపల్లి ప్రభాకరరావు

నోరున్నోడిదే ఊరా?

నోరు ఉన్నోడిదే ఊరు అని అంటారు. నోరు లేనోడిది ఊరు కాదని మొన్నటి కేంద్ర బడ్జెట్ (2018-19) వెల్లడించింది. ఈ బడ్జెట్ పట్ల సంతృప్తిని వ్యక్తపరుస్తున్న వారి కంటే అసంతృప్తిని వ్యక్తపరుస్తున్న వారి సంఖ్య అధికంగా కనిపిస్తున్నది. దేశమంతటా అసంతృప్తి గొంతుకలు బలంగా వినిపిస్తున్నాయి. వరుసగా నాలుగేండ్లు (2014 నుంచి) కేంద్ర బడ్జెట్‌లో అలక్ష్యానికి గురైన గ్రామీణ, వ్యవసాయరంగాలు బలంగా నోరు విప్పలేకపోయినా, సమయం, సందర్భం వచ్చినప్పుడు వాటి నిరసనను ప్రకటించగలిగాయి.

నాలుగేండ్లు అలక్ష్యానికి గురైన గ్రామీణ, వ్యవసాయ రంగాల మీద జీవనోపాధికి ఆధారపడుతున్న వారి సంఖ్య బాగా తగ్గి, ఆందోళన కలిగించింది. ఇప్పటికీ ఈ దేశం స్థూల జాతీయోత్పత్తిలో గ్రామీణ, వ్యవసాయరంగాలదే సింహభాగం. గనుక ఈ ఆందోళన సహేతుకమైనది. ఇటీవలి కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలు, పథకాలకు వాస్తవంగా ఎటువంటి కేటాయింపులు జరుగుతాయో, గ్రామీణ, వ్యవసాయరంగాలకు ఎంత మేలు జరుగుతుందో ఏడాది ఓపిక పడితే తెలుస్తుంది. వివిధ వర్గాల అసంతృప్తిని, ఆందోళనను ఖాతరుచేయకుండా, విచక్షణారహితంగా నోరు విప్పుతున్నవారు ఈ ఊరంతా తమదేనని అనుకుంటున్నారు. రాజ్యాంగాన్ని మార్చడానికే తాము అధికారంలోకి వచ్చినట్లు ఒకసారి కాదు, పదేపదే అంటున్న కర్ణాటకకు చెందిన ఒక కేంద్రమంత్రి నోరు పారేసుకున్నాడని, అది ఆయన వ్యక్తిగత అభిప్రాయమని, తమ పార్టీ విధానం కానే కాదని బీజేపీ పెద్దలు ఎవరూ ఇంతవరకు ప్రకటించలేదు. అందువల్ల, ఈ నోరున్నోళ్లు రేపో మాపో భారత రాజ్యాంగం రూపురేఖలను, అవతారిక ఆశయాలను, ఆదేశ సూత్రాలను నిర్దాక్షిణ్యంగా మార్చితే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. గత నాలుగేండ్లలో రాజ్యాంగానికి విఘాతం కలిగిన సందర్భాలు చాలా ఉన్నాయి. విఘాతం కలిగించేవాళ్లు చిన్నవాళ్లు, సామాన్యులైతే ఇండియన్ పీనల్ కోడ్‌ను ఉపయోగించి వెంటనే చర్యలు తీసుకోవడానికి శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యత వహించే పోలీసులు రంగంలోకి వస్తారు. కానీ, విఘాతం కలిగిస్తున్నది పెద్దలు, చాలా పెద్దలు అయినప్పుడు పోలీసులు చేతులు ముడుచుకోకతప్పదు. కేంద్రంలో నాలుగేండ్ల నుంచి పరిపాలన నడుపుతున్న కూటమికి నాయకత్వం వహిస్తున్న బీజేపీ మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ అధినేత, సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ జీ మొన్నటి రిపబ్లిక్ దినోత్సవం సందర్భాన కేరళ వెళ్లారు. ఆయన కేరళ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించి ఆధ్యాత్మిక ప్రవచనాలు కావిస్తే, భక్తులకు మంగళ శాసనాలను అనుగ్రహిస్తే ఎవరికీ బాధ ఉండదు. కానీ, ఆయన ఇవేం చేయకుండా చట్టాన్ని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాన్ని ధిక్కరించారు. ఒక పాఠశాలలో ఆ పాఠశాల ప్రిన్సిపలే రిపబ్లిక్ దినోత్సవం నాడు పతాకావిష్కరణ జరుపాలని కేరళ ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఆదేశాన్ని ధిక్కరించి భగవత్ జీ ఆ స్కూల్‌లో పతాక అవిష్కరణ జరిపారు. భగవత్ జీ కేరళ ప్రభుత్వ ఆదేశాన్ని ఉద్దేశపూర్వకంగా ధిక్కరించడం గత ఏడెనిమిది నెలల్లో ఇది రెండోసారి. దేశ ప్రజలకు మార్గదర్శకత్వం వహించవలసిన పెద్ద మనిషి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాన్ని, తద్వారా చట్టాన్ని ధిక్కరించడం శోచనీయం.


మత విభేదాల కారణంగా, స్పర్థల వల్ల మత సామరస్యానికి, సామాజిక శాంతికి భంగం కలుగుతున్న కేరళ రాష్ట్రంలో భగవత్ జీ విద్వేషాగ్నిని రెచ్చగొట్టే పాత్ర నిర్వహించడం సమంజసం కాదని విజ్ఞులు భావించడం సహజం. నోరున్నోడిదే ఊరన్నట్లు వ్యవహరించడం భగవత్‌జీకి ఇది మొదటిసారి కాదు. ఈ దేశంలో ఉన్న వాళ్లందరూ హిందువులేనని ఆయన ఓ సందర్భాన అన్నారు. నాలుగేండ్ల కిందట దేశంలో హిందూ రాజ్యం వచ్చిందని ఆయన మరో సందర్భాన ప్రకటించారు. ఆయన ప్రతి మాట వివాదగ్రస్తంగా మాట్లాడటం విచిత్రం. తమ ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు, సేవకులు పొరుగున ఉన్న శత్రుదేశాలతో యుద్ధానికి రెండు మూడు రోజుల్లో సిద్ధం కాగలరని, భారత సైనికులు సిద్ధం కావడానికి ఆరేడు నెలలవుతుందని ప్రకటించి భగవత్ జీ సుశిక్షిత భారత సైన్యాన్ని చులకన చేశారు. భారత సైనికులు పోరాట పటిమలో, క్రమశిక్షణలో, త్యాగనిరతిలో ప్రథమ, ద్వితీయ ప్రపంచయుద్ధాల కాలం నుంచి ప్రపంచమంతటా ప్రశంసలు పొందారు. ప్రపంచ యుద్ధాల తర్వాత కొరియా, ఇండో చైనా దేశాల్లో, ముఖ్యంగా వియత్నాంలో, కాంగో తదితర ఆఫ్రికా దేశాల్లో భారత సైనికులు శాంతి పరిరక్షణ బాధ్యతలను సమర్థనీయంగా నిర్వహించారు. పట్టణాల్లో కులాసాగా ప్రభాత భేరీలు జరిపి, వ్యాయామానికి అన్నట్లు కవాతులు జరిపి తర్వాత దైనందిన వర్తక వ్యాపారాల్లో తలమునకలయ్యే సేవకులు పాక్, చైనా సరిహద్దుల్లో, మైనస్ డిగ్రీల మంచుకొండల్లో, శ్వాస పీల్చడానికి సైతం వాతావరణం అనుకూలించని చలి శిఖరాల్లో భారత సైనికుల వలె పోరాడగలుగుతారని అంటారా? పట్టణ జీవులు, భోజనప్రియులు అయిన సేవక్‌లు నిద్రాహారాలు సైతం కరువైన భారత సైనికులతో సమానులా? ఏడాది కిందట పాక్ సరిహద్దుల్లోకి వెళ్లి భారత సైనికులు సర్జికల్ స్ట్రైక్స్ జరిపినారన్నప్పుడు ఆ చర్య వివరాలు అడిగిన వారందరినీ దేశద్రోహులుగా చిత్రించినవారే ఈ రోజు భారత సైనికులను 'సాంఘిక సేవక్'తో పోల్చడం దారుణం. ఈ దేశంలోనే కాదు బయటి దేశాలకు వెళ్లినప్పుడు కూడా 'నోరున్నోడిదే ఊరు' అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు. అధికారంలో ఉన్నవారు, లేనివారు, సామాన్యులు, అసామాన్యులు ఎవరైనా ఇతర దేశాలకు వెళ్లినప్పుడు నిగ్రహంతో మాట్లాడటం, మాతృభూమి గౌరవ మర్యాదలను, ప్రతిష్ఠను కాపాడటం వెనుకటి నుంచి వస్తున్న సంప్రదాయం. స్వదేశం పార్లమెంట్‌లో అబద్ధాలు మాట్లాడినా, అవివేకం ప్రదర్శించినా చెల్లవచ్చు. సంఖ్యాబలంతో చెల్లించుకోవచ్చు, చప్పట్లు కొట్టించుకోవచ్చు. కానీ విదేశాలకు వెళ్లినప్పుడు, విశేషించి పాలకవర్గానికి చెందినవారు వివేకానంద స్వామిని ఆదర్శంగా తీసుకొని మాతృదేశం గౌరవాన్ని ఇనుమడింపజేయాలె. 'ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలుపరా నీ జాతి నిండు గౌరవము' అని ఓ కవి అన్న మాటను మరిచిపోవద్దు. నోరున్నోళ్లు కొందరు మరిచిపోతున్నారు. నాలుగేండ్ల కిందట తాము అధికారంలోకి వచ్చేవరకు భారతదేశం అవినీతి, కుంభకోణాల దేశమని స్వయంగా భారత ప్రధాని మోదీజీ ఇటీవల పశ్చిమాసియా దేశాల పర్యటనలో ఢంకా కొట్టి చెప్పారు. పశ్చిమాసియా దేశాలన్నీ ముస్లిం దేశాలు. భారతదేశం పతనమవుతున్నదని ముస్లిం దేశాల్లో చాలామంది సంతోషపడి ఉంటారు. మన పరువు మనమే తీసుకున్నప్పుడు మనలను చూసి ఎవరైనా నవ్వడం సహజం.

మన పార్లమెంట్ తలుపులు మూసి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టాన్ని ఆమోదించారని చంద్రబాబు చెప్పిన కథనే మరింత రసవత్తరంగా, రమ్యంగా మొన్నీమధ్య ప్రధాని మోదీజీ చెప్పారు. సోనియాజీ తలుపులు మూయించినప్పుడు పార్లమెంట్ లోపల ఉన్న బీజేపీ సభ్యులు, నేతలు, ఆంధ్ర స్ప్రే నిపుణులు గగ్గోలు ఎందుకు చేయలేదో, నిరసన ఎందుకు తెలుపలేదో, మౌనం ఎందుకు వహించినారో తెలియదు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం సరిగాలేదని అంటున్నవాళ్లలో, 'నోరున్నోడిదే ఊరు' అన్న మాటను అక్షరాల నిజం చేస్తున్న వాళ్లలో ఒక పెద్ద న్యాయమూర్తి కూడా ఉన్నాడు. అప్పుడాయన కూడా తన స్వభావం, ప్రవృత్తి, వృత్తికి వ్యతిరేకంగా ఎందుకు మౌనం వహించారో తెలియదు. పార్లమెంట్ తలుపులు మూసి విభజన చట్టానికి ఆమోదముద్ర వేయించినప్పుడే, ఆరోజే, ఆ సమయంలోనే ప్రత్యేక హోదా, తదితర హిరణ్యాక్ష వరాలను సోదరులు పొందారన్న సత్యాన్ని విస్మరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ కొంప మునుగుతుందని ఢిల్లీలో లొల్లి చేయించడానికి తమ శ్రీమతుల బృందాన్ని పంపినవారు నిజంగానే పార్లమెంట్ తలుపులు మూసివేస్తే మౌనం వహిస్తారా? రొష్టులో ఇరుక్కొని అరువై ఏండ్ల అమూల్యకాలం అణచివేతకు, దోపిడీకి గురై ఘోరంగా నష్టపడింది తెలంగాణ ప్రజలు. తెలంగాణ రాష్ట్రం ఈ అపారనష్టాన్ని భర్తీ చేసుకోవడానికి ప్రత్యేక హోదా పొందాలె. నష్టాలను, కష్టాలను, అడ్డంకులను, అవరోధాలను, బాలారిష్టాలను అధిగమిస్తూ, సాకులు వెతుకకుండా ఒక మహానాయకుడు స్రష్టగా, ద్రష్టగా, స్థితప్రజ్ఞుడిగా అపూర్వ రీతిలో అభ్యుదయపథంలో పురోగమింపజేస్తున్న తెలంగాణ రాష్ట్రానికి అన్ని విధాల ఉన్నవి అర్హత, యోగ్యత ప్రత్యేక హోదా పొందడానికి. జాతీయ సంపదలు పెరుగడానికి, జాతీయ ఎగుమతులు ఎదుగడానికి, కర్షకుల జీవితాలు హర్షపులకితం కావడానికి అవతరణ మరుక్షణం నుంచే అద్భుత పథకాలను అమలుజరుపుతున్న తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు లభించాలె. తమ ప్రభుత్వం ఏర్పడిన తక్షణమే ఏడు మండలాలను పొరుగు రాష్ట్రానికి దత్తపరిచిన, హైకోర్టు విభజన తదితర సమస్యల్లో పొరుగు రాష్ట్రం వగల ఏడ్పులకు లొంగిపోతున్న మోదీజీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి న్యాయం చేస్తుందా? కనీవినీ ఎరుగని రీతిగా కోటి ఎకరాలకు నిత్యం నీరందించి సస్యశ్యామలం చేసే కాళేశ్వరం తదితర నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి కంకణధారణ చేసిన, ఇప్పటికే నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తిచేస్తున్న తెలంగాణ రాష్ట్రానికి మోదీజీ ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం ఏమిటి అన్నది తెలంగాణ ప్రజల సూటి ప్రశ్న. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయహోదా ఇవ్వడానికి మోదీజీ ప్రభుత్వం ఇంతవరకు ఎందుకు ఆసక్తి చూపడం లేదు అన్నది కూడా తెలంగాణ ప్రజల ప్రశ్న. ఈ ప్రశ్నలకు సమాధానాలు పొందడానికి తెలంగాణ ప్రజలు నిరీక్షిస్తున్నారు. మొన్నటి బడ్జెట్‌లో మోదీజీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిందేమిటని కూడా తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కేంద్రమంత్రులు, అధికారులు హైదరాబాద్ రావడం, ఆతిథ్యం పొందడం శుష్కప్రియాలతో, శూన్యహస్తాలు చూపడం తెలంగాణ ప్రజలకు ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఆగె ఆగే దేఖియే హోతాహై క్యా?

> పార్లమెంట్ తలుపులు మూసి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టాన్ని ఆమోదించారని చంద్రబాబు చెప్పిన కథనే మరింత రసవత్తరంగా, రమ్యంగా మొన్నీమధ్య ప్రధాని మోదీజీ చెప్పారు. సోనియాజీ తలుపులు మూయించినప్పుడు పార్లమెంట్ లోపల ఉన్న బీజేపీ సభ్యులు, నేతలు, ఆంధ్ర స్ప్రే నిపుణులు గగ్గోలు ఎందుకు చేయలేదో, నిరసన ఎందుకు తెలుపలేదో, మౌనం ఎందుకు వహించినారో తెలియదు.

జనహృదయ నేత కేసీఆర్

సందర్భం



ఓరుగంటి సతీష్

గత ఏడాది సరిగ్గా ఇదే రోజు.. తెలంగాణ ముఖ్యమంత్రి అధికార నివాస ప్రాంగణంలో నిర్మించిన 'జనహిత' ప్రారంభమైంది. దానికి కొన్నిరోజుల ముందు సీఎం కేసీఆర్ వద్ద జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన చర్చ జరిగింది. విధి నిర్వహణలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునే పథకాన్ని ప్రారంభిద్దామని ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ ప్రతిపాదించారు. దీనికి సీఎం కేసీఆర్ తక్షణమే తన అంగీకారం తెలిపారు. జనహితలో తొలి కార్యక్రమం అదే ఉండాలని చెప్పారు. సమావేశం ముగిసి బయటకు వచ్చిన తర్వాత కొందరు మీడియా మిత్రులు మరణించిన వారి కార్యక్రమంతో జనహితను ప్రారంభించడంపై సందేహించారు. ఇదే విషయాన్ని కేసీఆర్ వద్ద కూడా ప్రస్తావనకు తెచ్చారు. దీనికి ఆయన స్పందిస్తూ..'గోస పడుతున్న కుటుంబాలను కలుసుకొని వారితో గడుపడంకన్నా శుభం మరొకటి ఉండదు. వారి బాధను పంచుకునే వేదికగా జనహిత నిలుస్తుంది. ఆ కుటుంబాలన్నీ నా ఇంట్లోనే భోజనం కూడా చేయాలి' అంటూ గొప్ప మనసును చాటుకున్నారు.

సాధారణంగా నాయకులు ఏదైనా పని ప్రారంభించే ముందు సవాలక్ష శకునాలను చూసుకుంటుంటారు. కేసీఆర్ అలా కాదు. తన పుట్టినరోజు, జనహిత ప్రారంభాన్ని అమరుల కుటుంబాలతో ప్రారంభించారు. ఇదీ కేసీఆర్ వ్యక్తిత్వం. తెలంగాణ కోసం నిత్యం తపించే మాన్యుడు. ఆయన ఏం చేసినా తెలంగాణ కోసమే. ఉద్యమాన్ని ప్రారంభించి 14 ఏండ్ల పాటు అలుపెరుగకుండా పోరాటంచేసినా.. ఇప్పుడు బంగారు తెలంగాణ కోసం ఆయన చేస్తున్న భగీరథ ప్రయత్నంలోనూ ప్రజల కోణమే కనిపిస్తుంది. గడిచిన నాలుగేండ్ల రాష్ట్ర పరిపాలనలో అడుగడుగునా తన ప్రత్యేకత. ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల కేంద్రంగానే నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి మంత్రివర్గ సమావేశంలోనే బంగారు తెలంగాణ సాధనకు బాటలు వేసేలా.. అవినీతి రహిత, పారదర్శకపాలన సాగించాలని తీర్మానించుకోవడమే దీనికి నిదర్శనం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు సంబంధించిన మ్యానిఫెస్టోనే తెలంగాణ మంత్రివర్గ తొలి సమావేశ ఎజెండాగా నిర్దేశించుకొని కేసీఆర్ ప్రభుత్వ ప్రాధామ్యాలను వెల్లడించారు. ఉద్యమ సమయంలో, ఎన్నికల సందర్భంలో తనేం చెప్పారో.. చేసి చూపించడమే తన లక్ష్యమని ప్రకటించి మరీ కార్యక్షేత్రంలోకి దూకారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో పసికూనలా ఉన్న రాష్ట్ర గొంతును నులిపివేసే ప్రయత్నాలు జరిగాయన్నది జగద్విదితం. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవారికి తెలంగాణ ఎందుకు వచ్చిందా.. అని బాధపడేలా చేయాలన్న కుట్రలు జరిగాయి. కేసీఆర్ కాకుండా మరెవ్వరు ముఖ్యమంత్రిగా ఉన్నా ఈపాటికి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను స్వార్థశక్తులు ముప్పుతిప్పలు పెట్టేవి. కేసీఆర్ ఇవన్నీ ఊహించారు. తెలంగాణ ప్రజల కష్టనష్టాలు తెలిసిన వ్యక్తిగా ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ గమ్యం వైపు అడుగులు వేస్తున్నారు.

ఉద్యమం ప్రారంభించిననాడైనా, అధికారంలోకి వచ్చిననాడైనా కేసీఆర్ ముందు వడ్డించిన విస్తరి ఏమీలేదు. ఒక్కడిగా మొదలై విస్తరించారు. గడిచిన నాలుగేండ్లలో కూడా ఇదే జరిగింది. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలు మీవెంటే ఉంటామని నడిచారు. మూడున్నరేండ్ల కింద జరిగిన మెదక్ లోక్‌సభ ఉప ఎన్నిక మొదలు జీహెచ్‌ఎంసీ ఎన్నికలదాకా ఎన్నిక ఏదైనా విజయం టీఆర్‌ఎస్ పార్టీదే అన్నట్లుగా పరిస్థితి మారింది. ఇలాంటి పరిస్థితి రావడానికి కారణం కేసీఆర్‌పై ప్రజలకున్న విశ్వాసమే.



నాలుగేండ్లలో ప్రతిపక్ష పార్టీలేవీ ప్రభుత్వాన్ని ఏ ఒక్క పథకంలో కూడా ఇరుకునపెట్టలేకపోయాయి. ఎందుకంటే ప్రతీ పథకం ప్రజల కోసం చేపట్టింది కావడమే కారణం. రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలతో చేపట్టిన ప్రాజెక్టుల రీ డిజైనింగ్ ఫలితాలు రావడం అప్పుడే మొదలైంది. బీడుభూముల పాలమూరు పచ్చబడుతున్నది. వలసవెళ్లినవారు వాపస్ వస్తున్నారు. పోచంపాడు కింద అస్తవ్యస్తంగా మారిన ఆయకట్టు ఇప్పుడు స్థిరీకరణకు నోచుకుంటున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కడుపు నింపే ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంటున్నది. ఏడాదిలోపే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నది. ఇక కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు, బీడీ కార్మికులకు పింఛన్లు, హోంగార్డులకు జీతాల పెంపు.. ఇలా ఒకటి కాదు రెండు కాదు.. మూడున్నరేండ్లలో మూడువందలకుపైగా పథకాలు, కార్యక్రమాలు చేపట్టడం ఒక్క తెలంగాణ ప్రభుత్వానికే సాధ్యమైంది.

రైతన్నల బలవన్మరణాలు తగ్గాయి. ప్రభుత్వం ఈ యాసంగి నుంచి ప్రారంభించబోయే 'పెట్టుబడి సహాయం' దేశంలో చరిత్ర సృష్టించబోతున్నది. ఇప్పటికే దేశంలోని ప్రముఖ ఆర్థికవేత్తలు మొదలు కేంద్ర మంత్రులు కూడా దీనిపై ఆరా తీస్తున్నారు. రైతన్నలో భరోసా నింపేందుకు పెట్టుబడి సహాయం చేయడంతోపాటు రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకూ ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పెట్టుబడి సహాయంతోపాటు, పంటలకు గిట్టుబాటు ధర దక్కేలా కూడా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నాయి. ఇక 24 గంటల విద్యుత్తు ఓ చరిత్ర. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర అస్తిత్వం ప్రశ్నార్థకమే అన్నట్లుగా మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడితే అంధకారమవుతుందని విషం కక్కాడు. అలాంటిదిప్పుడు ప్రతీ పల్లె లో రోజా నిండుపున్నమే కనపడుతున్నది.

అనేక వినూత్న పథకాలతో తెలంగాణ చరిత్రలో నిలిచిపోయేలా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. తెలంగాణ చరిత్రలో కేసీఆర్‌కు ముందు, కేసీఆర్ పాలనతో అని లిఖించుకోవడం తప్పదు. విప్లవాత్మక నిర్ణయాలతో రాష్ట్రం దేశంలోనే అనేక రంగాల్లో నంబర్ వన్ స్థానానికి ఎదిగింది. ఇది కేవలం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండటం వల్లే సాధ్యమైంది. ప్రజల కోసం, ప్రజల కోణంలోనే కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలు ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. పథకాలే కాదు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఖ్యాతిని అందుకున్నది. ఇటీవల నిర్వహించిన తెలుగు మహాసభలైనా, జీఈఎస్ సదస్సు అయినా.. తెలంగాణ ముద్ర కనిపించేలా చేశారు. పక్క రాష్ట్రాలతో సయోధ్య తెలంగాణ ప్రజల కోణమే తప్ప మరోటి కాదు. ఇలాంటి కార్యసాధకుడు రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా ఉండటం గర్వకారణం.

**'ఆరంభింపరు నీచ మానవులు విఘ్నాయాస సంత్రస్తులై
ఆరంభించి పరిత్యజింతురురు విఘ్నాయత్తులై మధ్యముల్
ధీరుల్ విఘ్ననిహన్యమానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థములుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్'**

అని భర్తృహరి తన సుభాషితంలో చెప్పారు. కేసీఆర్ చివరి కోవకు చెందిన వ్యక్తి. మొదలుపెట్టిన పనిని తుదివరకు తీసుకెళ్లే ధీరుడు. విజయాన్ని చూసేవరకు విశ్రమించనివాడు. ఇప్పుడు బంగారు తెలంగాణ సాధనకు నడుం బిగించాడు. దీంట్లో కూడా విజయం సాధిస్తాడు.

(నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా..)

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.437, Near Velama Kalyana Mandapam, Devara Yamjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078, Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.



మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న మంత్రి కేటీఆర్

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి గవర్నర్, కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి గవర్నర్ నరసింహన్ శుక్రవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో జీవించాలని మంత్రికి పంపిన లేఖలో పేర్కొన్నారు. బేగంపేటలోని క్యాంపు కార్యాలయంలో పురపాలకశాఖమంత్రి కేటీఆర్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూమిరెడ్డి, ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకరరావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చిత్రారామచంద్రన్, అధికారులు, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఏప్రిల్ 15న మోడల్‌స్కూల్ ప్రవేశ పరీక్ష

- దరఖాస్తులకు ఈ నెల 28 వరకు గడువు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ మోడల్ స్కూళ్లలో ఆరో తరగతి ప్రవేశాల కోసం ఏప్రిల్ 15న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నామని మోడల్ స్కూల్ డైరెక్టర్ ఏ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి శుక్రవారంతో గడువు ముగిసిందని, అయితే విద్యార్థుల కోసం ఈ నెల 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్టు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసిన 194 మోడల్‌స్కూళ్లలో 19,400 సీట్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

బాలికావిద్యపై ప్రత్యేక శ్రద్ధ

- రాష్ట్రపతికి తెలిపిన డిప్యూటీ సీఎం కడియం
- రాష్ట్రంలో అమలుచేస్తున్న పథకాల గురించి వివరణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దేశంలో బాలికల విద్యాభివృద్ధిపై దృష్టిసారించాలని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సూచించారు. పాఠశాల, కాలేజీల్లో బాలికల ఎన్‌రోల్‌మెంట్ పెంచాలన్నారు. డిప్యూటీసీఎం కడియం శ్రీహరి, ఎంపీ సీతారాంనాయక్ శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి కోవింద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి బాలికావిద్య ప్రాధాన్యం గురించి మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బాలికల విద్యపై ప్రత్యేకశ్రద్ధ చూపుతున్నట్టు కడియం తెలిపారు. కొత్తగా 470 గురుకులాలను ఏర్పాటుచేశామని, ఎస్సీ, ఎస్టీ మహిళల కోసం 53 గురుకుల డిగ్రీ కళాశాలలను నెలకొల్పినట్టు చెప్పారు. రాష్ట్రంలో బాలికల విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.



ఢిల్లీలో రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిప్యూటీసీఎం కడియం శ్రీహరి, ఎంపీ సీతారాం నాయక్

సలాం హైదరాబాద్

- ఇరాన్ అధ్యక్షుడు రౌహానీ ప్రశంసలు
- ప్యార్ మొహబ్బత్‌కా షహర్ అంటూ కితాబు
- కుతుబ్‌షాహీ సమాధుల సందర్శన
- మక్కామసీదులో ప్రార్థనలు



మక్కామసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఇరాన్ అధ్యక్షుడు రౌహానీ. చిత్రంలో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: భిన్నమతాలకు నిలయంగా ఉన్న భారతదేశం ప్రపంచదేశాలకు ఆదర్శమని ఇరాన్ అధ్యక్షుడు రౌహానీ కొనియాడారు. వేల ఏండ్లుగా భారత్‌తో ఇరాన్‌కు మంచి సంబంధాలు ఉన్నాయని, అవి మరింత బలపడాలని ఆకాంక్షించారు. రెండురోజుల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన రౌహానీ శుక్రవారం మక్కామసీదులో ప్రార్థనలు జరిపారు. అనంతరం మాట్లాడుతూ, హైదరాబాద్‌లో చారిత్రాత్మక కట్టడాలు చూసే అవకాశం కలిగిందని, ఈ కట్టడాల నిర్మాణ శైలిని చూస్తే దక్కన్ (హైదరాబాద్) ప్రాంతానికి, ఇరాన్‌కు చాలా దగ్గరి సంబంధాలు ఉన్నాయనేది స్పష్టమవుతున్నదని అన్నారు. హైదరాబాద్ నగరం 'ప్యార్ మొహబ్బత్ కా షహర్' (ప్రేమానురాగాల నగరం) అని ఆయన ప్రశంసించారు. 'హైదరాబాద్ ప్రజలకు నా సలామ్' అని పేర్కొన్నారు. షియా, సున్నీల పేరిట ముస్లిం సమాజాన్ని విడగొట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఘర్షణలు, ఉగ్రవాదానికి ఇస్లాం ప్రతిరూపం అంటూ మతాన్ని బద్నామ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఇస్లాం మతం సూచించిన మార్గాన్ని ఆచరించకుండా, దానికి దూరం కావడంవల్లే ముస్లిం సమాజం సమస్యలను ఎదుర్కొంటున్నదన్నారు. ఇరాన్‌లోని చౌబహార్ ఓడరేవును ఇండియా రూ.1280 కోట్లతో అభివృద్ధి చేస్తున్నదని, నిర్మాణం పూర్తయితే ఇండియా, ఆఫ్ఘనిస్తాన్, మధ్యాసియా వాణిజ్యానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇరాన్ నుంచి గ్యాస్‌ను, ఆయిల్‌ను మరింత సులభంగా రవాణా చేయొచ్చన్నారు. మక్కామసీదు ఖతీబ్ మౌలానా రిజ్వాన్ ఖురేషీ ఆధ్వర్యంలో జరిగిన శుక్రవారం నమాజులో రౌహానీతోపాటు ఇరాన్ ప్రతినిధుల బృందం, కేంద్ర విద్యుత్, ఇంధనశాఖ సహాయమంత్రి ఆర్పీసింగ్, డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఏకేఖాన్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ మహ్మద్ సలీం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సయ్యద్ అక్బర్ హుస్సేన్, హజ్‌కమిటీ చైర్మన్ మసీవుల్లాఖాన్, సెట్విన్ చైర్మన్ మీర్ ఇనాయత్ అలీ బాక్రీ, ఎమ్మెల్యే అహ్మద్‌పాషాఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

తాజ్‌కృష్ణలో షియా ప్రముఖులతో భేటీ

సందర్శనలో భాగంగా రౌహానీ కులీకుతుబ్‌షాహి సమాధులను సందర్శించారు. పర్షియన్, భారతీయ శైలుల మేళవింపుతో కూడిన కుతుబ్‌షాహీ సమాధుల నిర్మాణ విశిష్టతను ఆయన ప్రశంసించారు. గోల్కొండ కోట, సాలార్‌జంగ్ మ్యూజియంను సందర్శించాల్సి ఉండగా సమయాభావం వల్ల రద్దయ్యాయి. మక్కామసీదును సందర్శించిన అనంతరం నేరుగా హోటల్ తాజ్‌కృష్ణకు చేరుకుని హైదరాబాద్‌కు చెందిన షియా ప్రముఖులు, పౌరులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఢిల్లీకి బయలుదేరిన ఇరాన్ అధ్యక్షుడు

రెండురోజుల హైదరాబాద్ పర్యటన ముగించుకుని ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ హసన్ రౌహానీ శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. బేగంపేట ఎయిర్‌పోర్టులో గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్, డిప్యూటీసీఎం మహమూద్ అలీ ఆయనకు వీడ్కోలు పలికారు. డీజీపీ మహేందర్‌రెడ్డి, జీఏడీ ముఖ్య కార్యదర్శి అధర్‌సిన్హా, ఇంటలిజెన్స్ ఐజీ నవీన్‌చంద్, ప్రొటోకాల్ డైరెక్టర్ అర్విందర్ సింగ్ తదితర అధికారులు కూడా బేగంపేట ఎయిర్‌పోర్టులో ఇరాన్ అధ్యక్షుడికి సాదర వీడ్కోలు పలికారు.

వచ్చేనెలలో కంటి పరీక్షల పథకం ప్రారంభం

- తొలుత హైదరాబాద్, తర్వాత జిల్లాల్లో..
- వైద్య,ఆరోగ్యశాఖమంత్రి లక్ష్మారెడ్డి వెల్లడి



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఇంటింటికీ కంటి కంటి పరీక్షల పథకాన్ని మార్చి నెలాఖరుకు హైదరాబాద్‌లో ప్రారంభించాలని అధికారులను వైద్యారోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి ఆదేశించారు. ఆ తర్వాత జిల్లాలవారీగా చేపట్టాలన్నారు. శుక్రవారం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం) కార్యాలయంలో వైద్యశాఖ అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టారన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కంటి అద్దాలు, అవసరమైన శస్త్ర చికిత్సలు చేయించనున్నట్టు తెలిపారు. శిబిరాల నిర్వహణ, ఏయే పరికరాలు ఉండాలి, ప్రస్తుతం ఉన్న పరికరాలు సరిపోతాయా, అదనంగా సమకూర్చుకోవాలనే అంశంపై చర్చించారు. అవసరమైన సిబ్బంది, పరీక్షలు ఎంత కాలం చేపట్టాలన్నదానిపై ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అన్నిరకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించే పథకం ప్రారంభానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు డయాగ్నోస్టిక్ కేంద్రాల పనులు వేగవంతం చేయాలన్నారు. నివేదికలను బట్టి అవసరమైన చికిత్స జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు ఐపీఎం ఆవరణలో ఏర్పాటుచేసిన వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. తన రక్త నమూనాలను పరీక్షల కోసం ఇచ్చారు. కార్యక్రమంలో కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వాకాటి కరుణ, ఐపీఎం డైరెక్టర్ శంకర్ పాల్గొన్నారు.

పర్యావరణ హితంగా గనుల తవ్వకాలు

- అటవీశాఖ మంత్రి జోగు రామన్న
- గని కార్మికుల భద్రతకు ప్రాధాన్యం: మంత్రి జగదీశ్‌రెడ్డి
- ముగిసిన మైనింగ్ టుడే సదస్సు
- నేడు కొనసాగనున్న ప్రదర్శన



స్టాల్‌ను పరిశీలిస్తున్న మంత్రులు జోగురామన్న, జగదీశ్‌రెడ్డి, టీఎస్‌ఎండీసీ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుకునేలా రాష్ట్రంలో గనుల తవ్వకాలు చేపడుతున్నామని అటవీ, పర్యావరణశాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న అడవుల శాతాన్ని 23 నుంచి 33 శాతానికి పెంచడానికి సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారన్నారు. శుక్రవారం మైనింగ్ టుడే–2018 సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయనతోపాటు విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఇసుక విధానం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నదన్నారు. ఇసుక, గనుల తవ్వకాలను డ్రోన్ వ్యవస్థ ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కొత్త రాష్ట్రమైనా అనేక కొత్త విధానాలతో దూసుకెళ్తున్నదన్నారు. ఇలాంటి సదస్సుల ద్వారా అంతర్జాతీయంగా, జాతీయంగా వస్తున్న మార్పులు స్థానికులు తెలుసుకొని అమలు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలోని సింగరేణి సంస్థ దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ గనుల తవ్వకాలు, అన్వేషణ ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. సదస్సు సందర్భంగా ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ శనివారం కూడా కొనసాగుతుందని ప్రజలు తిలకించవచ్చని సదస్సు నిర్వహణ కమిటీ చైర్మన్ బీఆర్వీ సుశీల్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఎస్సీ డైరెక్టర్ కే వినోద్‌కుమార్, మినరల్ రిసోర్స్ కన్సల్టెంట్ వీఎస్ వాసుదేవ్, ఎన్‌ఎండీసీ డైరెక్టర్ ఎన్‌కే నంద పాల్గొన్నారు.

సింగరేణి స్టాల్‌కు ప్రథమ బహుమతి

ఎగ్జిబిషన్‌లో సింగరేణి కాలరీస్ స్టాల్‌కు ప్రభుత్వ సంస్థల విభాగంలో మొదటి బహుమతి రాగా ఎన్‌ఎండీసీ స్టాల్‌కు రెండో బహుమతి లభించింది. ప్రైవేట్ సంస్థల విభాగంలో గాయత్రి గ్రూపు సంస్థకు మొదటి బహుమతి, రామ్‌దేవ్ బాబా గ్రానైట్ లిమిటెడ్ సంస్థకు రెండో బహుమతి లభించింది.



శుక్రవారం బేగంపేట క్యాంపు కార్యాలయంలో స్టీల్ కంపెనీల యజమానులతో సమావేశమైన మంత్రులు కేటీఆర్, ఇంద్రకరణ్‌రెడ్డి

అగ్గువకే 'డబుల్'కు ఉక్కు

› ఐదోపేజీ తరువాయి...

కాకుండా సానుకూల దృక్పథంతో సరసమైన ధరకు ఉక్కును విక్రయించాలని సూచించారు. గ్రామాల్లో లక్ష ఇండ్లకు 1.45లక్షల టన్నులు, పట్టణాల్లో 60వేల ఇండ్లకు 1.04లక్షల టన్నులు, జీహెచ్‌ఎంసీ పరిధిలో లక్ష ఇండ్లకు 2.78లక్షల టన్నుల స్టీల్ అవసరమని వివరించారు. ఈ మేరకు రెండునెలల కాలానికి (లాక్ ఇన్ పీరియడ్ ఫిబ్రవరి 16 నుంచి ఏప్రిల్ 16 వరకు) టన్ను ఉక్కును రూ.43,660కే అమ్మేందుకు ఉక్కుకంపెనీలు అంగీకరించాయి. ఉక్కు కంపెనీల యజమానులతో చర్చించి బేస్‌రేటును నిర్ణయించడంలో కీలకపాత్ర పోషించిన గృహనిర్మాణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చిత్రారామచంద్రన్‌ను మంత్రులు అభినందించారు. సమావేశంలో హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి, ఎమ్మెల్సీ పీ సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, వాణిజ్యపన్నులశాఖ కమిషనర్ అనిల్‌కుమార్, గృహనిర్మాణశాఖ సీఈ సత్యమూర్తి, జీహెచ్‌ఎంసీ సీ సురేశ్ కుమార్, ఆలిండియా స్టీలు అసోసియేషన్ చైర్మన్ సురేశ్‌కుమార్ సింఘాల్, స్టీలు కంపెనీల యజమానులు పాల్గొన్నారు.



ఢిల్లీలో కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్‌తో సమావేశమైన ఎంపీ వినోద్

కరీంనగర్ స్మార్ట్‌సిటీ నిధులు విడుదల చేయండి

కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్‌కు ఎంపీ వినోద్ విజ్ఞప్తి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కరీంనగర్‌కు స్మార్ట్‌సిటీ నిధులు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురిని కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ కోరారు. శుక్రవారం ఢిల్లీ నిర్మాణ్‌భవన్‌లోని కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ కార్యాలయంలో మంత్రి హర్దీప్‌సింగ్‌తో ఎంపీ వినోద్‌కుమార్ సమావేశమయ్యారు. స్మార్ట్‌సిటీ పథకం కింద నిధులను త్వరితగతిన కేటాయించాలని కోరారు. గత సంవత్సరం జూన్‌లో కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రిగా వెంకయ్యానాయుడు కరీంనగర్‌ను స్మార్ట్‌సిటీ జాబితాలో చేర్చారని ఎంపీ వినోద్‌కుమార్ గుర్తుచేశారు. ఏడునెలలుగా కరీంనగర్‌ను స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దేందుకు నగర కార్పొరేషన్, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ)ను, టెండర్ ద్వారా ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీని ఏర్పాటు చేశారని వివరించారు. ఈ రెండు ప్రక్రియల అనంతరం స్మార్ట్‌సిటీ నేషనల్ మిషన్ డైరెక్టర్ సమీర్‌శర్మ అధ్యక్షతన హైదరాబాద్‌లో సమావేశం జరిగిందని తెలిపారు. కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ నిధులు కేటాయిస్తే పనులు ప్రారంభిస్తామని కేంద్రమంత్రికి వివరించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని, వేంటనే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి సూచించినట్టు ఎంపీ వినోద్ మీడియాకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కార్పొరేషన్ అధికారులు చేస్తున్న పనులను కేంద్రమంత్రి అంశాలవారీగా అడిగి తెలుసుకున్నారని వివరించారు.

రెండు జిల్లాల ఎస్జీటీ ఫలితాలను ప్రకటించొద్దు

ఉమ్మడి హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్న ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ) ఫలితాల ప్రకటనపై హైకోర్టు శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. పూర్వ ఖమ్మం, వరంగల్ జిల్లాలకు సంబంధించిన సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) ఫలితాలను ప్రకటించవద్దని రాష్ట్ర సాధారణ పరిపాలనశాఖ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, టీఎస్‌పీఎస్సీ కార్యదర్శులను హైకోర్టు ఆదేశించింది. ఈ రెండు జిల్లాల్లో దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రస్తుత నోటిఫికేషన్‌లో జతపర్చకుండానే నోటిఫికేషన్ జారీచేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలపై జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావు నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి, ఈ మేరకు ఆదేశాలు జారీచేసింది. బ్యాక్‌లాగ్ పోస్టుల విషయంలో పిటిషనర్లు పేర్కొన్న అంశాలపై వివరణతో ప్రమాణపత్రం దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని కోరింది.

టీఆర్టీ అభ్యర్థులకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్ : టీఎస్‌పీఎస్సీ (టీఆర్టీ) అభ్యర్థుల సందేహాల నివృత్తికి ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటుచేస్తున్నట్టు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణీప్రసాద్ తెలిపారు. ఈ డెస్క్ ఉదయం 9.30 గంటలనుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పనిచేస్తుందని చెప్పారు. దరఖాస్తుల్లో ఏవైనా సందేహాలుంటే 8333923740 లేదా helpdesk@tspsc.gov.in ద్వారా ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని కోరారు.

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల పోస్టులకు డిప్లొమా విద్యార్థులు అనర్హులు: టీఎస్‌పీఎస్సీ రాష్ట్ర అటవీశాఖలోని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు డిప్లొమా విద్యార్థులు అనర్హులని టీఎస్‌పీఎస్సీ తెలిపింది. డిప్లొమాను ఇంటర్మీడియట్ తత్సమాన అర్హతగా ఇంటర్‌బోర్డ్ గుర్తించలేదని అందుకే నోటిఫికేషన్ నంబరు 48/2017 ద్వారా భర్తీ చేయనున్న ఈ పోస్టుల భర్తీకి డిప్లొమా వారు అర్హులుకాదని కమిషన్ కార్యదర్శి ఒక ప్రకటనలో వెల్లడించారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి. చిత్రంలో మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ

ఆందోళన వద్దు.. ప్రతిగింజా కొంటాం

- ఎర్రజొన్న రైతులకు ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి భరోసా
- కాంగ్రెస్ నాయకుల మోసపు మాటలు నమ్మొద్దని వినతి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ప్రతిగింజను కొనుగోలు చేస్తామని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఎర్రజొన్న రైతులకు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మొద్దని సూచించారు. శుక్రవారం టీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణతో కలిసి జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. స్వయంగా రైతు అయినందున సీఎం కేసీఆర్ గతంలో ఎన్నడూ లేనివిధంగా క్వింటా ఎర్రజొన్నలకు రూ.2,300 మద్దతు ధర ప్రకటించార న్నారు. సోమవారం నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభమవుతాయన్నారు. ఈ నిర్ణయానికి కృషిచేసిన మంత్రులు హరీశ్‌రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ కవితకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని రూ.13 కోట్ల ఎర్రజొన్న బకాయిలను టీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే చెల్లించిందన్నారు. ఐదు నుంచి ఆరు లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. కర్ణాటకలో ఎర్రజొన్నలకు రూ.1600 క్వింటాల్‌కు చెల్లిస్తున్నా ఇక్కడి కాంగ్రెస్ నాయకులు మాత్రం రూ.2300 సరిపోదని రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

దేశానికే ఆదర్శం తెలంగాణ అభివృద్ధి





శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇంజాపూర్‌లో ఇంజాపూర్-తొర్రూర్ వై జంక్షన్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తదితరులు.. తుర్కయాంజాల్‌లోని జేబీ క్రికెట్‌గ్రౌండ్స్‌లో నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన ప్రజలు

- అన్ని రంగాల్లో దూసుకుపోతున్న రాష్ట్రం
- సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు భరోసా
- పాలమూరు ఎత్తిపోతలతో 85వేల ఎకరాలకు సాగునీరు
- గడ్డాలు పెంచితే గబ్బర్‌సింగ్‌లు కారు..
- తుర్కయాంజాల్ బహిరంగసభలో మంత్రి కేటీఆర్

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఐటీ, పురపాలకశాఖల మంత్రి కే తారకరామారావు పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు సైతం కితాబునిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలను సమదృష్టి, సమభావనతో చూస్తూ అభివృద్ధి చేస్తున్నారన్నారు. శుక్రవారం తుర్కయాంజాల్‌లోని జేబీ క్రికెట్ గ్రౌండ్స్‌లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన భారీ బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని రంగాల్లో అభివృద్ధి దూసుకుపోతున్నదని చెప్పారు. తెలంగాణ వస్తే భూముల ధరలు పడిపోతాయని, కరెంట్ లేక అంధకారంగా మారుతుందని ప్రచారం చేశారని కానీ నేడు తెలంగాణ 24 గంటల నిరంతర విద్యుత్ వెలుగులతో విరాజిల్లుతున్నదన్నారు. వ్యవసాయరంగానికి 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు.

కాంగ్రెస్ విధిలేకే తెలంగాణ ఇచ్చింది

1953 నుంచి నేటివరకు తెలంగాణ ప్రాంతాన్ని అన్యాయానికి, ఆవేదనకు కాంగ్రెస్ గురిచేసిందని విమర్శించారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ సాధ్యమైందని చెప్పుకొనే హక్కు ఆ పార్టీ నేతలకు లేదన్నారు. ఈ ప్రాంత ప్రజల త్యాగాలు, పోరాటాలతో కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి, తప్పని పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని స్పష్టంచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే వరకు గడ్డాలు తీయబోమంటూ పెంచుకుంటున్నారని, గడ్డాలు పెంచుకునేవాళ్లందరూ గబ్బర్‌సింగ్‌లు కాలేరని పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. ప్రజలకిచ్చిన హామీలను టీఆర్‌ఎస్ ప్రభుత్వం నూరు శాతం అమలుచేస్తున్నదన్నారు. మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి నల్లానీరు అందించిన తర్వాతే ఓట్లు అడుగుతానని చెప్పిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం 29 లక్షల మందికి పెన్షన్లు ఇస్తే.. తాము 40 లక్షల మందికి ఇస్తున్నామన్నారు. ఆడపిల్లల కోసం కళ్యాణలక్ష్మి, పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు.

కాంగ్రెస్ వల్లే పాలమూరు పథకం ఆలస్యం

పాలమూరు ఎత్తిపోతల పథకంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని 85వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ ఎత్తిపోతల పథకం ఆలస్యానికి కాంగ్రెస్ నాయకులే కారణమన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం ఏటా రూ.25వేల కోట్లు ఖర్చు చేస్తున్నదన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఫార్మాసిటీ, వైమానిక పరిశ్రమలతో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఇందుకోసం నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ మాదిరిగా ఆదిభట్ల ప్రాంతం అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కృషిచేస్తున్నదని భువనగిరి ఎంపీ బూర నర్సయ్య గౌడ్ చెప్పారు. కాంగ్రెస్‌కు విజువల్స్ (టీవీ) తప్ప.. విజన్ ఉండదని విమర్శించారు. బీజేపీ గల్లీకి ఎక్కువ ఢిల్లీకి తక్కువ అని ఎద్దేవాచేశారు. కొత్త, పాత, సరికొత్త కార్యకర్తల అనుభవాలతో టీఆర్‌ఎస్ ముందుకు పోతుందన్నారు.

కేటీఆర్ సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరిక

టీఆర్‌ఎస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ పార్టీల నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు సహా దాదాపు 500 మంది కేటీఆర్ సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీ బలోపేతానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. టీఆర్‌ఎస్‌లో చేరినవారిలో హయత్‌నగర్ మాజీ జెడ్పీటీసీ నోముల క్రిష్ణ గౌడ్, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పల్లె గోపాల్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాశం రవీందర్‌గౌడ్, సర్పంచులు బండమీది క్రిష్ణ, ఆశోక్‌గౌడ్, సింగల్‌విండో చైర్మన్ విఠల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గొప్ప పుణ్యక్షేత్రంగా కీసరగుట్ట

- యాదాద్రి, వేములవాడ తరహాలో అభివృద్ధి చేస్తాం
- బ్రహ్మోత్సవాల ముగింపు సభలో ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్

కీసర: యాదాద్రి, వేములవాడ ఆలయాల తరహాలో కీసరగుట్టను గొప్ప పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతామని ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సభకు మంత్రి ఈటల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో గుళ్లు, గోపురాలు, ఆధ్యాత్మికతకు తగిన ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులతో కీసర పుణ్యక్షేత్రం రూపురేఖలను మార్చివేస్తామన్నారు. దక్షిణ భారత దేశంలో ఎన్నో శక్తి పీఠాలున్నాయని, కానీ మన దేవాలయాల్లో ఉన్నంత శుభ్రత అక్కడ కనిపించదన్నారు. కీసర బ్రహ్మోత్సవాల్లో భక్తులందరికీ మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందించడం చాలా గర్వంగా ఉన్నదన్నారు. ఉద్యమ సమయంలో ఒకసారి కీసరగుట్టకు వచ్చానని, ఈ ప్రాంతం గొప్ప క్షేత్రంగా అభివృద్ధి చెందుతుందని ఆనాడే అనుకున్నానని చెప్పారు. తెలంగాణలోని ప్రాజెక్టులన్నీ శివాలయాలుగా మారుతాయని సీఎం కేసీఆర్ స్వయంగా పేర్కొన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీ చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, కలెక్టర్ ఎంవీ రెడ్డి, జేసీ ధర్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కీసరగుట్ట బ్రహ్మోత్సవాల ముగింపు సభలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్. చిత్రంలో ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కూడా ఉన్నారు.



ఇద్దరు ఏసీబీ అధికారులపై శాఖాపరమైన వేటు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ఏసీబీ అధికారులపై శాఖాపరంగా వేటు పడింది. ఏసీబీ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌ను సస్పెండ్ చేయగా, ఎంటీవో కృష్ణయ్యను బదిలీ చేశారని అధికారులు తెలిపారు. హెచ్‌ఎండీఏ డైరెక్టర్ పురుషోత్తంరెడ్డి కేసు వ్యవహారంలోనే వీరిద్దరిపై వేటుపడినట్టు తెలుస్తున్నది. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండటం, పనితీరు బాగోలేకపోవడం వల్లే వారిపై చర్యలు తీసుకున్నట్టు అధికారులు చెప్తున్నారు.



సీపీఏ సదస్సుకు పాట్నా వెళ్లిన

అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్

నేడు సదస్సును ప్రారంభించనున్న లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: బీహార్ రాజధాని పాట్నాలో శనివారం నుంచి ప్రారంభం కానున్న ఇండియన్ రీజియన్ ఆరో కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ) సదస్సులో పాల్గొనేందుకు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్, శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు శుక్రవారం ఉదయం వెళ్లారు. శనివారం ఉదయం 10.30 గంటలకు లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ఈ సదస్సును ప్రారంభించనున్నారు. 'పార్లమెంట్ చట్టాలు-న్యాయం', 'దేశాభివృద్ధిలో పార్లమెంట్ పాత్ర' అనే అంశాలపై సదస్సులో చర్చించనున్నారు. రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు, లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ ఎం తంబిదొరై, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ కురియన్, వివిధ రాష్ట్రాల శాసనమండళ్ల చైర్మన్లు, అసెంబ్లీ స్పీకర్లు, డిప్యూటీ చైర్మన్లు, డిప్యూటీ స్పీకర్లు, లోక్‌సభ, రాజ్యసభల సెక్రటరీ జనరల్స్, రాష్ట్రాల శాసనసభల కార్యదర్శులు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. ఈ నెల 19వరకు సదస్సు కొనసాగనుంది.

బుద్ధగయా సందర్శన

శాసనమండలి చైర్మన్ కే స్వామిగౌడ్, స్పీకర్ మధుసుదనాచారి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నర్సింహాచార్యులు బుద్ధగయాను సందర్శించారు. పాట్నా సమీపంలో బోధ్ వృక్షాన్ని, బౌద్ధుల సుప్రసిద్ధ దేవాలయం మహాబోధ్‌ను పాట్నా అసెంబ్లీ అధికారులతో కలిసి పరిశీలించారు.



ఎగవేతదారులపై ఆదాయం పన్ను శాఖ టాస్క్‌ఫోర్స్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పన్ను ఎగవేతదారులను పట్టుకోవడానికి హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే 12 మంది అధికారులతో ఆదాయం పన్నుశాఖ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసింది. టాస్క్‌ఫోర్స్ బృందానికి అదనపు ఆదాయం పన్ను కమిషనర్ స్థాయి అధికారి నేతృత్వం వహిస్తారని ఆ శాఖ కమిషర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పన్ను ఎగవేతదారులను పట్టుకోవడానికి ఈ బృందం సెంట్రల్ క్రైం స్టేషన్ (సీసీఎస్) అధికారులతో కలిసి పనిచేస్తుందని ఆయన వెల్లడించారు.







సమస్యలను పరిష్కరించండి

- మంత్రి హరీశ్‌రావుకు మోడల్ స్కూల్ టీచర్ల వినతి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావుకు మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం విజ్ఞప్తిచేశారు. ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, పూల రవీందర్ నేతృత్వంలో వారు మంత్రికి వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి వారికి హామీఇచ్చారు.

సకల ఉద్యోగుల మహాసభకు తెలంగాణ పెన్షనర్స్ సంఘీభావం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కామన్ పెన్షన్ స్కీం (సీపీఎస్) రద్దు కోరుతూ మార్చి 25న తెలంగాణ ఉద్యోగసంఘాల జేఏసీ తలపెట్టిన సకల ఉద్యోగుల మహాసభకు తెలంగాణ పెన్షనర్ల జేఏసీ సంఘీభావం తెలిపింది. ఉద్యోగ సంఘాల జేఏసీ డిమాండ్లలో పెన్షనర్ల డిమాండ్లను కూడా చేర్చాలని పెన్షనర్ల జేఏసీ చైర్మన్ కే లక్ష్మయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ కారం రవీందర్‌రెడ్డికి శుక్రవారం విజ్ఞాపన అందజేశారు. పదో పీఆర్సీలోని బకాయిలు రెండు దశల్లో చెల్లించాలని, 70 ఏండ్లు నిండినవారికి అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.



నమస్తే తెలంగాణ
జిందగీ పేజీ పై మీ అభిప్రాయాలు, సలహాలు తెలియజేయండి.
zindagi@ntdaily.news
www.ntzindagi.com
/nt.zindagi
హైదరాబాద్
శనివారం 17 ఫిబ్రవరి 2018
WWW.NTNEWS.COM

ప్రాణ ప్రదాత.. అనుపమ!




గాల్లో రెండు విమానాలు.. దాదాపు 30వేల అడుగుల ఎత్తులో ఎదురెదురుగా దూసుకొస్తున్నాయి. రెండు విమానాల్లో రాడార్ హెచ్చరికలు.. డేంజర్ బెల్ మోగడంతో ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారు. ఏం జరుగుతుందో తెలియని అయోమయంలో ఉన్నారు. కాసేపట్లో చనిపోతామని తెలిసి.. రెండు విమానాల్లో ఉన్న 261మంది ప్రయాణికులు బోరున విలపిస్తూ ఇష్టదైవాలను ప్రార్థిస్తున్నారు. వారి పాలిట దేవత విమానాన్ని నడిపిన పైలెట్ అనుపమ.. అందరినీ సురక్షితంగా కాపాడి.. ప్రాణప్రదాత అయ్యింది.

హాలీవుడ్ సినిమాను తలపించిన ఈ ఘటనలో 261మంది విమాన ప్రయాణికుల ప్రాణాలను కాపాడింది పైలెట్, కెప్టెన్ అనుపమ కోహ్లి. ఢిల్లీ నుంచి పుణె వెళ్తున్న విస్తారా ఎ-320 విమానం 29 వేల అడుగుల ఎత్తులో ఎగిరింది. అదే సమయంలో ముంబై నుంచి భోపాల్‌కు వెళ్తున్న ఎయిరిండియా ఎయిర్‌బస్ ఏ-319 కూడా 27వేల అడుగుల ఎత్తులో ఎగిరింది. ఆ రెండు విమానాలనూ మహిళా పైలెట్లే నడుపుతున్నారు. విస్తారా విమానం నడిపే పైలెట్ విరామం తీసుకోవడంతో కో మహిళా పైలెట్ విమానాన్ని నడుపుతున్నది. ఈ క్రమంలో ఓ పొరపాటు జరిగి.. ఎయిరిండియా విమానం వస్తున్న మార్గంలో.. విస్తారా విమానం వచ్చింది. రెండూ వేగంగా దూసుకొస్తున్నాయి. విస్తారా విమాన పైలెట్ విమా



నాన్ని 27 వేల అడుగుల కిందికి దించడంతో రెండు విమానాలూ ఎదురుపడ్డాయి. కొన్ని క్షణాల్లో అవిరెండూ ఢీకొనబోతున్నాయి. ఈ విషయం తెలిసిన పైలెట్లు.. ప్రయాణికులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రమాదం జరుగబోతుందని హెచ్చరించారు. ఎయిరిండియా విమానాన్ని మహిళా కమాండర్, కెప్టెన్ అనుపమ కోహ్లీ నడుపుతున్నది. విస్తారా ఎయిర్‌లైన్స్ విమానం మరింత దగ్గరకు రావడంతో ఎయిరిండియా విమానంలో డేంజర్ బెల్ మోగింది. విమాన ప్రయాణ దిశను మార్చాలని రాడార్ హెచ్చరికలు వచ్చాయి. ఒక్కసారిగా అందరూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారు. అంతా ఇష్టదైవాలను మనసులో తలుచుకుంటున్నారు. దీంతో అనుపమ నడుపుతున్న విమానాన్ని కుడివైపునకు తిప్పి.. దాదాపు 100 అడుగుల కిందికి తీసుకెళ్లింది. విస్తారా విమానం కూడా 600 అడుగుల కిందికి వెళ్లడంతో సెకన్ల కాలంలోనే పెద్ద ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో విస్తారా విమానంలో 152 మంది, ఎయిర్ ఇండియా విమానంలో 109 మంది ప్రయాణికులు ఉన్నారు. అంతమంది ప్రాణాలకు కాపాడిన అనుపమను అందరూ అభినందించారు. అనుకోని ప్రమాదం నుంచి తప్పించుకున్న ప్రయాణికులు అనుపమకు కృతజ్ఞతలు చెప్పారు.







నమస్తే తెలంగాణ
నిధి
[హైదరాబాద్]
శనివారం 17 ఫిబ్రవరి 2018

ఆటిజంకు ఆరోగ్య బీమా!

ప్రముఖ బీమా సంస్థ స్టార్ హెల్త్ ఇన్సురెన్స్ కంపెనీ దేశంలోనే తొలిసారిగా ఆటిజం వ్యాధికి ఆరోగ్య బీమా విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఈ వ్యాధితో బాధపడుతున్నవారికి ఆర్థికంగా ఉపశమనం లభించనుంది. 3 నుంచి 25ఏళ్ల మధ్య గల ఆటిజం వ్యాధిగ్రస్తులకు 3లక్షల బీమా కవరేజ్ వచ్చేలా కొత్త పాలసీని సిద్ధం చేసింది. చెన్నైలో గతేడాది ప్రారంభించి ఏడాది పాటు అమలు తీరును పరిశీలించిన అనంతరం ఇక్కడ ప్రారంభించింది. ఇన్ పేషెంట్స్, ఔట్ పేషెంట్స్‌కు చేసే చికిత్స దీని పరిధిలోకి తీసుకువచ్చింది. బిహేవియర్ థెరపీ, ఫిజియోథెరపీ, అక్యూపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపీ చికిత్సలకు బీమా వర్తింస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆరోగ్య రంగంలో ప్రజలకు భరోసా ఇవ్వాలనే ఉద్దేశ్యంతో పదేళ్ల క్రితం స్టార్ హెల్త్ బీమా సంస్థను నెలకొల్పామని అదే లక్ష్యంతో పని చేస్తున్నట్లు ఆ సంస్థ ఎండీ వి జగన్నాథన్ ఈ సందర్భంగా చెప్పారు. హెల్త్ ఇన్సురెన్స్ ఇండస్ట్రీకి దూరంగా ఉన్న వారిని కలుపుకొని వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. స్టార్ హెల్త్ సీఓఓ ఎస్ ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను తీర్చే విధంగా బీమా కల్పించడమే తమ సంస్థ నినాదమని అన్నారు. ఆరోగ్య బీమా పూర్తి స్థాయిలో నష్టాన్ని పూర్తి చేయకపోయినప్పటికీ కొంతైనా ఉపశమనం కల్గించగలుగుతుందని చెప్పారు. స్టార్ స్పెషల్ కేర్ ద్వారా మరింత ఆర్థిక సాయం అవసరమైనపుడు అందించేందుకు సిద్ధంగా ఉంటున్నామన్నారు. 2011 జనగణన ప్రకారం దేశంలో 2-9 ఏళ్ల మధ్య ఆటిజంతో బాధపడుతున్న వారి సంఖ్య 2.2 మిలియన్ ఉందని తెలిపారు.





నెలకు.. 5,000
30 ఏండ్లలో 1.76 కోట్లు



పెళ్లైన కొత్తలో జీవితం సంతోష సాగరంలో మునిగిపోతుంది. సరికొత్త జీవనం సాక్షాత్కరిస్తుంది. సరదాగా హనీమూన్ వెళ్లడం, ప్రయాణాలు చేయడం, బంధుమిత్రుల ఇండ్లను సందర్శించడం, అతిథులను ఆహ్వానించడం, బహుమతుల తాకిడి.. ఆహా! ఆ రోజులే వేరని చెప్పొచ్చు. పెళ్లయిన కొత్తలో జీవితం అతిమధుర జ్ఞాపకాల సమాహారంగా మారుతుంది. తర్వాతి భవిష్యత్తుకు, బలమైన బంధానికి దృఢమైన పునాది ఏర్పడుతుంది. అయితే, ఆ ఆనందాన్ని కలకాలం నిలుపుకోవాలంటే అంత ఆషామాషీ వ్యవహారమేం కాదు. ఆర్థిక వ్యవహారాల్లో నిర్దిష్టమైన కార్యచరణను సిద్ధం చేసుకోవాలి. ఉద్యోగం ఒక్కరు చేసినా, ఇద్దరు చేసినా.. నెలకు కనీసం రూ.15,000 ఆదా చేసేవారు ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. అందుకు ఎలాంటి ప్రణాళికలను రచించాలి? ఎన్ని రోజులు మదుపు చేస్తే.. ఎంత మొత్తం ఆదాయం లభిస్తుంది?

పెళ్లయిన కొన్నాళ్లకు ఒకరిద్దరు పిల్లలు పుట్టాక ఖర్చులు పెరుగుతాయి. వారిని పెంచి పెద్దచేసే క్రమంలో ఊహించని ఖర్చులు నెత్తి మీద పడతాయి. నెలసరి ఖర్చులు, వ్యక్తిగత శ్రద్ధ, ఆరోగ్య ఖర్చులు వంటివి అనూహ్యంగా పెరుగుతాయి. కొన్ని సార్లు ఈ ఖర్చు ఎంతలేదన్నా ముప్పయ్ శాతం కూడా మించవచ్చు. దీంతో, పొదుపుపై అధిక భారం పడుతుంది. ఇన్సూరెన్స్ ప్రీమియంలు, ఇతరత్రా రుణాలు వంటివి పెరిగిపోతాయి. ఈ ఖర్చులను పూర్తి స్థాయిలో నియంత్రించాలి. అయితే, పెట్టుబడులు పెట్టాలనే నిర్ణయానికొచ్చాక.. ఏయే పెట్టుబడి సాధనాలు అందుబాటులో ఉన్నాయో చూసుకోవాలి. ఇందుకోసం మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. లిక్విడిటీ, నష్టభయం, రాబడి వంటి అంశాల ఆధారంగా సొమ్మును మదుపు చేయాలి. ఎప్పుడు కావాలంటే అప్పుడు సొమ్మును వెనక్కి తీసుకునే అవకాశముండాలి.. నష్టభయాన్ని అంచనా వేయాలి? ఎందులో పెట్టుబడి పెడితే సొమ్ము ఎంతొస్తుందనే విషయంపై ఆరా తీయాలి. ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న వివిధ పెట్టుబడి సాధనాలు, వాటి ప్రధాన లక్షణాలను కింది పట్టికలో చూడవచ్చు.

ప్రాడక్ట్	లిక్విడిటీ	నష్టభయం	రాబడి
ఎఫ్‌డీ	హై	లో	7-8శాతం
పీఎఫ్	లో	లో	8-8.5
ఇన్స్‌రెన్స్	లో	లో	4-6
యులిప్స్	లో	హై	9-12
గోల్డ్	హై	లో	6-8
రియల్ ఎస్టేట్	లో	హై	12-14
ఈక్విటీ/ఈక్విటీ ఎంఎఫ్	హై	హై	12-15



పెద్ది శ్రీనివాస్
వైస్ ప్రెసిడెంట్
జెన్ సెక్యూరిటీస్

సమయం, రిస్క్ పరిగణలోకి తీసుకొని పై పట్టికలో అంశాలను పరిశీలించి పెట్టుబడులు ఎంపిక చేసుకోవాలి. సాధారణంగా స్వల్పకాలిక లక్ష్యాల కోసం డెట్ ప్రాడక్ట్స్‌ని ఎంచుకోవాలి. అలా కాకుండా దీర్ఘకాలపు లక్ష్యాల కోసం అయితే (3 ఏండ్ల కంటే ఎక్కువ) ఈక్విటీ, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ పథకాలను ఎంచుకోవడం మంచిది. ఇందులో పెట్టుబడి పెట్టేందుకు ఒక ప్రణాళిక అనుసరించాలి. డైరెక్ట్ ఈక్విటీ షేర్లు, ఈక్విటీ ఓరియెంటెడ్ మ్యూచ్‌వల్ ఫండ్లు, యూనిట్ లింకుడ్ ఇన్సురెన్స్ ప్లాన్స్ వంటి వాటిలో వంద మైనస్ వయసు సూత్రాన్ని పాటించాలి. ఉదాహరణకు వయసు 30 ఏళ్లు అనుకుంటే 100-30= 70శాతం అవుతుంది. అంటే మిగులు ఆదాయంలో 70శాతం పెట్టుబడులు ఈక్విటీ మార్కెట్‌లో పెట్టొచ్చు అన్నమాట. ఈ నిబంధనను పాటించడం అన్ని వర్గాల వారికి కుదరకపోవచ్చు. నష్టభయం, ఆర్థిక లక్ష్యాలు, పెట్టుబడి కాలం వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. తక్కువ వయసు ఉన్న వారు ఎక్కువ పెట్టుబడి, ఎక్కువ వయసు ఉన్న వారు తక్కువ పెట్టుబడి పెట్టేలా చేయడమే ఈ నిబంధన ముఖ్య ఉద్దేశ్యం. ఈక్విటీ షేర్లలో స్వతహా పెట్టుబడులు పెట్టాలనుకోవడం రిస్క్ అవుతుంది. నష్ట భయం, అవగాహన రాహిత్యం వంటి అంశాల వల్ల తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుంది. షేర్లలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారు మార్కెట్ అప్‌డేట్స్ తెలుసుకుంటూ ఉండాలి. బిజినెస్ విషయాలు ఎప్పటికప్పుడు గమనిస్తూ సమయం కేటాయించాల్సి ఉంటుంది. ఇంత తీరిక లేని వారు, రిస్క్ వద్దనుకునేవారు మ్యూచ్‌వల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టడం ఉత్తమం. ఎందుకంటే ఇక్కడ ఇన్వెస్టర్ల తరుపున నిపుణులైన ఫండ్ మేనేజర్లు పర్యవేక్షిస్తుంటారు. కొత్తగా ఇన్వెస్ట్ చేసే వాళ్లు ఈ రంగంలో నిపుణుల సలహాలు తీసుకోవడం మంచిది. ఈక్విటీ, ఫండ్లే కాకుండా ఇతర పెట్టుబడి సాధనాలైన పీఎఫ్, ఎన్‌పీఎస్, బంగారం... ఇలా పలు విభాగాల్లో పెట్టుబడులు పెట్టడం అన్నివిధాల శ్రేయస్కరం.

ముందే ఆరంభిస్తే.. మంచి రాబడి!

కొందరేం చేస్తారంటే.. ఆర్థిక ప్రణాళిక లేదా పెట్టుబడులను వాయిదా వేస్తుంటారు. ఇందుకోసం చాలా సమయముందని భావిస్తారు. అలా కాకుండా, ఆర్థిక ప్రణాళిక ఎంత త్వరగా ప్రారంభిస్తే.. అంత మెరుగైన రీతిలో ప్రయోజనం కలుగుతుంది. కావాలంటే, ఈ ఉదాహరణ చూడండి..

అజయ్, విజయ్.. మంచి మిత్రులు. 25 ఏండ్లకే కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం లభించింది. అజయ్ తన జీతంలో నుంచి రూ.15,000 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేయడం ప్రారంభించాడు. విజయ్ మాత్రం అందుకు విరుద్ధంగా ఖర్చులు చేయడానికి ప్రాధాన్యతనిచ్చాడు. ఓ పదేండ్ల తర్వాత, అజయ్ పెట్టిన పెట్టుబడి మొత్తం రూ.18 లక్షలు, వార్షిక వడ్డీ 12 శాతం చొప్పున రూ.34.85 లక్షలు అయ్యింది. ఆతర్వాత, ప్రతినెలా చేస్తున్న రూ.15,000 పెట్టుబడిని నిలిపివేసి అప్పటివరకూ సమకూరిన పెట్టుబడిని మాత్రమే కొనసాగించాడు. కాస్త ఆలస్యంగా కళ్లు తెరిచిన విజయ్ నెలకు రూ.15,000 చొప్పున 55 ఏండ్ల దాకా మదుపు చేశాడు. మరి, అజయ్, విజయ్‌లలో ఎవరు ఎక్కువ సొమ్ము కూడబెట్టాడంటే సమాధానం అజయ్.. ఆశ్చర్యంగా అనిపించినా ఇది నిజం. అజయ్ 10 ఏళ్లు ఇన్వెస్ట్ చేయగా, విజయ్ 35 ఏళ్ల నుంచి 55 ఏళ్ల దాకా ఇన్వెస్ట్ చేశా డు. అంటే 20 ఏళ్లు అన్నమాట. అయినా ఇక్కడ లాభం ఎక్కువ గడించింది అజయ్. దీనికి కారణం.. పెట్టిన పెట్టుబడి కాలం. అజయ్ మొత్తంగా ముప్పయ్ సంవత్సరాలు పెట్టుబడి పెట్టగా.. విజయ్ కేవలం ఇరవై సంవత్సరాలు మాత్రమే తన పెట్టుబడిని కొనసాగించాడు. ఈ పది సంవత్సరాల చక్రవడ్డీ, వారివారి రాబడుల్లో కీలక పాత్ర పోషించింది. దీని వల్ల చిన్న తనంలోనే పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేసిన అజయ్ ముప్పయ్ ఏండ్లకు రూ. 3.36 కోట్లు మొత్తం అందుకోగా, విజయ్ మాత్రం 20 ఏండ్లు ఇన్వెస్ట్ చేసి రూ. 1.49 కోట్లు మాత్రమే కూడబెట్టగలిగాడు. అదెలాగంటే..

ఎవరు?	25-35సం. (మొదటి పదేండ్లు)	35-55సం. (తర్వాతి 20 ఏండ్లు)	చేసిన మొత్తం ఇన్వెస్ట్‌మెంట్	55 ఏండ్ల వయసు నాటికి 12% చొప్పున ఎంత మొత్తం?
అజయ్	రూ. 15,000	నిల్	రూ. 18 లక్షలు	రూ. 3.36 కోట్లు
విజయ్	నిల్	రూ. 15,000	రూ. 36 లక్షలు	రూ. 1.49కోట్లు

ఇంటి బడ్జెట్ ఇలా ఉండాలి!

పైన పేర్కొన్న పట్టికను క్షుణ్నంగా గమనిస్తే.. అతి చిన్న వయసులోనే మదుపు చేయడాన్ని అలవర్చుకోవాలి. కాకపోతే, ఎంత మొత్తం పెట్టుబడి పెట్టాలి? ఎందులో సొమ్ము పెట్టాలనే విషయం మనలో చాలామందికి తెలియదు. ఇందుకోసం ముందుగా ఇంటి బడ్జెట్‌ను కరెక్టుగా వేసుకోవాలి. దేనికెంత ఖర్చు చేస్తున్నామనే విషయం అర్థం కావాలి. అప్పుడే, అనవసర ఖర్చులను నియంత్రించడానికి వీలవుతుంది. ఫలితంగా, ఆర్థిక క్రమశిక్షణ అలవడుతుంది. సాధారణంగా, ప్రతి ఇంటి బడ్జెట్ ఎలా ఉండాలంటే..



- 40% ఇంటి ఖర్చులు, ఈఎంఐ, ఇతర ఖర్చులు
- 10% స్వీయ ఎదుగుదలకు ఖర్చు. కొత్త కోర్సుల్లో శిక్షణ, పుస్తకాలు వంటివి
- 10% బహుమతులు, సినిమాలు, ఎంటర్‌టైన్‌మెంట్
- 40% దీర్ఘకాలిక లక్ష్యాలు, పదవీవిరమణ, చిన్నారుల విద్య, వివాహం వంటివి

కుటుంబ అవసరాలను బట్టి పట్టికలో స్వల్ప మార్పులు చేర్పులు ఉండొచ్చు. దీర్ఘకాలిక లక్ష్యాల కోసం సొమ్మెక్కువ కేటాయించడమనేది అత్యంత కీలకం. ఉదాహరణకు ఒక కుటుంబ సంవత్సర ఆదా యం రూ.5 లక్షలు అనుకుందాం. పై పట్టికలో చెప్పినట్లుగా దీర్ఘకాలిక లక్ష్యాలను చేరుకోవడానికే రూ.17,000 దాకా పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది.

నెలకు ఓ ఐదు వేలుందా?

మనలో చాలామంది నెలకు రూ.15,000 మదుపు చేయలేకపోవచ్చు. అయితే, నెలకు 5,000 దాకా పెట్టుబడి పెట్టే స్థోమత వీరికి ఉండొచ్చు. మరి, ఇలాంటి వారు మ్యూచువల్ ఫండ్‌లో మదుపు చేయలేరా? ఫండ్ లాభాలను అందుకోలేరా? అంటే, కచ్చితంగా అందుకోవచ్చని చెప్పొచ్చు. పాతికేండ్ల వయసు నుంచే కనీసం రూ.5,000 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేస్తే.. ఊహించిన స్థాయి కంటే అధిక సొమ్మును ముప్పయ్యేండ్లకు అందుకోవచ్చు. నెలకు రూ.7,500 లేదా రూ.10,000 ఆదా చేసే వారు.. ఆయా మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేస్తే చివరికి ఎంత సొమ్ము చేతికొస్తుందో మీరే చూడండి.

నెలకు	10 ఏండ్లు	20 ఏండ్లు	30 ఏండ్లకు
5,000	11,61,695	49,95,740	1,76,49,569
7,500	17,42,543	74,93,609	2,64,74,353
10,000	23,23,391	99,91,479	3,52,99,138

పట్టికను క్షుణ్నంగా గమనిస్తే.. నెలకు ఓ రూ.5,000 చొప్పున ఈక్విటీ మ్యుచువల్ ఫండ్లలో మదుపు చేసి పదేండ్లకు నిలిపివేస్తే.. చేతికి ఎంతలేదన్నా రూ.11,61,695 వస్తుంది. అదే ముప్పయ్ ఏండ్ల దాకా కొనసాగిస్తే.. ఆ మొత్తం రూ.1.76 కోట్లు అవుతుంది. అదే, నెలకు రూ.7,500 చొప్పున మదుపు చేస్తే.. 10 ఏండ్లకు రూ.17 లక్షలు, ఇరవై ఏండ్లకు రూ.74 లక్షలు, 30 ఏండ్లకు రూ.2.64 కోట్ల దాకా సొమ్ము చేతికి అందుతుంది. ఒకవేళ, మీ వద్ద నెలకు రూ.10,000 దాకా సొమ్ము ఉంటే గనక.. ఆ మొత్తాన్ని ఫండ్లలో మదుపు చేయగా పదేండ్లకు రూ.23 లక్షలు, 20 ఏండ్లకు 99.91 లక్షలు, 30 ఏండ్లకు 3.52 కోట్లు అందుతుందని గుర్తుంచుకోండి. ఇది ఏడాదికి పన్నెండు శాతం చొప్పున రాబడిని లెక్కించగా వచ్చే మొత్తం. ఒకవేళ మార్కెట్ మెరుగైన రీతిలో పయనిస్తే.. ఈ మొత్తం పెరగడానికి ఆస్కారముంది. మార్కెట్ మరీ క్షీణిస్తే తప్ప, సొమ్ము తగ్గే అవకాశం ఉండదని గుర్తుంచుకోండి.



బీమాతో ధీమా..

కొత్తగా పెళ్లయిన వారు.. తప్పకుండా బీమా ప్రణాళికను రచించాలి. ఈ అంశానికి తొలి ప్రాధాన్యతనివ్వాలి. తనపై ఆధారపడ్డ వారికి ఆర్థిక రక్షణ కల్పించడంపై దృష్టి సారించాలి. ఈ అంశాన్ని నిపుణులు రిస్క్ మేనేజ్‌మెంట్ అని కూడా అంటుంటారు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులైనా.. ఒక్కరే ఉద్యోగం చేస్తున్నా.. నష్టభయాన్ని నియంత్రించడానికి పలు కీలకమైన చర్యల్ని చేపట్టాలి. మరి, ఏయే బీమా పథకాలను ఎంచుకోవాలంటే..

లైఫ్ ఇన్స్‌రెన్స్: సంవత్సర ఆదాయానికి దాదాపు 15-20 రెట్లు ఉండాలి.

క్రిటికల్ ఇల్‌నెస్: చిన్నా, పెద్ద ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఆదుకోవడానికి కనీసం రూ.10 లక్షల బీమా ఉండాలి.

హెల్త్ ఇన్సూరెన్స్: పని చేస్తున్న సంస్థ ఈ పాలసీ అందజేస్తున్నప్పటికీ.. ప్రతిఒక్కరికీ వ్యక్తిగత పాలసీ తప్పనిసరిగా ఉండాలి. విడిగా తీసుకోవడం వల్ల ఖర్చు ఎక్కువని భావిస్తే.. కనీసం టాపప్ అయినా తీసుకోవాలి. కనీసం రూ.5 లక్షల దాకా పాలసీ ఉండాలి.

అత్యవసర నిధి: అత్యవసర ఖర్చుల నిమిత్తం కొంత మొత్తం సొమ్మును పక్కన పెట్టుకోవాలి. ఆరు నుంచి తొమ్మిది నెలల వరకూ కుటుంబానికి అక్కరకొచ్చేలా ఈ మొత్తం ఉండాలి.

ముందుగా బీమా గురించి ఓ నిర్ణయానికి వచ్చాకే, ఇతరత్రా పెట్టుబడుల గురించి ఆలోచించాలని మరిచిపోవద్దు.

(అవగాహన కోసమే ఈ కథనం. మార్కెట్‌లో పెట్టుబడులు హెచ్చుతగ్గులకు లోనవుతాయి.)

సుడోకు

డైలీ సుడోకు 129 సమాధానం

3	8	9	2	6	7	4	5	1
5	4	6	1	9	3	2	8	7
7	2	1	4	5	8	6	3	9
8	7	5	6	2	4	1	9	3
9	3	4	8	1	5	7	2	6
1	6	2	7	3	9	8	4	5
2	1	3	9	8	6	5	7	4
4	5	8	3	7	1	9	6	2
6	9	7	5	4	2	3	1	8

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

డైలీ సుడోకు -130

		6		8				
7	4	3	2		5			
8					4			
		1						8
2	6	7				4	1	3
3						6		
			9					4
			4		7	1	3	9
				3		8		

ఎడల్‌వైస్ టోక్యో లైఫ్ వెల్త్ ప్లాన్ అనేది యూలిప్ లింక్డ్ బీమా పథకం.. ఇందులో చిన్నారులను కూడా చేర్చుకోవచ్చు. ఇది ఫండ్ మేనేజ్‌మెంట్, బీమా, నిష్క్రమించే వారి కోసం ఎలాంటి అదనపు ఖర్చులను చెల్లించే అవకాశం లేకుండా చేస్తుంది. ఈ ప్రణాళిక గురించి మరిన్ని వివరాలు..

చిన్నారికి చక్కటి పథకం..

బీమా దృక్పథంతో చూస్తే ఇదొక టైప్-1 యూలిప్ అని చెప్పొచ్చు. పాలసీ అమల్లో ఉన్న సమయంలో పాలసీదారుడు మరణిస్తే పెద్ద మొత్తంలో బీమా కవరేజీ చేతికొస్తుంది. చెల్లించిన ప్రీమియంలో కనీసం 105 శాతం వరకు ఇది ఉంటుంది. లేదా అధిక ఫండ్ విలువ చేతికొస్తుంది. బీమా సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం, మొత్తం 10 రెట్లు వార్షిక ప్రీమియంతో సమానంగా ఉంటుంది. ఒకవేళ రైజింగ్ స్టార్ ఆప్షన్‌ని ఎంచుకుంటే, పిల్లల ప్రణాళిక మాదిరిగా పని చేస్తుంది. బీమా ప్రయోజనాలు భిన్నంగా ఉంటాయి. ఉదాహరణకు పాలసీదారుడు అకస్మాత్తుగా మృతి చెందితే.. అతని బిడ్డకు పెద్ద మొత్తంలో క్లెయిమ్ అందుతుంది. ఏడాది ప్రీమియంతో అనేక రెట్ల డబ్బు వస్తుంది. అయితే ఏ వయసులో పాలసీ తీసుకున్నాడనే అంశం మీద ఇది ఆధారపడుతుంది. 18 నుంచి 40 ఏళ్ల మధ్య ఉంటే ఏడాది ప్రీమియంకు పది రెట్లు పరిహారం వస్తుంది. ఒకవేళ వయసు 44 దాకా ఉంటే, 9 రెట్లు వస్తుంది. ప్రీమియం మీద మిగిలిన సొమ్ము పాలసీదారుడి తరఫున ఈ కంపెనీ పెట్టుబడిగా పెడుతుంది. ఇక అప్పటి నుంచి జీవిత బీమా ఆ చిన్నారి పేరు మీద కొనసాగుతుంది.



ఎంత చెల్లించాలి

పెట్టుబడి విషయానికి వస్తే.. ఐదు ఫండ్లను ఎంచుకోవచ్చు. పాలసీదారుడి వయసును బట్టి వీటిని ఎంచుకోవచ్చు. మూడు ఈక్విటీ కాగా, ఒకటి బ్యాలెన్స్‌డ్, మరొకటి డెట్ ఫండ్. సొంత రిస్క్‌తో మనం ఏదైనా ఎంచుకోవచ్చు.

ఈ పాలసీ మరిన్ని సదుపాయాలను కూడా కల్పిస్తుంది. ఒకవేళ పాలసీ ప్రీమియం మొదటి 5 ఏండ్లు క్రమంగా ప్రీమియం చెల్లిస్తే, పాలసీ ప్రీమియంలో ఒక శాతం సొమ్మును ఫండ్‌లలో పెట్టుబడిని పెడుతుంది. 6 ఏండ్ల తర్వాత ఈ కేటాయింపులు క్రమంగా పెరుగుతాయి. పదహారు నుంచి ఇరవై సంవత్సరాల దకా సుమారు ఏడు శాతం వరకూ పెరుగుతుంది.

ఎందుకు కొనాలి

ప్రస్తుత పరిస్థితుల్లో.. ప్రీమియం పరంగా చూస్తే ఈ పథకం చాలా మెరుగైనదని చెప్పొచ్చు. మెచ్యూరిటీ సమయంలో యూలిప్స్ వల్ల కొన్ని ప్రత్యేక ప్రయోజనాలు ఉంటాయి. చేతికందే సొమ్ముపై ఎలాంటి పన్ను ఉండదు. కానీ, మ్యూచువల్ ఫండ్లు, ఇతరత్రా వాటిలో అలా కాదు. వచ్చే ఏడాది నుంచి లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్ టాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అయితే, కేవలం పన్ను రాయితీ కోసమే ఈ పాలసీని ఎంచుకోకూడదని నిపుణులు సూచిస్తున్నారు.

వ్యక్తిగత రుణంపై వడ్డీ ఎంత?

(రుణమొత్తం= రూ. 1లక్ష, వ్యవధి= 4 ఏండ్లు)

బ్యాంకు	వడ్డీ రేటు	ఈఎంఐ	ప్రాసెసింగ్ ఫీజు
యూకో బ్యాంకు	10.60-12.60	2,565-2,663	రుణంపై 1 శాతం (కనీసం రూ.750) దాకా
బ్యాంక్ ఆఫ్ ఇండియా	10.80- 13.80	2,575- 2,723	రుణంపై 2% గరిష్ఠంగా 10,000, పెద్దలకు లేదు
పంజాబ్ నేషనల్ బ్యాంకు	10.95- 14.70	2,582- 2,768	రుణంపై 1.80 శాతం దాకా
సిటీ బ్యాంకు	10.99- 13.99	2,584- 2,732	రుణంపై 2 శాతం దాకా
కోటక్ మహీంద్రా బ్యాంకు	10.99- 24.00	2,584- 3,260	రుణంపై 2.50 శాతం దాకా
సెంట్రల్ బ్యాంకు	11.05- 12.30	2,587- 2,648	రుణప్రతిపాదనపై రూ.500
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	11.35-15.10	2,602- 2,788	రుణంపై 3 శాతం దాకా
అలహాబాద్ బ్యాంకు	11.80- 12.80	2,624- 2,673	రుణంపై 1.22 శాతం, రూ.614-1,228
కర్ణాటక బ్యాంకు	12.50- 13.95	2,658-2,730	-
యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	13.25- 14.20	2,695- 2,743	మంజూరైన రుణంపై 1 శాతం
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర	12.65	2,665	రుణంపై 1 శాతం (కనీసం రూ.1,000)
కార్పొరేషన్ బ్యాంకు	12.65- 13.65	2,665-2,715	1.50 శాతం (కనీసం రూ.500)
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు	15.25- 20.00	2,796- 3,043	రుణంపై 2.5 శాతం, కనీసం 1,999

కేవలం అవగాహన కోసమే ఈ ధరలు. పూర్తి వివరాలకు సమీపంలోని బ్యాంకు బ్రాంచీని సంప్రదించండి. రుణం తీసుకునే వ్యక్తి క్రెడిట్ ప్రొఫైల్, రుణమొత్తం, వ్యవధి వంటి అంశాలను బట్టి ఛార్జీలు, రుసుములు మారుతాయి.

షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, జీవిత బీమా, లీగల్, ఆర్థిక ప్రణాళిక, ఆదాయ పన్ను వంటి అంశాలపై మీకు ఎలాంటి సందేహాలున్నా, సమస్యలున్నా మాకు రాయండి. మా నిపుణులు మీకు సమాధానాలిస్తారు. మీరు ప్రశ్నలు పంపాల్సిన చిరునామా..

నమస్తే నిధి, నమస్తే తెలంగాణ, తెలంగాణ పబ్లికేషన్స్ ప్రై. లిమిటెడ్,
రోడ్ నెం. 10, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34.ఈమెయిల్: namasthenidhi@gmail.com

నమస్తే తెలంగాణ
సంపద
[హైదరాబాద్]
శనివారం 17 ఫిబ్రవరి 2018

నిధుల సమస్య.. డెవలపర్లకు ఉండదిక!



మెట్రో నగరాల్లోని అందుబాటు, మధ్యస్థాయి నివాస సముదాయాల ప్రాజెక్టుల్లో.. సుమారు రూ.3,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు పిరమల్ ఫైనాన్స్ ముందుకొచ్చింది. నగరం ఏదైనా.. కొత్తగా స్థలం కొనుగోలు చేసి.. అందుబాటు గృహాల ప్రాజెక్టులను అభివృద్ధి చేసే డెవలపర్లకు రుణమిస్తామని ప్రకటించింది. ప్రాజెక్టు ప్రారంభ సమయంలో అవసరమయ్యే సొమ్మును పిరమల్ ఫైనాన్స్ సమకూరుస్తుంది. భూమిని సేకరించి.. డెవలపర్లను ఆహ్వానించి.. ఉమ్మడిగా నివాస సముదాయాలను అభివృద్ధి చేయడానికి ఈ సంస్థ సంసిద్ధంగా ఉంది. అంతగా కావాలంటే, నిర్మాణ పనుల్లో పురోగతి ఆధారంగా ప్రాజెక్టును ఫైనాన్స్ కూడా చేస్తుంది. 'రెరా' అమల్లోకి వచ్చిన నేపథ్యంలో, ఇక నుంచి డెవలపర్లు ప్రాజెక్టులను పూర్తి చేయడం మీదే దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో, బిల్డర్లు ఎదుర్కొనే ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కించడానికి పిరమల్ ఫైనాన్స్ ప్రయత్నిస్తోంది. సంప్రదాయ గృహరుణ సంస్థలు సాధారణంగా వేతనజీవుల మీదే దృష్టి సారిస్తుంటాయి. దీంతో రుణసాయంతో ఇల్లు కొనుక్కోవాలని భావించే స్వయం ఉపాధి పొందేవారికి రుణం లభించని పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో, పిరమల్ ఫైనాన్స్ వీరి అవసరాలనూ తీరుస్తుంది.

రెండు బిలియన్ డాలర్లు

మార్కెట్లో చాలామంది ఈక్విటీ లేదా డెట్ క్యాపిటల్‌ను అందుబాటు గృహాల విభాగంలో అందిస్తున్నారు. కానీ, మేం మాత్రం పూర్తి స్థాయిలో ఎండ్ టు ఎండ్ పరిష్కారాలను అందించడానికి సంసిద్ధంగా ఉన్నాం. దీంతో డెవలపర్ ప్రాజెక్టు ప్రారంభించక ముందే.. ఫైనాన్షియల్ క్లోజర్‌కు చేరుకుంటాడు. బ్రికెక్స్ ద్వారా మేం మా అమ్మకాలను మరింతగా పెంచుకోవడమే కాకుండా వేతనజీవులు, స్వయం ఉపాధి పొందేవారికి గృహ రుణాలను అందిస్తాం. ఈ విభాగంలో మా ఉనికిని మరింత బలోపేతం చేసే అత్యున్నత అనుభవం కలిగిన బృందం కలిగి ఉన్నాం. 2020 నాటికి రెండు బిలియన్ డాలర్లకు విస్తరించాలన్న ప్రణాళికలు రచించాం.

... ✍ **ఖుష్రూ జిజినా,** ఎండీ, పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్

నగరానికి విచ్చేసే జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, వివిధ దేశాల రాజకీయవేత్తలు.. మన ఔటర్ రింగ్ రోడ్డు చూసి ఆశ్చర్యపోతున్న విషయం తెలిసిందే. భవిష్యత్తులో హైదరాబాద్ దశ, దిశను నిర్దేశించేది ఔటర్ రింగ్ రోడ్డేనని.. దీని చుట్టూ రానున్న రోజుల్లో సరికొత్త భాగ్యనగరం సాక్షాత్కరిస్తుందని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందులో భాగంగా ఘట్‌కేసర్ నుంచి గచ్చిబౌలి ఓఆర్ ఆర్‌కి ఇరువైపుల గల గ్రోత్ కారిడార్ ప్రాంతాన్ని.. దేశంలోనే అతి పెద్ద ఐటీ కారిడార్‌గా అభివృద్ధి చేయడానికి అపారమైన అవకాశాలున్నాయి. స్థల సమీకరణ పథకం ద్వారా.. నయా పైసా ఖర్చు లేకుండానే.. ఇతర మెట్రో నగరాల కంటే ధీటుగా.. దాదాపు 7,800 ఎకరాల్లో ఐటీ కారిడార్‌ను ఏర్పాటు చేయవచ్చు. అక్కడే నివాస, వాణిజ్య సముదాయాలకు స్థానం కల్పించవచ్చు. యుద్ధ ప్రాతిపదికన చేపడితే.. ఈ పనిని గరిష్ఠంగా రెండేండ్లలోపు పూర్తి చేయవచ్చు. ప్రస్తుతమున్న సైబరాబాద్ కంటే పది రెట్లు బడా ఐటీ కారిడార్‌ను అభివృద్ధి చేయవచ్చు. అదెలా అంటారా?



ఘట్‌కేసర్-గచ్చిబౌలి ఐటీ కారిడార్!

సైబరాబాద్ ప్రాంతం మహా అయితే 850 ఎకరాల్లో అభివృద్ధి చెందింది. అయితే, 7,800 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద ఐటీ కారిడార్‌ను ఏర్పాటు చేయడానికి మనకు అవకాశముంది. ఇందుకోసం ఘట్‌కేసర్ నుంచి గచ్చిబౌలి ఔటర్ రింగ్‌రోడ్డుకు ఇరువైపుల గల గ్రోత్ కారిడార్ మహాదవకాశాన్ని కల్పిస్తుంది. ఈ రెండు ప్రాంతాల మధ్యలో గల 111 జీవో ప్రాంతం.. అభివృద్ధి చెందిన ఏరియాలు, లేఅవుట్లు, ప్లాట్లు, మంచినీటి సరస్సులు, గుట్టలు వంటి వాటి కోసం దాదాపు 35 శాతం అంటే రెండు వైపులా 56 కిలోమీటర్లను మినహాయించగా.. సుమారు 65 శాతం స్థలంలో అభివృద్ధి చేయవచ్చు. అంటే, 52 కిలోమీటర్లను రెండువైపుల లెక్కిస్తే.. సుమారు 104 కిలోమీటర్ల ప్రాంతాన్ని ఘట్‌కేసర్-గచ్చిబౌలి గ్రోత్ కారిడార్‌గా డెవలప్ చేయడానికి వీలు కలుగుతుంది. అంటే, ఎంతలేదన్నా 10,400 హెక్టార్లు లేదా 26 వేల ఎకరాల స్థలాన్ని అభివృద్ధి చేయవచ్చన్నమాట.

- ఇటీవల ప్రభుత్వం ఆమోదించిన 2017 హెచ్ఎండీఏ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల ప్రకారం.. స్థలాన్ని ఒక చోటికి తేవడానికి వీలు కలుగుతుంది. ప్రైవేటు భూయజమానుల స్థలాన్నంతా ఒక చోటికి తీసుకొచ్చి.. అందులో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రోడ్లు, పచ్చదనం, ఉద్యానవనం, ఇతరత్రా సౌకర్యాలకు ఖాళీ స్థలాలను వదిలేసి.. మిగతా ప్రాంతంలో అభివృద్ధి చెందిన ప్లాట్లను స్థలయజమానులకు అందజేయవచ్చు. మరి, ఘట్‌కేసర్- గచ్చిబౌలి గ్రోత్ కారిడార్‌ను ఎలా అభివృద్ధి చేయాలి? ఈ మార్గంలో ఔటర్ రింగ్ రోడ్డుకు ఒక వైపును పరిగణనలోకి తీసుకుంటే.. దాదాపు 52 చదరపు కిలోమీటర్ల దాకా ఉంటుంది. అంటే, 5,200 హెక్టార్ల స్థలం లేదా 13,000 ఎకరాల స్థలంతో సమానం అన్నమాట. ఒక్కో స్థల సమీకరణ 500 ఎకరాల చొప్పున చేసినా.. 26 ల్యాండ్ పూలింగ్ స్కీముల్ని (ఎల్‌పీఎస్) చేపట్టవచ్చు. అదే, ఓఆర్ఆర్ రెండువైపుల ఒక్కో కిలోమీటర్‌ను పరిగణనలోకి తీసుకుంటే.. దాదాపు 52 ల్యాండ్ పూలింగ్ పథకాలను చేయడానికి అవకాశమేర్పడుతుంది.
- **ఇక అభివృద్ధి చెందిన స్థలాన్ని పరిగణనలోకి తీసుకుంటే..**
- **ఒక్కో ఎల్‌పీఎస్:** దాదాపు 500 ఎకరాలు
- **రోడ్లు, ఖాళీ స్థలం, అమెనిటీస్‌కు:** 40 శాతం మినహాయింపు
- అంటే, 200 ఎకరాలు (500 ఎకరాలు– 40 శాతం)
- అభివృద్ధికి సుమారు 60 శాతం ఉంటుంది. అంటే, 300 ఎకరాలు
- 52 కిలోమీటర్లలో అభివృద్ధి స్థలం= 300 x 52= 15,600 ఎకరాల దాకా అవుతుంది.
- ఈ స్థలాన్ని 50:50 శాతం చొప్పున స్థల యజమానులు, హెచ్ఎండీఏ చేతికొస్తుంది.
- అంటే, స్థల యజమానులకు ఎంతలేదన్నా ఒక్కో ల్యాండ్ పూలింగ్ ద్వారా 150 ఎకరాల అభివృద్ధి చెందిన స్థలం చేతికొస్తుంది. ఇందులో 50 శాతం స్థలాన్ని ఐటీ సంస్థలకు, మిగతా 50 శాతాన్ని నివాస, వాణిజ్య, విద్యా, ఇతరత్రా సంస్థల కోసం వినియోగిస్తే చాలు.
- హెచ్ఎండీఏకు ఎంతలేదన్నా 150 ఎకరాల స్థలం వస్తుంది. ఇలా మొత్తం 52 కిలోమీటర్లను లెక్కిస్తే (150x52) 7,800 ఎకరాలు లేదా 31.5 మిలియన్ చదరపు మీటర్ల స్థలం లభిస్తుంది. 7800 నుంచి 6,240 ఎకరాల్ని మినహాయిస్తే 1,560 కి.మీ స్థలం చేతికొస్తుంది.
- అంటే, సుమారు 6.3 మిలియన్ చదరపు మీటర్ల అదనపు స్థలం ఉంటుంది. ఈ 7,800 ఎకరాల్లోని కొంత స్థలాన్ని ఐటీ రంగానికి అవసరమయ్యే మౌలిక సదుపాయాల కోసం వినియోగించవచ్చు. దీన్ని అభివృద్ధి చేయడానికి ఓ లైసెన్స్‌డ్ డెవలపర్‌కు అప్పగిస్తే సరిపోతుంది. ఇందుకోసం అతనికి 6 నుంచి 8 శాతం స్థలాన్నిస్తే సరిపోతుంది. ఫలితంగా, అంతర్గత మౌలిక సదుపాయాలు అతివేగంగా అభివృద్ధి చెందుతుంది. మిగతా స్థలాన్ని ఓఆర్ఆర్ కోసం తీసుకున్న రుణాల్ని చెల్లించడానికి ఉపయోగించుకోవచ్చు.

స్థల యజమానుల 7,800 ఎకరాలు?

స్థలయజమానులు కోసం కేటాయించిన స్థలంలో ఐటీఈఎస్ లేదా నివాస సముదాయాల కోసం వినియోగించుకోవచ్చు. ఆయా స్థలంలో మల్టీపుల్ యూజ్ జోన్ కింద అభివృద్ధి పనులను చేపట్టడానికి అనుమతించాలి. ఆదిభట్ల, మంకాల్, మంగళపల్లి వంటి ప్రాంతాల్లో స్థల సమీకరణను విజయవంతంగా చేపట్టవచ్చు. ఫలితంగా, అలాంటి ప్రాంతాలన్నీ అనూహ్యంగా వృద్ధిలోకి వస్తాయి.

... ✍ **సిస్టా విశ్వనాథ్**
మాజీ డైరెక్టర్, హెచ్ఎండీఏ


'మౌలిక' ఖర్చు ఎంత?


మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి ఎకరాకు రూ.50 లక్షలు అవుతుందని అనుకుందాం. ఇందులో 70 శాతం అంతర్గత మౌలిక సదుపాయాలకు, మిగతా 30 శాతం సొమ్ముతో ఎక్స్‌టర్నల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడానికి అవుతుంది. మొత్తం 52 ఎల్‌పీఎస్ స్కీములకు దాదాపు 13 వేల కోట్లు ఖర్చు అవుతుంది (0.50 X 2,6000 ఎకరాలు= రూ.13,000 కోట్లు)



ఐటీ, ఐటీఈఎస్ వంటి కార్యకలాపాల కోసం ఇలాంటి అతిపెద్ద ఐటీ కారిడార్‌ను అభివృద్ధి చేస్తే.. బెంగళూరు, పుణె, చెన్నై, గుర్గావ్‌లను హైదరాబాద్ అతిత్వరలో అధిగమించవచ్చు. ఫలితంగా, ఈ దశాబ్దం లోపు హైదరాబాద్ మనదేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తుంది. హైదరాబా మెట్రోపాలిటన్ రీజియన్‌లో సవరించిన మాస్టర్ ప్లాన్‌ను పక్కగా అమలు చేస్తే.. హైదరాబాద్ ముఖచిత్రం సంపూర్ణంగా మారిపోతుంది. దేశంలోనే అత్యద్భుతమైన మెట్రోపాలిటన్ నగరంగా అవతరిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.






తమన్, వరుణ్‌తేజ్, చిరంజీవి, వెంకీ, బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, బాపినీడు

తెలుగు ఇండస్ట్రీ గర్వపడే చిత్రం 'తొలిప్రేమ'

'తొలిప్రేమ' సమకాలీన ప్రేమకథ. నేటి ట్రెండ్‌కు అనుగుణంగా హృదయానికి హత్తుకునే భావోద్వేగాలతో అందంగా ఆవిష్కరించారు' అన్నారు అగ్ర కథానాయకుడు చిరంజీవి. ఇటీవల 'తొలిప్రేమ' చిత్రం ప్రేక్షకులముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చిత్ర బృందాన్ని శుక్రవారం తన స్వగృహంలో సన్మానించారు చిరంజీవి. ఆయన మాట్లాడుతూ 'దర్శకుడు వెంకీ అట్లూరి ఆలోచనల్లో నవ్యత, ఆవిష్కరణలోని సృజనాత్మకత ప్రతి సన్నివేశంలో కనిపించింది. ఇలాంటి దర్శకులు పరిశ్రమకు కావాలి. వారివల్లే ఇండస్ట్రీ కొంతపుంతలు తొక్కుతుంది. ఇతర పరిశ్రమల వారు మన చిత్రసీమ గురించి గొప్పగా చెప్పుకునే అవకాశం లభిస్తుంది. తెలుగు ఇండస్ట్రీ గర్వపడే సినిమా 'తొలిప్రేమ'. గత చిత్రాలతో పోల్చితే వరుణ్‌తేజ్ చాలా పరిణితి చెందాడు. సెన్సిటివ్ ఎమోషన్స్‌ను చక్కగా పండించాడు. సున్నితమైన ప్రేమ భావనల్ని, తన పాత్రలోని సంఘర్షణను గొప్పగా వ్యక్తం చేశాడు. మా కుటుంబమంతా గర్వపడేలా గొప్ప అభినయాన్ని కనబరిచాడు. వరుణ్‌తేజ్ ఎత్తుకి నృత్యాలు ఎలా కుదురుతాయో అనే అనుమానం ఉండేది (నవ్వుతూ). కానీ ఈ సినిమాలో తన బాడీలాంగ్వేజ్‌కు అనుగుణంగా చక్కగా డ్యాన్స్ చేశాడు. గత చిత్రాలతో పోల్చితే ప్రతి అంశంలో గొప్ప మార్పు కనిపించింది. 'మగధీర' సినిమా నుంచే నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్‌తో మా కుటుంబానికి అనుబంధం ఉంది. 'తొలిప్రేమ'ని ఖర్చుకు వెనకాడకుండా తెరకెక్కించాడు. 65రోజుల్లో సినిమా పూర్తిచేయడం చాలా గొప్ప విషయం. పరిశ్రమలోని ప్రతివారు ఈ విషయాన్ని తెలుసుకోవాలి. ప్రతి అంశం గొప్పగా కుదరటం వల్లే 'తొలిప్రేమ' ట్రెండ్‌సెట్ సినిమా అయ్యింది' అన్నారు. తనకు నటుడవ్వాలనే కోరిక చిరంజీవిగారిని చూసే కలిగిందని, ఈ రోజు పెద్ద నాన్న తన సినిమా గురించి మంచి మాటలు చెప్పడం ఆనందంగా ఉందని వరుణ్‌తేజ్ చెప్పారు. నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ '33ఏళ్ల క్రితం ఓ అభిమానిగా చిరంజీవిగారిని కలిశాను. అలాంటిది రామ్‌చరణ్, పవన్‌కల్యాణ్, బన్నీ, వరుణ్‌తేజ్‌తో సినిమాలు చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. చిరంజీవిగారు మా సినిమాను అభినందించడం ఆనందంగా వుంది' అన్నారు. ''స్టువర్టుపురం' పోలీస్‌స్టేషన్ టైమ్‌లో చిరంజీవిగారిని చూశాను. ఈరోజు ఆయన పక్కన కూర్చుని మాట్లాడే అవకాశం రావడం మరచిపోలేని అనుభూతినిస్తున్నది' అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు. ఈ కార్యక్రమంలో సంగీతదర్శకుడు తమన్, బాపినీడు పాల్గొన్నారు.

ప్రభుదేవా మూకీ చిత్రం!


ప్రభుదేవా

నృత్య దర్శకుడిగా, నటుడిగా, దర్శకుడిగా మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు ప్రభుదేవా. కొంత విరామం తరువాత మళ్లీ హీరోగా నటిస్తున్న ఆయన తాజాగా తమిళంలో తెరకెక్కుతున్న మూకీ చిత్రాన్ని అంగీకరించారు. 'పిజ్జా' ఫేమ్ కార్తీక్ సుబ్బరాజు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కార్తీక్ సంతానం నిర్మిస్తున్నారు. ఎలాంటి డైలాగులు లేకుండా సైలెంట్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'మెర్క్యూరీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. సంతోష్ నారాయణ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను ఏప్రిల్ 13న విడుదల చేయాలని చిత్ర వర్గాలు సన్నాహాలు చేస్తున్నాయి. కమల్‌హాసన్, సింగీతం శ్రీనివాసరావు కలయికలో వచ్చిన మూకీ చిత్రం 'పుష్పక విమానం' అప్పట్లో సంచలనం సృష్టించింది. ఆ సినిమా తరువాత వస్తున్న 'మెర్క్యూరీ' చిత్రంపై అంచనాలు నెలకొన్నాయి.

నాగశౌర్య లేకపోతే ఈ జీవితం లేదు!


వెంకీ, నాగశౌర్య

నాగశౌర్య కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'ఛలో'. వెంకీ కుడుముల దర్శకత్వం వహించారు. రష్మిక మందన్న కథానాయిక. ఐరా క్రియేషన్స్ పతాకంపై ఉషా ముల్పూరి నిర్మించిన ఈ చిత్రం ఇటీవలే విడుదలైంది. ఈ సందర్భంగా చిత్ర బృందం గురువారం రాత్రి హైదరాబాద్‌లో థాంక్స్‌మీట్‌ని నిర్వహించింది. నిర్మాత మాట్లాడుతూ 'గతంలో సినిమా చేయాలంటే హీరో, హీరోయిన్ వుంటే చాలనుకునేవాళ్లం. అయితే తెరమీద కనిపించే వారి వెనుక వందల మంది శ్రామికుల కష్టం వుంటుందని మా ఐరా క్రియేషన్స్ ప్రారంభించాక తెలిసింది. 'ఛలో' చిత్రం ప్రారంభం అయిన తొలి రోజునే సినిమా విజయం సాధిస్తే తప్పకుండా 24 శాఖల్లోని ప్రతీ ఒక్కరిని సత్కరించుకోవాలని నిర్ణయించుకున్నాం. మా సంస్థను స్థాపించడానికి కారణం దర్శకుడు వెంకీ. తొలి ప్రయత్నంగా నిర్మించిన సినిమా విజయాన్ని సాధించినందుకు ఆయనకు కృతజ్ఞతగా కారుని బహుమతిగా అందజేశాం. తొలి సినిమాతో విజయయాత్రను మొదలుపెట్టిన వెంకీ మరిన్ని విజయాల్ని సొంతం చేసుకోవాలి' అన్నారు. దర్శకుడు వెంకీ కుడుముల మాట్లాడుతూ 'సినీ పరిశ్రమకు వెళతానంటే నా తల్లిదండ్రులు డబ్బులిచ్చారు. నాగశౌర్య తల్లిదండ్రులు డబ్బులిచ్చి సినిమా తీశారు. వారికి జీవితాంతం రుణపడి వుంటాను. ఈ సినిమా చేసే అవకాశం ఇవ్వడమే నాకు పెద్ద గిఫ్ట్. ప్రేక్షకులు ఈ చిత్రాన్ని బ్లాక్‌బస్టర్ హిట్ చేయడం డబుల్ గిఫ్ట్. నాగశౌర్య అనే వ్యక్తి నాకు పరిచయం కాకపోతే నాకు ఈ జీవితం లేదు. నేను ఎప్పటికీ గుర్తుపెట్టుకునే హీరో అతను. ఈ సినిమాకు పనిచేసిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు' అన్నారు. ఈ సినిమా ఇచ్చిన సక్సెస్ ఉత్సాహంతో త్వరలో రెండు చిత్రాలని ప్రకటించనున్నాం' అని హీరో నాగశౌర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరప్రసాద్ ముల్పూరి, గౌతమ్, చంటి, రఘు మాస్టర్, కాసర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.


నాగార్జున

నాగ్ యాక్షన్ ధమాకా!

'శివ' చిత్రంతో నాగార్జున-రామ్‌గోపాల్‌వర్మ ద్వయం తెలుగు చిత్రసీమలో సరికొత్త ట్రెండ్‌ను సృష్టించారు. వీరిద్దరి కాంబినేషన్‌లో అంతం, గోవిందా గోవిందా వంటి వినూత్న కథా చిత్రలొచ్చాయి. దాదాపు 24ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రామ్‌గోపాల్‌వర్మ దర్శకత్వంలో నాగార్జున ఓ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. స్వీయ నిర్మాణ సంస్థ కంపెనీ పతాకంపై రామ్‌గోపాల్‌వర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా తాలూకు ఓ స్టిల్‌ను రామ్‌గోపాల్‌వర్మ శుక్రవారం తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. 'మునుపెన్నడూ చూడని విధంగా నాగార్జునను సరికొత్త పంథాలో ఆవిష్కరించే చిత్రమిది. ఇందులో ఆయన రియలిస్టిక్ యాక్షన్ హీరోగా కనిపిస్తారు. నా తొలిచిత్రం 'శివ' ఫస్ట్‌డే షూటింగ్‌ను ఫిబ్రవరి 16న మొదలైంది. ఈ సందర్భంగా నా బ్రాండ్ న్యూ హీరో నాగార్జున స్టిల్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉంది' అని వర్మ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఈ సినిమాలో నాగార్జున పోలీస్‌పాత్రలో కనిపించబోతున్నారు.



కొత్తగా ఉన్నాడు గీతాలు


ఆకాష్


ఆకాష్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కొత్తగా వున్నాడు'. ఎం. రాధా దర్శకుడు. ప్రియ, సోనియా కథానాయికలు. ఎం.కె. రాజా నిర్మాత. యు.కె.మురళి సంగీతం అందించిన ఈ చిత్ర గీతాలు ఇటీవల హైదరాబాద్‌లో విడుదలయ్యాయి. ఆకాష్ మాట్లాడుతూ 'లండన్ నేపథ్యంలో సాగే కథ ఇది. ఆద్యంతం కొత్త పంథాలో సాగుతుంది. కథానుగుణంగా ఆంధ్రా యువకుడిగా, తెలంగాణ యువకుడిగా భిన్నమైన పార్శ్వాల్లో సాగే పాత్రలో కనిపిస్తాను. అపరిచితుడు చిత్రంలోని విక్రమ్ పాత్రని తలపించే విధంగా నా పాత్ర చిత్రణ వుంటుంది' అన్నారు.

చెన్నై చిన్నోడి వినోదం


జయంత్, ఆర్.కె.గౌడ్

జి.వి.ప్రకాష్‌కుమార్ నటించిన ఓ తమిళ చిత్రాన్ని 'చెన్నై చిన్నోడు' పేరుతో వి.జయంత్ కుమార్ తెలుగులో అందిస్తున్నారు. 'వీడి లవ్‌లో అన్నీ చిక్కులే' ఉపశీర్షిక. ఎం. రాజేష్ దర్శకుడు. నిక్కీగల్రానీ, రక్షిత కథానాయికలుగా నటించారు. ఈ చిత్ర గీతాల్ని గురువారం రాత్రి ప్రతాని రామకృష్ణగౌడ్ విడుదల చేశారు. నిర్మాత మాట్లాడుతూ 'తొలి ప్రయత్నంగా జి.వి.ప్రకాష్‌కుమార్ నటించిన చిత్రాన్ని తెలుగులో అనువదిస్తున్నాం. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి చిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు.







న్యూయార్క్‌లో నీరవ్ జల్సా

కుటుంబ సభ్యులతో కలసి లగ్జరీ హోటల్‌లో బస

న్యూయార్క్/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: వేలాది కోట్ల రూపాయల కుంభకోణంతో పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను నిట్టనిలువునా ముంచి దేశం నుంచి జారుకున్న ప్రముఖ వజ్రాల వ్యాపారి, సెలబ్రిటీ జువెల్లర్ నీరవ్ మోదీ ప్రస్తుతం అమెరికాలో జల్సా చేస్తున్నాడు. ఈ కుంభకోణం వెలుగులోకి రావడానికి చాలా రోజుల ముందే కుటుంబ సభ్యులతో కలసి పలాయనం చిత్తగించిన నీరవ్ మోదీ న్యూయార్క్‌లోని మన్‌హట్టన్‌లో ప్రత్యక్షమైనట్లు స్పష్టమవుతున్నది. కొద్ది రోజుల నుంచి ఆయన అక్కడి జేడబ్ల్యూ మారియట్ ఎసెక్స్ హౌస్ హోటల్‌లోని విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నట్లు తెలుస్తున్నది. నీరవ్‌కు చెందిన మాడిసన్ జువెల్లరీ రీటైల్ స్టోర్‌కు అత్యంత సమీపంలోనే ఈ హోటల్ ఉన్నది. జనవరి 1వ తేదీన భారత్ నుంచి స్విట్జర్లాండ్ వెళ్లిన నీరవ్ చివరి సారిగా గత నెల 23వ తేదీన దావోస్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, భారత వ్యాపారవేత్తలు దిగిన గ్రూప్ ఫొటోలో కనిపించిన విషయం తెలిసిందే. గురువారం మధ్యాహ్నం ఆయన జేడబ్ల్యూ మారియట్ హోటల్ 36వ అంతస్తులోని లగ్జరీ సూట్‌లో ఉన్నట్లు తెలియడంతో ప్రశ్నించేందుకు అక్కడికి వెళ్లామని, అయితే ఆ సమయంలో నీరవ్ మోదీ తన భార్య అమీ మోదీతో కలసి బయకి వెళ్లాడని, కేవలం వారి పిల్లలు మాత్రమే గదిలో ఉన్నట్లు హోటల్ సిబ్బంది చెప్పారని ఒక జాతీయ టెలివిజన్ చానల్ వెల్లడించింది. నీరవ్ బస చేసిన జేడబ్ల్యూ మారియట్ హోటల్ అపార్ట్‌మెంట్‌లో బుధవారం రాత్రంతా ఎంతో కోలాహలంగా ఉందని, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో జరిగిన రూ.11,400 కోట్ల భారీ కుంభకోణం వెలుగులోకి రావడంతో ఆ రాత్రి ఎంతో మంది అక్కడ గుమిగూడినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆ చానల్ పేర్కొన్నది.



న్యూయార్క్‌లో నీరవ్ బస చేసిన జేడబ్ల్యూ మారియట్ హోటల్

పాస్‌పోర్టుల సస్పెన్షన్

కాగా, నీరవ్, ఆయన మామ, వ్యాపార భాగస్వామి మెహుల్ చోక్సీ పాస్‌పోర్టులను కేంద్ర ప్రభుత్వం నాలుగు వారాల పాటు సస్పెండ్ చేసింది. ఈ సస్పెన్షన్‌ను తక్షణమే అమలులోకి తెచ్చినట్లు విదేశీ వ్యవహారాల శాఖ (ఎంఈఏ) శుక్రవారం వెల్లడించింది. ప్రస్తుతం నీరవ్, చోక్సీ ఎక్కడ ఉన్నారో తమకు తెలియదని, అయినప్పటికీ పాస్‌పోర్టులను ఎందుకు రద్దు చేయకూడదన్న దానిపై వారం రోజుల వ్యవధిలోగా స్పందించాల్సిందిగా వారికి స్పష్టం చేశామని ఆ శాఖ పేర్కొన్నది. దీనిపై నిర్దేశిత గడువు లోగా స్పందించకపోతే వారి వద్ద ఎటువంటి సమాధానం లేదని భావించి పాస్‌పోర్టుల రద్దు విషయంలో ముందడుగు వేస్తామని విదేశీ వ్యవహారాల శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. 'నీరవ్, చోక్సీల పాస్‌పోర్టులను సస్పెండ్ చేయాలని ఈడీ సూచించడంతో పాస్‌పోర్టుల చట్టం-1967లోని 10(ఏ) నిబంధన ప్రకారం పాస్‌పోర్టుల జారీ సంస్థ తక్షణమే ఈ చర్య చేపట్టింది. ఈ సస్పెన్షన్ 4 వారాల పాటు అమలులో ఉంటుంది. ఈ పాస్‌పోర్టులను ఎందుకు రద్దు చేయకూడదన్న విషయంపై వారం రోజుల్లోగా స్పందించాలని వారికి స్పష్టం చేశాం' అని ఎంఈఏ ఆ ప్రకటనలో వివరించింది.

నీరవ్ వద్ద బెల్జియం పాస్‌పోర్టు

అయితే నీరవ్ మోదీ ఇప్పటికే ఇతర దేశ పౌరసత్వాన్ని గానీ శాశ్వత నివాస హోదాను గానీ పొంది ఉండవచ్చన్న వార్తలు వినిపిస్తున్నాయి. నీరవ్ భార్య అమీ అమెరికా పౌరురాలు కాగా, అతని సోదరుడు నిశాల్ బెల్జియం జాతీయుడు. వీరంతా గత నెల మొదటి వారంలోనే భారత్ నుంచి జారుకున్నారు. నీరవ్ మోదీ వ్యాపార సామ్రాజ్యం ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడంతో ఆయన ఎక్కువగా అమెరికాలోనే ఉంటున్నారని, అంతర్జాతీయ ప్రయాణాలకు ఆయన బెల్జియం పాస్‌పోర్టును ఉపయోగిస్తుండటాన్ని చూశామని కొంత మంది వజ్రాల వ్యాపారులు చెబుతున్నారు.

అది 'కాకతాళీయం'గా దిగిన ఫొటో..

ప్రస్తుతం నీరవ్ మోదీ ఎక్కడ ఉన్నాడో తమకు తెలియదని, ఆయన మన అధికారులెవరితోనూ టచ్‌లో లేడని విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రవీష్ కుమార్ తెలిపారు. ప్రధానితో కలసి ఇటీవల దావోస్‌లో పర్యటించిన బృందంలో నీరవ్ లేడని, ఆ పర్యటనలో ప్రధా నితో కలసి గ్రూప్ ఫొటో దిగిన వ్యాపార బృందంలో నీరవ్ కూడా ఉండటం 'కాకతాళీయంగా జరిగిన ఘటన' అని ఆయన చెప్పారు.

గీతాంజలి గ్రూపుపై తాజా కేసు

నీరవ్ ఆచూకీ కోసం ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించిన సీబీఐ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: పంజాబ్ నేషల్ బ్యాంక్‌లో వెలుగు చూసిన భారీ కుంభకోణానికి సంబంధించి మెహుల్ చోక్సీ (నీరవ్ మోదీ మామ) ఆధ్వర్యంలోని గీతాంజలి గ్రూపుపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) శుక్రవారం తాజా కేసు నమోదు చేయడంతో పాటు నిందితుల ఆచూకీ కోసం ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి ఈ నెల 13వ తేదీన వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేసినట్లు సీబీఐ అధికారులు వెల్లడించారు. గీతాంజలి గ్రూపు వలన తమకు రూ.4,886 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు పీఎన్‌బీ ఆరోపించిందని వారు తెలిపారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణ కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు శుక్రవారం ముంబై, పుణే, సూరత్, జైపూర్, హైదరాబాద్, కోయంబత్తూర్ తదితర నగరాల్లోని 20 ప్రాంతాల్లో గీతాంజలి గ్రూపు కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. మెహుల్ చోక్సీతో పాటు ఈ కుంభకోణంలో నిందితులుగా ఉన్న పాటు గీతాంజలి గ్రూపు డైరెక్టర్ల కంపెనీలు, ఫ్యాక్టరీలు, ప్లాంట్లలో ఈ సోదాలు జరిగాయని సీబీఐ అధికార ప్రతినిధి న్యూఢిల్లీలో వెల్లడించారు. అలాగే నీరవ్ మోదీ ఆచూకీ కోసం ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించి డిఫ్యూజన్ నోటీసు జారీ చేయాల్సిందిగా సీబీఐ కోరిందని అధికారులు తెలిపారు. డిఫ్యూజన్ నోటీసు సాధారణమైనదే అయినప్పటికీ నిందితుడి ఆచూకీ తెలుసుకుని అతడిని అరెస్టు చేయాల్సిందిగా ఇంటర్‌పోల్‌కు లేదా అందులోని సభ్యదేశాలకు విజ్ఞప్తి చేసేందుకు లేదా పోలీసుల దర్యాప్తునకు ఉపకరించే అదనపు సమాచారాన్ని రాబట్టుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని అధికారులు వివరించారు.

సమన్లు జారీచేసిన ఈడీ

రూ.11,400 కోట్ల పీఎన్‌బీ కుంభకోణ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న నీరవ్ మోదీ, ఆయన భాగస్వామి మెహుల్ చోక్సీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లు జారీ చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద వారికి ఈ సమన్లు జారీ చేసి వారం రోజుల్లోగా ఈడీ ఎదుట హాజరు కావాలని స్పష్టం చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం నీరవ్, చోక్సీ అందుబాటులో లేకపోవడంతో వారి సంస్థల డైరెక్టర్లకు ఈ సమన్లను అందజేసినట్లు తెలిపారు. నీరవ్ తన సొంత పేరుతోనే జువెల్లరీ సంస్థలను నడుపుతుండగా, ఆయన మామ చోక్సీ గీతాంజలి జెమ్స్ గ్రూపు సంస్థలకు అధిపతిగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఈ రెండు గ్రూపుల సంస్థలకు చెందిన 17 కార్యాలయాల్లో గురువారం దాడులు నిర్వహించి రూ.5,100 కోట్ల విలువైన ఆభరణాలను స్వాధీనం చేసుకున్న ఈడీ తాజాగా మరో రూ.549 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకున్నది. కాగా, నీరవ్, ఆయన కుటుంబ సభ్యులు, కంపెనీలకు చెందిన 29 ఆస్తులను, 105 బ్యాంకు ఖాతాలను జప్తు చేయడంతో పాటు కొత్త నల్లధన నిరోధక చట్టం కింద నీరవ్‌పై కేసు నమోదు చేసినట్లు ఐటీ అధికారులు వెల్లడించారు.

నేరుగా రుణాలు ఇవ్వలేదు: ఎస్‌బీఐ చైర్మన్



ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి నేరుగా రుణాలు ఇవ్వలేదని ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ చైర్మన్ రజనీష్ కుమార్ స్పష్టంచేశారు. పరోక్షంగా పీఎన్‌బీతో కుదుర్చుకున్న లింక్ ద్వారానే రుణాలను మంజూరు చేశాం తప్పా దీంట్లో నేరుగా ఇవ్వలేదని ఆయన వెల్లడించారు. దేశవ్యాప్తంగా జెమ్స్ అండ్ జువెల్లరీ రంగానికి మొత్తం ఇచ్చిన రూ.16 లక్షల కోట్ల రుణాల్లో బ్యాంక్ ఇచ్చింది కేవలం ఒక్క శాతం కంటే తక్కువేనన్నారు. నీరవ్ మోదీకి ఎస్‌బీఐ రూ.1,370 కోట్ల(200 మిలియన్ డాలర్లు) రుణం ఇవ్వడంపై ఆయన ఈ విధంగా స్పందించారు. గీతాంజలి జువెల్లరీ యాజమాని మెహుల్ చోక్సీకి కూడా రుణాలు ఇచ్చినట్లు పేర్కొన్న ఆయన..ఎంత మేర ఇచ్చిన దానిపై స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. కార్పొరేట్ సంస్థలకు ఇచ్చిన రుణాలతో గడిచిన రెండేండ్లుగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

యూనియన్ బ్యాంక్ 1,915 కోట్లు

పీఎన్‌బీలో జరిగిన భారీ కుంభకోణంలో మరో ప్రభుత్వరంగ సంస్థ యూనియన్ బ్యాంక్ కూడా 300 మిలియన్ డాలర్ల నిధులను సమర్పించుకున్నది. మన కరెన్సీలో ఇది రూ.1,915 కోట్లు. ఇప్పటికే నష్టాలతో కాలం వెల్లదీస్తున్న యూనియన్ బ్యాంక్‌కి ఇది గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. పీఎన్‌బీ జారీ చేసిన ఎల్‌వోయూ లేఖ ఆధారంగా విదేశాల్లో ఉన్న శాఖలు ఈ భారీ స్థాయిలో రుణాలు మంజూరు చేశాయని బ్యాంక్ స్టాక్ ఎక్స్చేంజ్‌కు సమాచారం అందించింది.

కుదేలైన బ్యాంకింగ్ రంగ షేర్లు

ముంబై: పీఎన్‌బీలో జరిగిన భారీ కుంభకోణంతో బ్యాంకింగ్ రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తాయి. దీంతో వారాంతం ట్రేడింగ్‌లో బ్యాంకింగ్ రంగ సూచీ 2.45 శాతం వరకు పడిపోయింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేరు ధర 1,50 శాతం తగ్గి 52 వారాల కనిష్ఠ స్థాయికి జారుకున్నది. ఇంట్రాడేలో ఏడాది కనిష్ఠానికి తాకిన అలహాబాద్ బ్యాంక్ షేరు ధర చివర్లో కోలుకొని 0.36 శాతం నష్టంతో రూ.54,75 వద్ద స్థిరపడింది. యాక్సిస్ బ్యాంక్ షేరు 1.10 శాతం పతనం చెంది రూ.537.75 వద్ద ముగిసింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా 1.84 శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా 3.55 శాతం, పీఎన్‌బీ 2.10 శాతం, ఎస్‌బీఐ 2.55 శాతం, యెస్ బ్యాంక్ 2.52 శాతం చొప్పున మార్కెట్ వాటాను కోల్పోయాయి.

మూడో రోజు గీతాంజలి షేర్లు దిగువకే: వరుసగా మూడో రోజు గీతాంజలి షేర్లు దిగువముఖం పట్టాయి. మార్కెట్ ప్రారంభంలోనే 20 శాతానికి పైగా పడిపోయిన షేరు చివరకు కూడా ఇంతే స్థాయిలో పతనం చెంది రూ.37.55 వద్ద ముగిసింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ మరో రూ.300 కోట్లు కోల్పోయింది.

నిజమైన వృద్ధిరేటు కావాలి: వైవీ రెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ(నమస్తే తెలంగాణ), ఫిబ్రవరి 16: దేశంలో నిజమైన వృద్ధిరేటు కనిపించడం లేదని, కేవలం కల్పిత వృద్ధి కనిపిస్తున్నదని ఆర్బీఐ మాజీ గవర్నర్ డాక్టర్ వై. వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఓయూ కామర్స్ విభాగం ఆధ్వర్యంలో 'ఇండియన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ - ఎ వే ఎహెడ్' అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫైనాన్షియల్ మార్కెట్‌లో ఊహాజనిత వ్యాపారం జరుగుతున్నదని, తద్వారా వస్తువుల ధరలు పెరుగడం, ద్రవ్యోల్బణం అధికం కావడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ఆర్థిక అంశం దేశపరిధిలోని అంశమని, కానీ ద్రవ్య నియంత్రణ విశ్వవ్యాప్తమైన అంశమని పేర్కొన్నారు.

మరో ఎనిమిది మందిపై పీఎన్‌బీ వేటు

పీఎన్‌బీ కుంభకోణంలో మరో ఎనిమిది మంది అధికారులపై వేటు వేసినట్లు కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు శుక్రవారం వెల్లడించారు. సస్పెండైన వారిలో ఒకరు జనరల్ మేనేజర్ స్థాయి వ్యక్తి కూడా ఉన్నారు. ఇందుకు సంబంధించి గతంలో పది మందిపై వేటు వేసిన విషయం తెలిసిందే. దీంతో ఇప్పటివరకు ఈ స్కాంలో వేటు వేసిన సిబ్బంది సంఖ్య 18కి చేరుకున్నది. వచ్చే నెల చివరి లోగా ఇతర బ్యాంకుల వద్ద నీరవ్ మోదీ తీసుకున్న రుణాలను పీఎన్‌బీ చెల్లించనున్నదని ఆ వర్గాలు వెల్లడించారు.

ఏప్రిల్ 15న మోడల్‌స్కూల్ ప్రవేశ పరీక్ష

- దరఖాస్తులకు ఈ నెల 28 వరకు గడువు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ మోడల్ స్కూళ్లలో ఆరో తరగతి ప్రవేశాల కోసం ఏప్రిల్ 15న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లుచేస్తున్నామని మోడల్ స్కూల్ డైరెక్టర్ ఏ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి శుక్రవారంతో గడువు ముగిసిందని, అయితే విద్యార్థుల కోసం ఈ నెల 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్టు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసిన 194 మోడల్‌స్కూళ్లలో 19,400 సీట్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

సైనిక సంక్షేమానికి ఉపాధ్యాయుల ఒకరోజు మూల వేతనం

- మంత్రి హరీశ్‌రావుకు లేఖ అందజేసిన టీటీజేఏసీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సైనిక సంక్షేమానికి సంబంధించి ఉపాధ్యాయుల ఒక రోజు మూల వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా ఇస్తున్నట్టు తెలంగాణ టీచర్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీటీజేఏసీ) కన్వీనర్ పీ సరోత్తం రెడ్డి తెలిపారు. శుక్రవారం నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావును కలిసి విరాళానికి సంబంధించిన లేఖ అందజేశామని వెల్లడించారు. సైనిక సంక్షేమం కోసం సీఎం సహాయనిధికి ఉద్యోగ, ఉపాధ్యాయుల ఒక్క రోజు మూల వేతనాన్ని విరాళంగా ఇవ్వడాన్ని మంత్రి స్వాగతించారు. మంత్రిని కలిసినవారిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, పూల రవీందర్ ఇతర టీటీజేఏసీ నాయకులు పాల్గొన్నారు.

నేషనల్ ఓపెన్ కాలేజీ నెట్‌వర్క్ లండన్‌తో న్యాక్ ఒప్పందం

- నిర్మాణరంగ కార్మికులకు నైపుణ్య శిక్షణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నిర్మాణరంగంలో అన్ని స్థాయిల్లో పనిచేసే కార్మికులకు, ఇంజినీర్లకు ప్రపంచస్థాయిలో వృత్తి నైపుణ్యాలను అందించేందుకు నేషనల్ ఓపెన్ కాలేజీ నెట్‌వర్క్ లండన్‌తో న్యాక్ ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ మేరకు శుక్రవారం ఓపెన్ కాలేజీ నెట్‌వర్క్ లండన్ ప్రతినిధులు, న్యాక్ డీజీ కే బిక్షపతి ఒప్పందపత్రాలపై సంతకాలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్రరోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్‌అండ్‌బీ ఈఎన్సీలు రవీందర్ రావు, గణపతిరెడ్డి, న్యాక్ అధికారులు పాల్గొన్నారు.

ఫార్మా-డీ అభ్యర్థుల ఉపాధికల్పనపై వివరాలు ఇవ్వండి: హైకోర్టు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఫార్మా-డీ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కల్పిస్తున్న ఉపాధి అవకాశాలపై వివరాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఉమ్మడి హైకోర్టు ఆదేశించింది. ఫార్మా-డీ విద్యార్థులకు దవాఖానల్లో అవకాశం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదంటూ దాఖలైన వ్యాజ్యంపై జస్టిస్ ఏవీ శేషసాయి నేతృత్వంలోని ధర్మాసనం విచారణకు ఆదేశించింది. తదుపరి విచారణను రెండువారాలకు వాయిదావేసింది.

ఉగాదికి తెలుగు మహాసభల విశిష్ట సంచిక

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా వివిధ వేదికల మీద జరిగిన సారస్వతగోష్ఠుల వివరాలతో ఒక విశిష్ట సంచిక తీసుకురానున్నారు. గతేడాది డిసెంబర్ 15 నుంచి ఐదురోజులపాటు ఎల్బీ స్టేడియం, ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియం, సారస్వత పరిషత్తు, రవీంద్రభారతి, తెలుగు విశ్వవిద్యాలయం వేదికల్లో జరిగిన సాహిత్య సమావేశాల పూర్తి సారాంశాలను ఇందులో నిక్షిప్తం చేయనున్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి సారథ్యంలో రూపుదిద్దుకునే ఈ సంచికను ఉగాదికల్లా సిద్ధం చేస్తారు.

అటవీకరణ కోసం డీజీపీఎస్ సర్వే

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా వినియోగించిన అటవీ భూములకు బదులు ఇతర భూముల్లో అటవీకరణ చేపట్టేందుకు కసరత్తు మొదలైంది. డీజీపీఎస్/ఈటీఎస్ సర్వే చేపట్టేందుకు ఎన్‌ఆర్ సర్వేయర్స్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది.

ఏడాదిలోగా లక్ష ఇండ్లు

కాంగ్రెసోళ్లు చుట్టాలు కూడా చీదరించుకునే ఇండ్లను కట్టించిండ్రు
ఏడాదిలోగా నగరంలో లక్ష ఇండ్లు నిర్మించి పేదలకు అందిస్తాం
హైదరాబాద్ శివార్లలో సేంద్రియ పంటల సాగు: మంత్రి హరీశ్‌రావు
మంత్రి తలసాని, మేయర్ రామ్మోహన్‌తో కలిసి సనత్‌నగర్ నియోజకవర్గంలో పర్యటన



బేగంపేట డివిజన్ పాటిగడ్డలో 'మన కూరగాయల మార్కెట్ ఔట్‌లెట్‌ను ప్రారంభిస్తున్న భారీనీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు

హైదరాబాద్ సిటీబ్యూరో/ బేగంపేట/అమీర్‌పేట, నమస్తే తెలంగాణ: ఏడాదిలోగా గ్రేటర్ హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించడంతోపాటు ప్రజలకు అందించి తీరుతామని భారీనీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. పేదలు ఆత్మగౌరవంతో బతుకాలన్న ఆలోచనతో సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇండ్లకు రూపకల్పన చేశారన్నారు. పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, నగర మేయర్ బొంతు రామ్మోహన్‌తో కలిసి మంత్రి హరీశ్‌రావు శుక్రవారం సనత్‌నగర్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన జరిపారు. సనత్‌నగర్ డివిజన్‌లోని సామలకుంట బస్తీలో, రాంగోపాల్‌పేట డివిజన్‌లోని వెంగళరావు నగర్ బస్తీ, హుస్సేన్‌సాగర్ ఎఫ్‌టీఎల్ స్థలంలో పర్యటించి స్థానికుల కష్టాలను తెలుసుకున్నారు. బస్తీలో కలియ తిరుగుతూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బేగంపేట డివిజన్ పాటిగడ్డలోని మోడల్ మార్కెట్‌లో 'మన కూరగాయల' ఔట్‌లెట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వాలు పలు పథకాల పేరుతో ఊరవతల అగ్గిపెట్టెలెక్క ఒక్కొక్క రూమ్ కట్టిచ్చిన్రు. గట్టిగ తంతే గోడలు పడిపోతయి. నాలాంటి పొడుగోడు పడుకుంటే కాళ్లు గోడకు ఆనుతయ్' అని పేర్కొన్నారు. కానీ సీఎం కేసీఆర్ పేదలు ఆత్మగౌరవంతో బతుకాలని, పది తరాల వరకు మళ్లా ఎదురుచూడొద్దనే ఉద్దేశంతో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి సంకల్పించారన్నారు. ఏడాదిలో లక్ష ఇండ్లను కట్టించి పేదలకు అందించేందుకు పురపాలకశాఖ మంత్రి కేటీఆర్, మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తీవ్రంగా కృషిచేస్తున్నారని కితాబిచ్చారు.

బస్తీలు మంచిగ కావాలన్నదే సంకల్పం..


'ఇందాక ఓ అక్క అంటుండే. సార్.. చుట్టపోళ్లు వస్తే చీదరించుకుంటున్నరు. ఇట్ల వొచ్చి అట్ల పోతుండ్రు. ఎంత అస్తున్నా.. ఎంత పెద్ద నౌకరీ చేసినా మా ఇండ్లను చూస్తే పిల్లనిస్తలేరు అని బాధవడ్డది. మీ అందరి కోరిక మేరకు డబుల్ ఇండ్లను నిర్మించి ఇస్తం. అన్ని సమస్యలను పరిష్కరించి అనుమతులు ఇప్పిస్తాం' అని ఎఫ్‌టీఎల్ బస్తీవాసులకు భరోసా ఇచ్చారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంట్ బాధలు తప్పాయని, నీళ్ల తిప్పలు దూరమయ్యాయని చెప్పారు. గతంలో కరెంటు కోతలతో బస్తీవాసులు రేకుల ఇండ్లలో ఉక్కపోతతో ఎన్నో ఇబ్బందులు పడ్డారని, మంచినీళ్ల కోసం ట్యాంకర్ల వద్ద పడిగాపులు కాశారని గుర్తుచేశారు. నగరవాసుల కష్టాలు తీర్చడానికి మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మేయర్ బొంతు రామ్మోహన్ చాలా కష్టపడ్డారన్నారు. సామలకుంట చుట్టూ ఉన్న భూములు రికార్డుల్లో శిఖం భూములుగా ఉన్నాయని, వీటిని సాధారణ స్థలాలుగా బదిలీ చేయాలని అధికారులను ఆదేశించారు. డబుల్ ఇండ్ల నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలిగిస్తామన్నారు.

కిసాన్ టు కస్టమర్

నగరవాసులకు సేంద్రియ కూరగాయలను అందించేందుకు శివార్లల్లో సేంద్రియ సాగును ప్రొత్సహిస్తామన్నారు. 'కిసాన్ టు కస్టమర్' నినాదంతో 'మన కూరగాయలను' నగరమంతా విస్తరిస్తున్నామన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణంలో సనత్‌నగర్ నియోజకవర్గం రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నదని, పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఛాంపియన్‌గా నిలిచారని అభినందించారు. కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ కే నిఖిల, ఆర్డీవో చంద్రకళ, కార్పొరేటర్లు అత్తెల్లి అరుణ శ్రీనివాస్‌గౌడ్, ఉప్పల తరుణి, కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.

కోర్టులో లొంగిపోయిన పురుషోత్తంరెడ్డి

- మార్చి 1 వరకు రిమాండ్‌కు తరలింపు
- కస్టడీ కోరుతూ ఏసీబీ పిటిషన్
- 'ఇంతకాలం గాలిలోనే ఉన్నా'నంటూ అధికారులకు సమాధానం
- మరో బ్యాంకు లాకర్‌లో రూ.కోటి విలువైన వజ్రాభరణాలు



పోలీసుల అదుపులో పురుషోత్తంరెడ్డి (వృత్తంలో)

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: హెచ్‌ఎండీఏలో ప్రణాళిక విభాగం డైరెక్టర్ (సస్పెన్షన్) పురుషోత్తంరెడ్డి శుక్రవారం ఉదయం ఎట్టకేలకు ఏసీబీ ప్రత్యేక కోర్టులో లొంగిపోయారు. ఆదాయానికి మించి ఆస్తుల కేసును ఎదుర్కొంటూ.. ఈ నెల 2వ తేదీ నుంచి ఏసీబీ అధికారులకు చిక్కకుండా పరారీలో ఉన్న పురుషోత్తంరెడ్డి నేరుగా న్యాయస్థానంలో లొంగిపోగా.. కోర్టు మార్చి ఒకటి వరకు రిమాండ్‌కు ఆదేశించింది. అనంతరం ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. విచారణ కోసం పురుషోత్తంరెడ్డిని వారంపాటు కస్టడీకి అప్పగించాలని ఏసీబీ అధికారులు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలుచేశారు. దీనిపై ఈ నెల 19వ తేదీన వాదనలు జరుగనున్నాయి. పురుషోత్తంరెడ్డి ఆదాయానికి మించి రూ.25కోట్లకు పైగా ఆస్తులు సంపాదించారని ఆధారాలు సేకరించిన ఏసీబీ అధికారులు.. సోదాలు జరిపి, కేసు నమోదుచేసిన విషయం తెలిసిందే. పలు కీలకమైన డాక్యుమెంట్లను సైతం స్వాధీనం చేసుకున్నారు. వీటి ఆధారంగా పురుషోత్తంరెడ్డి బావమరిది శ్రీనివాస్‌రెడ్డి, వియ్యంకుడు రాధా చరణ్‌రెడ్డి, వియ్యంకుడి కుమారుడు నిషాంత్‌రెడ్డి, రియల్ ఎస్టేట్ వ్యాపారి యాదవరెడ్డిని.. ఆయన బినామీలు గుర్తించారు. వీరిలో నిషాంత్‌రెడ్డి, యాదవరెడ్డిని ఇప్పటికే అరెస్టు చేయగా, శ్రీనివాస్‌రెడ్డి పరారీలో ఉన్నాడు. ఏసీబీ ఎదుట హాజరుకావాలంటూ రాధా చరణ్‌రెడ్డికి రోజూ నోటీసులు పంపుతున్నారు.

ఇంతకాలం గాలిలోనే ఉన్నా!

ఆదాయానికి మించిన ఆస్తులున్నట్టు ఆధారాలు లభించడంతో పురుషోత్తంరెడ్డిపై ఈ నెల 2న ఏసీబీ అధికారులు కేసు నమోదుచేశారు. కేసు నమోదుకు వారం ముందునుంచే పురుషోత్తంరెడ్డి, అతడి బావమరిది శ్రీనివాస్‌రెడ్డి, ఇతర కుటుంబసభ్యులు అజ్ఞాతంలోకి వెళ్లారు. పురుషోత్తంరెడ్డి శుక్రవారం న్యాయవాది సాయంతో ఏసీబీలో కోర్టులో ప్రత్యక్షమయ్యారు. రెండు కుటుంబాల్లోని ఇతర సభ్యుల వివరాలు తెలియరాలేదని అధికారులు చెప్తున్నారు. ఇంతకాలం ఎక్కడున్నావు, కుటుంబసభ్యులు ఎక్కడున్నారు అన్న ప్రశ్నలకు.. 'నేను మాత్రం గాలిలో ఉన్నాను. మా కుటుంబసభ్యులు ఎక్కడున్నారో నాకు తెలియదు' అంటూ పురుషోత్తంరెడ్డి ఏసీబీ అధికారులకు సమాధానం ఇచ్చినట్టు తెలిసింది.

తెరుచుకున్న మరో లాకర్

ఏసీబీ అధికారులు శుక్రవారం పురుషోత్తంరెడ్డి వియ్యపురాలు విధితారెడ్డి పేరుతో బోయిన్‌పల్లిలోని కొటక్ మహేంద్ర బ్యాంకులో ఉన్న లాకర్‌ను పరిశీలించారు. రూ.కోటికిపైగా విలువైన వజ్రాలు పొదిగి ఉన్న బంగారు ఆభరణాలు ఉన్నట్టు గుర్తించారు. పురుషోత్తంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఇండ్లను సోదా చేయాల్సి ఉన్నదని, వీరిని ప్రశ్నిస్తే మరింత సమాచారం బయటపడుతుందని ఏసీబీ డీఎస్పీ అశోక్‌కుమార్ చెప్పారు.

ఇద్దరు బినామీల విచారణ.. తిరిగి జైలుకు..

పురుషోత్తంరెడ్డి బినామీలు చంచల్‌గూడ జైలులో ఉన్న యాదవరెడ్డి, నిషాంత్‌రెడ్డిని కోర్టు అనుమతితో ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకొన్నారు. విచారించే నాలుగురోజులు కూడా.. ఉదయం 11 గంటలకు కస్టడీలోకి తీసుకొని, తిరిగి సాయంత్రం ఐదు గంటలకు జైలుకు పంపించాలని కోర్టు షరతులు విధించింది. ఈ మేరకు శుక్రవారం ఇద్దరిని విచారించి.. సాయంత్రం తిరిగి జైలుకు పంపించినట్టు ఏసీబీ డీఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. పురుషోత్తంరెడ్డి ఆస్తులు, నగరంలో ఉన్న భవనాలు, శివార్లలో ఉన్న వెంచర్లు, ఫామ్‌హౌజ్‌లు తదితరాల గురించి ప్రశ్నించనున్నారు.

పట్టణ నిరుపేదల్లో వెలుగురేఖలు

- మంత్రి కేటీఆర్ ఆదేశాలతో నిరుపేదలకు చేయూత

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పట్టణ నిరుపేదల జీవితాల్లో వెలుగురేఖలను నింపడానికి పురపాలకశాఖ ప్రయత్నాలను ముమ్మరంచేసింది. పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ గతేడాది వీరితో సమావేశమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల్లో నివసించే మహిళలకు ఆర్థిక భరోసా కల్పించి, నైపుణ్యాలపై శిక్షణను అందిస్తామని హామీఇచ్చారు. ఈ మేరకు పట్టణ పేదిరిక నిర్మూలనశాఖ (మెప్మా) దృష్టిసారించింది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా స్వయం సహాయక బృందాలను ఏర్పాటుచేయించడమే కాకుండా అవి స్వయం సమృద్ధి సాధించే దిశగా నడిపించేందుకు తోడ్పాటును అందిస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల్లో 1.46 లక్షల మేరకు స్వయం బృందాలు ఏర్పాటుకావడం గమనార్హం. ఈ ఒక్క ఏడాదే 2,026 పైగా బృందాలు ఏర్పాటయ్యాయి. 19,249 మంది మేరకు సభ్యులు ఉన్నారు. వీటిలో ఈ ఏడాది లబ్ధి పొందినవారిలో ఎస్సీలు 3,505 మంది, 625 ఎస్టీలు, 811 మంది వైకల్యం గలవారున్నారు. 3,024 స్వయం బృందాలను ప్రోత్సహించడానికి ఒక్కో బృందానికి రూ.10 వేలు చొప్పున రూ.3.02 కోట్లను పురపాలకశాఖ 2017-18లో మంజూరుచేసింది. స్లమ్ లెవెల్ ఫెడరేషన్లు (ఎస్ఎల్ఎఫ్), టౌన్ లెవెల్ ఫెడరేషన్లు (టీఎల్ఎఫ్)గా స్వయం బృందాలను మెప్మా విభజించింది. మొత్తం 4,724 ఎస్ఎల్ఎఫ్‌లు ఏర్పాటుకాగా.. ఇందులో 27 బృందాలకు రూ.1.45 కోట్లను ఈ ఏడాది రివాల్వింగ్ ఫండ్‌గా ప్రభుత్వం విడుదల చేసింది. 107 టీఎల్ఎఫ్‌లు ఇప్పటివరకూ ఏర్పాటయ్యాయి. దీనికి అదనంగా, పురపాలకశాఖ రూ.2.07 కోట్లను టీఎల్ఎఫ్‌లను ప్రోత్సహించడానికి విడుదలచేసింది. తొమ్మిది లైవ్లీహుడ్ సెంటర్లను ఏర్పాటుచేసి అర్హులైన పట్టణ పేదలకు మెప్మా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నది. 2017-18లో 1,762 సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా 62 పట్టణాల్లో ఏర్పాటయ్యాయి. వాటికి రూ.14.02 కోట్లను పురపాలకశాఖ మంజూరుచేసింది. 2017-18లో 18,132 స్వయం బృందాలకు రూ.750 కోట్ల రుణాల విడుదలకు మెప్మా తోడ్పాటును అందించింది. 2017-18లో రూ.1200 కోట్లు మంజూరు చేయాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది. ఈ రుణాలపై స్వయం బృందాలు చెల్లించే వడ్డీని ప్రభుత్వమే భరిస్తుంది. 2017-18 రూ.101.50 కోట్ల విడుదలకు ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పటివరకూ రూ.51.50 కోట్లను మెప్మా ఖాతాలో జమచేయడం గమనార్హం.

మళ్లీ మెరిసిన మిథాలీ

రెండో టీ20లోనూ దక్షిణాఫ్రికాపై భారత్ గెలుపు


మిథాలీ 76 నాటౌట్

ఈస్ట్ లండన్: ముందు బౌలింగ్.. తర్వాత బ్యాటింగ్.. ఏమాత్రం తడబాటు లేదు.. ఏమాత్రం ఒత్తిడీ లేదు.. స్వదేశీ అనుకూలతలు లేకపోయినా.. విదేశాల్లో ఎలా ఆడాలో భారత మహిళల జట్టు మరోసారి చూపెట్టింది. భారీ లక్ష్యం కాకపోయినా.. పరిస్థితులకు తగ్గట్టుగా ఆడుతూ శుక్రవారం జరిగిన రెండో టీ20లోనూ 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలిచింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో టీమ్‌ఇండియా 2-0 ఆధిక్యాన్ని సంపాదించింది. దక్షిణాఫ్రికా నిర్దేశించిన 143 పరుగుల లక్ష్యాన్ని భారత్ 19.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 144 పరుగులు చేసి ఛేదించింది. ఓపెనర్‌గా వచ్చిన మిథాలీ రాజ్ (61 బంతుల్లో 76 నాటౌట్; 8 ఫోర్లు) మెరుపులు మెరిపించింది. స్మృతి మంధన (42 బంతుల్లో 57; 4 ఫోర్లు, 3 సిక్సర్లు)తో కలిసి ప్రొటీస్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చూపెట్టింది. ఆరంభం నుంచే ఈ ఇద్దరు సమయోచితంగా ఆడారు. ముఖ్యంగా భారీ షాట్లతో రెచ్చిపోయిన మంధన 37 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేసింది. ఇక రెండో ఎండ్‌లో మిథాలీ కూడా 48 బంతుల్లోనే కెరీర్‌లో 12వ ఫిఫ్టీ మార్క్‌ను అందుకుంది. సాఫీగా సాగుతున్న ఇన్నింగ్స్‌లో 14.2 ఓవర్లలో మంధనను డానియెల్లి ఎల్బీగా వెనక్కి పంపింది. దీంతో తొలి వికెట్‌కు 106 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఈ దశలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (12 బంతుల్లో 7 నాటౌట్) నిలకడగా ఆడింది.

అంతకుముందు దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 7 వికెట్లకు 142 పరుగులు చేసింది. లూస్ (32 బంతుల్లో 33; 2 ఫోర్లు) టాప్ స్కోరర్. ఇస్మాయిల్ (16 నాటౌట్), క్లెర్క్ (26), లీ (15), నికెర్క్ (15) ఫర్వాలేదనిపించారు. పిచ్‌పై ఉండే తేమను సద్వినియోగం చేసుకుంటూ ఆరంభంలో భారత బౌలర్లు వరుస విరామాల్లో వికెట్లు తీయడంతో సఫారీలు భారీ స్కోరు సాధించలేకపోయారు.

సంక్షిప్త స్కోర్లు : దక్షిణాఫ్రికా: 20 ఓవర్లలో 142/7 (లూస్ 33, క్లెర్క్ 26, పూనమ్ 2/18, అనుజ్ 2/37), **భారత్:** 19.1 ఓవర్లలో 144/1 (మిథాలీ 76 నాటౌట్, మంధన 57, డానియెల్స్ 1/21).

దాదాను మించాడు

కోహ్లీపై సెహ్వాగ్ ప్రశంసల వర్షం

న్యూఢిల్లీ: ఆనాటి నుంచి ఈనాటి వరకు టీమ్ ఇండియాకు నాయకత్వం వహించిన సారథులలో తనకంటూ ఓ ప్రత్యేకత ఏర్పర్చుకున్న కోహ్లీపై డాషింగ్ బ్యాట్స్‌మన్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా ప్రశంసల జల్లు కురిపించాడు. ఇప్పటివరకు తాను విరాట్‌లాంటి కెప్టెన్‌ను చూడలేదన్నాడు. సిరీస్ విజయాల పరంగా కోహ్లీయే అత్యుత్తమ కెప్టెన్ అంటూ కితాబిచ్చాడు. ఓవరాల్‌గా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీకి 'అప్‌డేటెడ్ వెర్షన్' కోహ్లీ అని ఆకాశానికెత్తేశాడు. 'సౌరవ్ సారథ్యంలో మేం విదేశాల్లో ఊహించని విజయాలు అందుకున్నాం. అదే ట్రెండ్‌ను విరాట్ కొనసాగిస్తున్నాడు. సిరీస్ విజయాలను పరిగణనలోకి తీసుకుంటే విరాట్ అత్యుత్తమ కెప్టెన్. అతని నాయకత్వంలో గెలిచిన గత 8 సిరీస్‌లను పరిశీలిస్తే విరాట్‌లోని అత్యుత్తమ లక్షణాలు కనిపిస్తాయి. అయితే ఇప్పటికిప్పుడు ఇతర కెప్టెన్లతో పోల్చాల్సిన అవసరం లేదు. పాత సారథులు అందుకున్న విజయాలు సాధించాలంటే విరాట్‌కు కెప్టెన్‌గా కొంత సమయం, అనుభవం అవసరం' అని వీరూ పునరుద్ఘాటించాడు. కెప్టెన్సీ బాధ్యత విరాట్ ఆటను అత్యున్నత స్థాయిలో తీసుకెళ్లిందని సెహ్వాగ్ వివరించాడు.

రాష్ట్ర క్రీడాకారులకు ఘన సన్మానం



హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ క్రీడాప్రాధికార సంస్థ(సాట్స్) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులను సన్మానించనున్నారు. ఈ మేరు తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ చాంపియన్‌షిప్‌లలో పాల్గొని పతకాలను సాధించిన 350 మంది క్రీడాకారులను సన్మానించనున్నట్లు సాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి వెల్లడించారు. పతకాలు సాధించిన క్రీడాకారులకు తగిన గుర్తింపు లభించే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు.

విరాట్ 'వంద'నం

- అజేయ సెంచరీతో విజృంభణ
- ఆరో వన్డేలో దక్షిణాఫ్రికాపై ఘనవిజయం
- సిరీస్ 5-1తో భారత్ సొంతం



సెంచూరియన్: భారత్ విజయం పరిపూర్ణమైంది. గత చరిత్రను తిరగరాస్తూ కోహ్లీసేన కొత్త అధ్యాయాన్ని లిఖించింది. టెస్ట్ పరాభవానికి వన్డేల్లో కసితీరా ప్రతీకారం తీర్చుకుంది. శుక్రవారం జరిగిన ఆరో వన్డేలో భారత్ 8 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై ఘనవిజయం సాధించింది. ఆరు వన్డేల సిరీస్‌ను 5-1తో దక్కించుకుని సత్తాచాటింది. ఆస్ట్రేలియా తర్వాత దక్షిణాఫ్రికాను సొంతగడ్డపై అంతే తేడాతో(5-1) ఓడించిన రెండో జట్టుగా టీమ్‌ఇండియా రికార్డుల్లోకెక్కింది. సఫారీలు నిర్దేశించిన 205 పరుగుల లక్ష్యఛేదనలో భారత్ 32.1 ఓవర్లలో 206/2 స్కోరు చేసింది. కెప్టెన్ విరాట్ కోహ్లీ(96 బంతుల్లో 129 నాటౌట్, 19 ఫోర్లు, 2సిక్స్‌లు) అజేయ సెంచరీతో అదురగొట్టాడు. ఓపెనర్లు ధవన్(18), రోహిత్ శర్మ(15) నిరాశపరిచారు. 80 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన దశలో రహానే(34నాటౌట్) జతగా కోహ్లీ అలవోక విజయాన్నందించాడు. తన వన్డే కెరీర్‌లో 35వ సెంచరీని ఖాతాలో వేసుకుంటూ సఫారీ బౌలర్లను ఉతికి ఆరేశాడు. ఏ ఒక్క బౌలర్‌ను వదలకుండా తన ఇన్నింగ్స్‌లో 19 ఫోర్లు, రెండు భారీ సిక్స్‌లతో అలరించాడు. మరోవైపు రహానే చక్కటి సహకారం అందించడంతో మూడో వికెట్‌కు 126 పరుగుల అజేయ భాగస్వామ్యం నమోదైంది. ఎంగ్డీ(2/54) రెండు వికెట్లు తీశాడు. కెప్టెన్ కోహ్లీకి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు సిరీస్ దక్కింది. ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఈనెల 18న జొహాన్నెస్‌బర్గ్‌లో మొదలవుతుంది.

శార్దుల్ విజృంభణ: భారత్‌కు టాస్ కోల్పోయిన దక్షిణఫ్రికా తొలుత 46.5 ఓవర్లలో 204 పరుగలకు ఆలౌటైంది. భువనేశ్వర్ స్థానంలో తుది జట్టులోకి వచ్చిన శార్దుల్ ఠాకూర్(4/52) దక్షిణాఫ్రికా పతనంలో కీలకమయ్యాడు. ఆదిలోనే ఓపెనర్లు మక్క్రామ్(24), ఆమ్లా(10) వికెట్లు పడగొట్టి సఫారీలను ఒత్తిడిలోకి నెట్టాడు. ఇన్నింగ్స్ ఏడో ఓవర్లో కీపర్ ధోనీకి క్యాచ్ ఇచ్చి ఆమ్లా వెనుదిరిగాడు. ఆ తర్వాత 20 పరుగుల తేడాతో మార్క్రామ్ కూడా శార్దుల్‌కు దొరికిపోయాడు. రెగ్యులర్ పవర్‌ప్లే ముగిసేసరికి దక్షిణాఫ్రికా 2 వికెట్లు కోల్పోయి 44 పరుగులు చేసింది. కాయ జొండో(54), డివిలీయర్స్(30) ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశారు. భారత మణికట్టు స్పిన్నర్లు చాహల్, కుల్దీప్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ వీరిద్దరు పరుగులు కొల్లగొట్టారు. ముఖ్యంగా మిల్లర్‌కు బదులు తుదిజట్టుకు ఎంపికైన జొండో..చాహల్‌ను లక్ష్యంగా చేసుకుంటూ వరుస సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. ఇక గాడిలో పడిందనుకున్న తరుణంలో చాహల్ వేసిన ఫ్లిపర్‌ను సరిగ్గా అర్థం చేసుకోని డివిలీయర్స్ క్లీన్‌బౌల్డ్‌గా వెనుదిరిగాడు. ఇక్కణ్నుంచి సఫారీలు కోలుకోలేకపోయారు. ఏడు పరుగుల తేడాతో క్లాసెన్(22), బెహార్డీన్(1), మోరిస్(4) నిష్క్రమించారు. ఆఖర్లో ఫెలువ్కాయో(34), మోర్కెల్(20) బ్యాట్లు ఝులిపించడంతో ఎనిమిదో వికెట్‌కు 36 పరుగులు జతకలిశాయి. దీంతో దక్షిణాఫ్రికాకు గౌరవప్రదమైన స్కోరు దక్కింది. బుమ్రా(2/24), చాహల్(2/38) రెండేసి వికెట్లు పడగొట్టారు.

స్కోరుబోర్డు

దక్షిణాఫ్రికా: మక్క్రామ్(సి)అయ్యర్(బి)శార్దుల్ 24, ఆమ్లా(సి)ధోనీ(బి)శార్దుల్ 10, డివిలీయర్స్(బి)చాహల్ 30, జొండో(సి)హార్దిక్(బి)చాహల్ 54, క్లాసెన్(సి)కోహ్లీ(బి)బుమ్రా 22, బెహార్డీన్(సి)బుమ్రా(బి)శార్దుల్ 1, మోరిస్(సి)ధవన్(బి)కుల్దీప్ 4, ఫెలువ్కాయో(సి&బి) 34, మోర్కెల్(సి)అయ్యర్(బి)హార్దిక్ 20, తాహీర్(సి)కోహ్లీ(బి)బుమ్రా 2, ఎంగ్డీ 0 నాటౌట్; **ఎక్స్‌ట్రాలు: 3; మొత్తం:** 46.5 ఓవర్లలో 204 ఆలౌట్; **వికెట్ల పతనం:** 1-23, 2-43, 3-105, 4-135, 5-136, 6-142, 7-151, 8-187, 9-192, 10-204; బౌలింగ్: శార్దుల్ 8.5-0-52-4, బుమ్రా 8-1-24-2, హార్దిక్ 10-0-39-1, కుల్దీప్ 10-0-51-1, చాహల్ 10-0-38-2.

భారత్: ధవన్(సి)జొండో(బి)ఎంగ్డీ 18, రోహిత్‌శర్మ(సి)క్లాసెన్(బి)ఎంగ్డీ 15, కోహ్లీ 129 నాటౌట్, రహానే 34 నాటౌట్; **ఎక్స్‌ట్రాలు: 10; మొత్తం:** 32.1 ఓవర్లలో 206/2; **వికెట్ల పతనం:** 1-19, 2-80; **బౌలింగ్:** మోర్కెల్ 7-0-42-0, ఎంగ్డీ 8-1-54-2, మోరిస్ 6-0-36-0, ఫెలువ్కాయో 4-0-27-0, తాహీర్ 7.1-0-42-0.

టీ20లో ఆస్ట్రేలియా ప్రపంచ రికార్డు

244 పరుగుల లక్ష్యాన్ని ఊదేశారు



ఆక్లాండ్: పరుగులు పోటెత్తాయి. మైదానం చిన్నబోయేలా..బౌలర్లు బేజారయ్యేలా బౌండరీల వర్షం కురిసింది. శుక్రవారం ఈడెన్‌పార్క్‌లో పరుగుల పండుగలా సాగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 5 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌పై అద్భుత విజయం సాధించింది. కివీస్ నిర్దేశించిన 244 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ మరో 7 బంతులు మిగిలుండగానే 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. అంతర్జాతీయ టీ20 చరిత్రలో అత్యుత్తమ లక్ష్యఛేదనగా ప్రపంచ రికార్డుల్లోకెక్కింది. గతంలో ఈ రికార్డు వెస్టిండీస్(236/6) ఖాతాలో ఉంది. భారీ లక్ష్యాన్ని అందుకునే క్రమంలో ఓపెనర్లు వార్నర్(24 బంతుల్లో 59, 4 ఫోర్లు, 5సిక్స్‌లు), డీఆర్కీ షార్ట్(44 బంతుల్లో 76, 8ఫోర్లు, 3 సిక్స్‌లు) ఆసీస్‌కు అదిరిపోయే ఆరంభాన్ని ఇవ్వగా ఆ తర్వాత మ్యాక్స్‌వెల్(31), ఫించ్(36 నాటౌట్) అదే జోరును కొనసాగిస్తూ లక్ష్యాన్ని కరిగించారు. సుడిగాలి ఇన్నింగ్స్‌తో చెలరేగిన డీఆర్కీ షార్ట్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

గప్టిల్ సూపర్ సెంచరీ: తొలుత మార్టిన్ గప్టిల్(54 బంతుల్లో 6ఫోర్లు, 9 సిక్స్‌లు) సూపర్ సెంచరీకి తోడు కొలిన్ మున్రో(33 బంతుల్లో 76, 6ఫోర్లు, 6సిక్స్‌లు) బ్యాటింగ్‌తో న్యూజిలాండ్ 20 ఓవర్లలో 243/6 భారీ స్కోరు అందుకుంది. పవర్‌హిట్టింగ్ పెట్టింది పేరైన గప్టిల్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తన ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 9 సిక్స్‌లతో 49 బంతుల్లోనే సెంచరీ చేసి టీ20ల్లో కివీస్ తరపున వేగవంతమైన సెంచరీ రికార్డును గప్టిల్(49 బంతుల్లో) సొంతం చేసుకున్నాడు. దీంతో మెకల్లమ్(50 బంతుల్లో) రికార్డు చెరిగిపోయింది. అంతేకాదు అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక పరుగుల జాబితాలో గప్టిల్(2188)టాప్‌లోకి వచ్చాడు. మెకల్లమ్(2140), కోహ్లీ(1956) తర్వాత స్థానంలో ఉన్నారు.


సంక్షిప్త స్కోర్లు: న్యూజిలాండ్: 20 ఓవర్లలో 243/6(గప్టిల్ 105, మున్రో 76, రిచర్డ్‌సన్ 2/60, టై 2/64), ఆస్ట్రేలియా: 18.5 ఓవర్లలో(షార్ట్ 76, వార్నర్ 59, సోధీ 1/35), బౌల్ట్(1/42).

నేటి నుంచి యాదాద్రి బ్రహ్మోత్సవాలు

11 రోజులపాటు వేడుకలు ● 24న స్వామివారి కల్యాణోత్సవం

పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం కేసీఆర్ దంపతులు

అదే రోజు రానున్న గవర్నర్ నరసింహన్



యాదాద్రి ఆలయం, ఇన్‌సెట్‌లో లక్ష్మీనరసింహ స్వామివారు

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు 11 రోజులపాటు బాలాలయంలో నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు వినోదం పంచేందుకు ధార్మిక సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ నెల 22న జరుగనున్నాయి. 24న జరిగే తిరుకల్యాణోత్సవంలో సీఎం కేసీఆర్ దంపతులు పాల్గొని, ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. అదే రోజు గవర్నర్ నరసింహన్ కూడా రానున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున భారీ ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ ఈవో గీత తెలిపారు.

బ్రహ్మోత్సవాల్లో రోజువారి కార్యక్రమాలు..

శనివారం స్వస్తీవాచనం, మృత్సంగ్రహణం, అంకురార్పణం. ఆదివారం ధ్వజారోహణం, భేరీపూజ, దేవతాహ్వానం, హవనం. 19న మత్స్యావతారం అలంకారసేవ, శేషవాహన సేవ, 20న శ్రీకృష్ణాలంకారం, రాత్రి హంసవాహన సేవ, 21న వటపత్రశాయి అలంకారసేవ , రాత్రి పొన్నవాహనసేవ, 22న గోవర్ధనగిరిధారి అలంకారసేవ, రాత్రి సింహవాహన సేవ, 23న జగన్మోహిని అలంకార సేవ, రాత్రి అశ్వవాహన సేవ(శ్రీస్వామి వారి ఎదుర్కోలు), 24న హనుమంత వాహనం (శ్రీరామఅలంకార సేవ), రాత్రి శ్రీస్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం, 25న శ్రీమహావిష్ణువు అలంకారం, గరుడవాహనసేవ, రాత్రి 8 గంటలకు శ్రీస్వామి వారి దివ్యవిమాన రథోత్సవంలో శ్రీవారిని వైకుంఠద్వారం నుంచి ప్రచారరథంలో ఊరేగింపు నిర్వహిస్తారు. 26న 11గంటలకు మహాపూర్ణాహుతి. చక్రతీర్థం, సాయంత్రం శ్రీవారి పుష్పయాగం, దీపోత్సవం. 27న శ్రీస్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం రాత్రి 9గంటలకు శృంగారడోలోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి.



కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో టీఆర్ఎస్‌లో చేరిన వారితో మంత్రి ఈటల, ఎమ్మెల్సీ నారదాసు, జెడ్పీ చైర్‌పర్సన్ ఉమ.. టీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

గులాబీ దళంలోకి వలసల జోరు

నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్: గులాబీదళంలోకి వలసలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై ఎంతోమంది టీఆర్ఎస్‌లో చేరుతున్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో 300మంది యువకులు టీఆర్ఎస్‌లో చేరగా, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం అంకోల్ వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు, బోయి సంఘం సభ్యులు సుమారు 50మంది మంత్రి పోచారం సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోమటిపల్లి పాతతండాకు చెందిన కాంగ్రెస్, టీడీపీ నాయకులు 300మంది ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సమక్షంలో టీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండ పంచాయతీ కమలాపురానికి చెందిన 50కుటుంబాల వారు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం ధర్మారావుపేట్‌కు చెందిన 200 మంది కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ నాయకులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి సమక్షంలో, నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండల పరిధి సిర్సవాడ గ్రామానికి చెందిన 25మంది బీజేపీ నాయకులు, తెలకపల్లి మండలం రాకొండకు చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. వనపర్తి జిల్లా మనాపురం మండలం కొన్నూరులో టీడీపీ నుంచి దాదాపు 200మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు టీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే కోవ లక్ష్మి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


సూర్యాపేట మార్కెట్‌లో..

మార్కెట్లకు కందుల కళ

సూర్యాపేట/ఆదిలాబాద్, నమస్తే తెలంగాణ ప్రతినిధి: సూర్యాపేట, ఆదిలాబాద్ జిల్లాల్లోని మార్కెట్లకు శుక్రవారం కందులు భారీగా వచ్చాయి. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు 30వేల బస్తాలు వచ్చాయి. ఆదిలాబాద్ మార్కెట్‌యార్డుతో పాటు జైనథ్, బేలలో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరుపుతుండగా.. ఇంద్రవెల్లి, గుడిహత్నూర్, తాంసి, బోథ్‌లో పీఏసీఎస్, ఇచ్చోడలో డీసీఎంఎస్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో ప్రైవేటు వ్యాపారులు క్వింటాకు రూ.4,500 వరకు చెల్లిస్తుండగా.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో రూ.5450 చొప్పున చెల్లిస్తున్నారు.


మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు ఎర్రజొన్నలకు రూ. 2300 ధర చెల్లించేందుకు సర్కారు నిర్ణయించడాన్ని హర్షిస్తూ శుక్రవారం నిజామాబాద్ జిల్లాలో సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, పోచారం, ఎంపీ కవిత, బాల్కొండ, ఆర్మూర్ ఎమ్మెల్యేలు ప్రశాంత్‌రెడ్డి, జీవన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు.
- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

కాంగ్రెస్ నాయకుల అత్యుత్సాహం

ప్రభుత్వ పాఠశాలలో షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు

రాజంపేట్: కాంగ్రెస్ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించారు. కామారెడ్డి జిల్లా రాజంపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో గురువారం షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలను కొందరు నాయకులు నిర్వహించారు. ప్రార్థన సమయంలో విద్యార్థినులతో 'హ్యాపీబర్త్‌డే షబ్బీర్ అలీ' అని పాడించి, చప్పట్లు కొట్టించారు. కాంగ్రెస్ నాయకుల నిర్వాకాన్ని డీఈవో మదన్‌మోహన్ తప్పుబట్టారు. ప్రార్థన సమయంలో విద్యార్థులతో 'పుట్టిన రోజు శుభాకాంక్షలు' చెప్పించడం విద్యాహక్కు చట్టం ఉల్లంఘనే అవుతుందన్నారు. బాధ్యులైన వారికి నోటీసులు జారీ చేస్తామన్నారు.


కామారెడ్డి జిల్లా రాజంపేట్‌లోని బాలిక పాఠశాలలో ప్రార్థన సమయంలో విద్యార్థినులకు పెన్నులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అక్రమ వడ్డీ, చిట్టీ దందాపై కొరడా

'టాస్క్‌ఫోర్స్' అదుపులో 'రాజన్న' ఆలయ ఉద్యోగి

వేములవాడ, నమస్తే తెలంగాణ: అనుమతి లేకుండా వడ్డీ, చిట్టీల వ్యాపారం చేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయ జూనియర్ అసిస్టెంట్ పత్తిపాక శ్రీనివాస్‌తో పాటు సిరిసిల్ల పట్టణానికి చెందిన పలువురు వ్యాపారులను శుక్రవారం టాస్క్‌ఫోర్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. శ్రీనివాస్‌తో పాటు ఆయన బంధువు రాకేశ్ ఇంట్లో సోదాలు చేసి, బ్లాంక్ చెక్కులు, బాండ్ పేపర్లు, నోట్‌బుక్కులు, కొంత దొరికిందని సీఐ బన్సీలాల్ తెలిపారు. అలాగే వేములవాడ పట్టణానికే చెందిన ముప్పిడి సుధీర్, రేణుకింది అశోక్, సిరిసిల్లలో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు.


నిజామాబాద్ జిల్లా కోటగిరిలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు

మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి

కోటగిరి/జుక్కల్: అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లే కేసీఆర్ ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరిలో 40 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. కేసీఆర్ రైతులకు ఏప్రిల్ నుంచి మే 15 దాకా పెట్టుబడిని చెక్కుల రూపంలో పంపిణీ చేస్తారన్నారు. అలాగే, కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం కౌలాస్ గ్రామంలో 20 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే భూమి పూజ చేశారు.

జైలు మ్యూజియం బాగుంది

అధ్యయనం చేసిన కేరళ రాష్ట్ర జైళ్ల అధికారులు


జైలు గురించి తెలుసుకుంటున్న కేరళ పోలీసులు

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని వారసత్వ జైలు మ్యూజియం ఎంతో బాగున్నదని కేరళ జైళ్ల శాఖ జాయింట్ సూపరింటెండెంట్ రాజీవ్ టీఆర్ అన్నారు. శుక్రవారం కేరళ రాష్ట్రానికి చెందిన జైళ్ల శాఖ అధికారులు 42 మంది ఈ జైలును సందర్శించారు. తెలంగాణలోని జైళ్లలో ఉన్న సౌకర్యాలు, వసతులపై అధ్యయనానికి వచ్చినట్టు రాజీవ్ తెలిపారు.

టీఆర్ఎస్ కార్యకర్తలపై 'జంగా' అనుచరుల దాడి

పాలకుర్తి రూరల్: జనగామ జిల్లా పాలకుర్తి మండలం తీగారం గ్రామ టీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకుడు, డీసీసీబీ వరంగల్ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అనుచరులు దాడి చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. తీగారంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఓ ఫంక్షన్‌కు టీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ క్రమంలో కాంగ్రెస్ కార్యకర్త ఒకరు ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావును, టీఆర్ఎస్ నాయకులను కించపరిచే వ్యాఖ్యలు చేశారు. ఆవేదనకు గురైన టీఆర్ఎస్ కార్యకర్తలు దీనిపై ప్రశ్నించారు. ఈ క్రమంలో 'మా నాయకుడు జంగా రాఘవరెడ్డి వస్తున్నాడు.. రండి రా చూసుకుందాం'.. అని కాంగ్రెస్ నాయకులు రెచ్చగొట్టారు. ఇంతలోనే జంగా రాఘవరెడ్డి అక్కడికి చేరుకోవడంతో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. కాంగ్రెస్, టీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. జంగా రాఘవరెడ్డి సైతం 'మీ అంతు చూస్తా.. నా సంగతి మీకు తెలియదు'.. అని భయభ్రాంతులకు గురిచేశాడు. ఈ క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు టీఆర్ఎస్ కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారు. గ్రామస్థులు ఎదురు తిరగడంతో కాంగ్రెస్ నాయకులు అక్కడి నుంచి నిష్క్రమించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డితోపాటు అతని అనుచరులు 12మందిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై నీలోజ్ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఉపసర్పంచ్ హత్యకేసులో ఐదుగురి అరెస్ట్

తిరుమలగిరి(సాగర్): నల్లగొండ జిల్లాలో ఈనెల 13న జరిగిన ఉపసర్పంచ్ ధర్మానాయక్ హత్య కేసులో ఐదుగురిని అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డీఎస్పీ శ్రీనివాస్ శుక్రవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. తిరుమలగిరి(సాగర్) మండలం చింతలపాలెం ఆవాసం నాగార్జునపేటకు చెందిన ధర్మానాయక్(45) శిరీషను రెండో పెళ్లి చేసుకున్నాడు. శిరీష రవినాయక్‌తో వివాహేతర సంబంధం నెరుపుతుండటంతో ధర్మానాయక్ పలుమార్లు మందలించాడు. భర్తను అడ్డు తొలగించుకోవాలని పథకం వేసిన శిరీష, చేపల వేటకు ఉపయోగించే పూసల బాంబు (జిలెటిన్ స్టిక్స్)ను రాత్రి వేళ ధర్మానాయక్ మంచం కింద అమర్చి కొవ్వొత్తితో నిప్పంటించి లోపలికి వెళ్లి తలుపు వేసుకుంది. పేలుడు సంభవించడంతో ధర్మానాయక్ అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెల్సిందే. ఈ కేసుతో సంబంధం ఉన్న శిరీషతోపాటు రవినాయక్, మేరావత్ హతీరాం, సుజాత, కమిలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి రూ.547 కోట్లు

- ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో రహదారుల నిర్మాణం
- కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కృతజ్ఞతలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా రాష్ట్రానికి కేంద్రం రూ.546.96 కోట్లను మంజూరుచేసింది. ఈ మేరకు కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ శుక్రవారం ఉత్తర్వులిచ్చింది. రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఇటీవల ఢిల్లీ వెళ్లి.. కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి నరేంద్రతోమర్‌ను కలిసి నిధులను విడుదలచేయాలని అభ్యర్థించిన నేపథ్యంలో ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్రంలో 452 కిలోమీటర్ల నిడివి గల అటవీ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ఈ నిధులను వినియోగించనున్నారు. పాత ఉమ్మడి జిల్లాలైన కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లోని అటవీప్రాంతాల్లో రహదారులు నిర్మించేందుకు ఈ నిధులు వెచ్చించనున్నారు. సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలను తెలంగాణ రాష్ట్రానికి అనుసంధానించేవిధంగా రహదారులు రూపుదిద్దుకొంటున్నాయి. రహదారుల నిర్మాణంతో తీవ్రవాద విధ్వంసకర సంఘటనలకు తావులేకుండా ముందస్తుచర్యలు తీసుకొనే అవకాశాలు ఏర్పడుతాయి.

కేంద్రానికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు

కేంద్ర ప్రభుత్వం తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు రూ.547 కోట్లను మంజూరుచేయడం పట్ల రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. తీవ్రవాద కార్యకలాపాల నిరోధానికి రహదారులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. రహదారుల నిర్మాణానికి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు చూపిన చొరవ వల్ల కేంద్రం నిధులను విడుదలచేసిందని మంత్రి తుమ్మల వివరించారు.



రహదారుల అభివృద్ధిపై శుక్రవారం సచివాలయం నుంచి కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

ఖమ్మం జిల్లాకు కేంద్రం మంజూరుచేసిన రహదారులు, వంతెనల నిర్మాణ వివరాలు:

జిల్లా	వర్క్‌పేరు	నిడివి కి.మీ.	నిర్మాణ ఖర్చు రూ. లక్షల్లో	వంతెనల సంఖ్య	నిర్మాణ ఖర్చు (లక్షల్లో)	వంతెనలు, రోడ్లు కలిపి మొత్తం
ఖమ్మం	బీటీ రోడ్డు గుండాల- పస్రా	11.400	1134.61	2	585.00	1719.61
ఖమ్మం	బీటీ రోడ్డు వీరాపురం- గుండాల	28.300	2849.01	5	1170.31	4019.32
ఖమ్మం	బీటీ రోడ్డు బట్టుపల్లి- మమకన్ను	39.650	3456.52	1	919.90	4376.42
ఖమ్మం	బీటీ రోడ్డు పెద్దమిసిలేరు- బతిన్‌పల్లి	8.000	815.55	2	529.69	1345.24
ఖమ్మం	బీటీ రోడ్డు పీడబ్ల్యూడీరోడ్డు- రాచన్నగూడెం	15.500	1538.73	4	564.23	2102.96
ఖమ్మం	బీటీ రోడ్డు కొంరమ్- మాణిక్యారం	6.700	650.45	0	--	650.45
ఖమ్మం	బీటీ రోడ్డు టెక్కులపల్లి- గుండాల	26.000	2357.72	--	--	2357.72
	మొత్తం	**135.550**	**12802.59**	**14**	**3769.13**	**16571.72**
ఆదిలాబాద్ జిల్లాకు కేంద్రం మంజూరుచేసిన రహదారులు, వంతెనల నిర్మాణ వివరాలు:						
ఆదిలాబాద్	బీటీ రోడ్డు సిర్పూర్- మితిన్‌దాని	18.000	1815. 72	1	258.77	2074.49
ఆదిలాబాద్	బీటీ రోడ్డు పాపన్నపేట- మురలీగూడ	20.000	2604.09	--	--	2604.09
ఆదిలాబాద్	బీటీ రోడ్డు చిన్నరాసుపల్లి- వేమనపల్లి	20.000	2044.31	1	1421.34	3465.65
ఆదిలాబాద్	బీటీ రోడ్డు గుండాయ్‌పేట- కొర్శిని	19.650	2614.64	--	--	2614.64
ఆదిలాబాద్	బీటీ రోడ్డు సోమిని- కమాన్‌గాన్	13.000	1698.33	1	801.86	2500.19
ఆదిలాబాద్	బీటీ రోడ్డు కామాన్‌గాన్- వేమనపల్లి	24.000	2272.51	1	1773.09	4045.60
ఆదిలాబాద్	బీటీ రోడ్డు రాచర్ల- అర్జునగుట్ట	32.000	2802.24	--	--	2802.24
	మొత్తం	**146.650**	**15851.84**	**4**	**4255.06**	**20106.90**
వరంగల్ జిల్లాకు కేంద్రం మంజూరుచేసిన రహదారులు, వంతెనల నిర్మాణ వివరాలు:						
వరంగల్	బీటీ రోడ్డు పస్రా-గుండాల	27.170	2215.96	--	--	2215.96
వరంగల్	బీటీ రోడ్డు కొత్తగూడెం- దుబ్బగూడ	38.400	3704.95	--	--	3704.95
వరంగల్	బీటీ రోడ్డు ఎదిర- చంద్రిపట్ల	6.500	641.20	--	--	641.20
వరంగల్	బీటీ రోడ్డు తాడ్వాయి- బొయ్యారం	27.000	3400.13	--	--	3400.13
వరంగల్	బీటీ రోడ్డు మహదేవ్‌పూర్- కాటారం	30. 100	4330.16	--	--	4330.16
వరంగల్	బీటీ రోడ్డు ఏటూరునాగారం-తుపాకులగూడెం	40.000	3725.48	--	--	3725.48
	మొత్తం	**169.170**	**18017.88**	**--**	**--**	**18017.88**
మూడు జిల్లాల మొత్తం కలిపి		**451.370**	**46672.31**	**18**	**8024.19**	**54696.50**

రహదారులకు త్వరగా భూసేకరణ చేపట్టాలి

వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లతో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో రహదారి కనెక్టివిటీని పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్నకృషికి తగినట్టుగా.. రహదారుల నిర్మాణం కార్యక్రమంలో భాగస్వాములై అభివృద్ధికి చేయూతనివ్వాలని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం సచివాలయంలోని సీబ్లాక్ నుంచి 26 జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చొరవతో రాష్ట్రానికి ఎనిమిదివేల కోట్ల రూపాయల విలువైన జాతీయ రహదారులు సాధించుకున్నామని చెప్పారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల కింద రాష్ట్ర రహదారులను నిర్మించుకొంటున్నామని తెలిపారు. ఈ రహదారుల నిర్మాణానికి త్వరితగతిన భూసేకరణ చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో నిర్మించే రహదారులకు 4,168 హెక్టార్ల భూమి అవసరమన్నారు. ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన నూతన చట్టం ప్రకారం భూసేకరణ చేపట్టాలని చెప్పారు. సమావేశంలో రోడ్లు, భవనాలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సునీల్‌శర్మ, ఈఎన్సీలు గణపతిరెడ్డి, రవీందర్‌రావు, ఎన్‌హెచ్ఏఐ రీజినల్ అధికారి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

కల్తీలపై పారాహుషార్

తీరు మారకుంటే పీడీయాక్ట్ నమోదు చేస్తాం ■ మంత్రి లక్ష్మారెడ్డి హెచ్చరిక
ప్రజలతో మమేకమై విస్తృత ప్రచారం ■ పలు హోటళ్లు, బేకరీల్లో తనిఖీలు
సంచార వాహనం ద్వారా పరీక్షలు ■ ఆహార నాణ్యతపై పలు సూచనలు



శుక్రవై ౖ : హైదరూబాద్‌లో కల్తీ ఆహారాన్ని పరీక్షించే సంచార వాహనంతో సహా పర్యటించి, హోటళ్లు, బేకరీల్లో తనిఖీలు చేస్తున్న వైద్యారోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి

హైదరూబాద్/అంబర్‌పేట, నమస్తే తెలంగాణ: మీరు వాడుతున్న ఆహార పదార్థాలు నాణ్యమైనవేనా.. కల్తీ చేస్తున్నారా? ఇది ఏ కంపెనీ నూనె? ఎన్నిసార్లు వేడి చేస్తారు? ఈ నూనెతో ఏం వండుతున్నారు? మీ హోటల్ ఎందుకు ఇంత అధ్వానంగా ఉంది? మీ ఇంటిని కూడా ఇలాగే ఉంచుకుంటారా? ఇది.. హైదరాబాద్‌లోని వైఎంసీఏ చౌరస్తాలో ఒక హోటల్ యజమానితో చేసిన చర్చ!!

ఎక్కడినుంచి వచ్చారు? రోజూ టీ ఇక్కడే తాగుతారా? ఇక్కడ టీ పొడి, పాలు నాణ్యమైనవేనా? మంచి ఆహారం తీసుకోండి. ఆరోగ్యంగా జీవించండి. నన్ను గుర్తుపట్టారా? ఆహారపదార్థాల కల్తీని పరీక్షించి, కల్తీ నివారించడానికి వచ్చాను! ఇదీ ఓ టీ బడ్డీ దగ్గర వినియోగదారుడితో మాటామంతి!! ఈ చర్చలుచేసింది, మాటలు కలిపింది వేరెవరో కాదు.. స్వయానా రాష్ట్ర వైద్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి!! ఆహార పదార్థాల్లో కల్తీలపై ప్రజల్లో అవగాహన కల్గించేందుకు, కల్తీలకు పాల్పడుతున్న హోటళ్ల యజమానులను హెచ్చరించేందుకు ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. శుక్రవారం హైదరాబాద్ నగరంలో కల్తీ ఆహారాన్ని పరీక్షించే సంచార వాహనంతో సహా పర్యటించి, పలు హోటళ్లు, బేకరీల్లో తనిఖీలు చేయించారు. ఒక బేకరీ దగ్గర ఆగిన మంత్రి.. 'మీకు బేకరీ నిర్వహించడానికి పర్మిషన్ ఉందా? ఈ బ్రెడ్, బేకరీ పదార్థాలు మీరే తయారుచేస్తారా? ఎక్కడి నుంచి తెస్తారు? మిగిలితే ఏం చేస్తారు? పాచివి కూడా అమ్మేస్తున్నారా? ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్ ఉందా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. దీనికి యజమాని తడబడుతూ.. 'సార్.. ఈ మధ్యే ఈ దుకాణాన్ని తీసుకున్నాను' అనగానే మంత్రి స్పందిస్తూ ఇలాంటి వాటిని పరిశీలించాలని, కల్తీని నివారించాలని అధికారులకు సూచించారు. ఆ పక్కనే రోడ్డు మీద ఉన్న సోడాబండి వద్ద ఆగిన మంత్రి.. అక్కడ నాసిరకం నిమ్మకాయలు వాడుతుండటంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి అక్కడినుంచి కదిలేలోగా మొదటి హోటల్‌లో తీసుకున్న శాంపిల్స్ ఫలితాలు వచ్చాయి. అందులో కల్తీ జరిగినట్టు నిర్ధారణ కావడంతో 'ప్రస్తుతానికి వదిలేస్తున్నా.. మరోసారి ఇలాంటివి జరిగితే చర్యలు తీసుకుంటాం' అంటూ సదరు హోటల్ యజమానిని హెచ్చరించారు. అనంతరం నారాయణగూడలోని టిఫిన్ సెంటర్‌లోకి వెళ్లి.. పదార్థాలు వేయించే నూనెను పరిశీలించారు. అక్కడ సిద్ధంగా ఉన్న పిండి, పసుపు, కారం పొడులను ప్రయోగాత్మకంగా పరిశీలించారు. అందులో కల్తీ లేదని తేలింది. ఆ పక్కనే ఉన్న టీ స్టాల్‌కు చేరుకున్న మంత్రి అక్కడ టీ పొడిని పరీక్షించి.. కల్తీ జరిగిన విషయాన్ని గుర్తించారు.

కల్తీ నివారణకు కృషి చేద్దాం

కల్తీ ఆహార పదార్థాల నివారణకు సమైక్యంగా కృషి చేద్దామని మంత్రి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. హోటళ్లు, బేకరీల తనిఖీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆహార కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కల్తీని గుర్తించే పద్ధతులను తెలుసుకోవాలని, నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. ప్రజారోగ్యంతో ఎవరైనా ఆటలాడితే సహించేది లేదన్నారు. కల్తీ నివారణకు పటిష్టమైన చట్టాలు చేస్తున్నామని చెప్పారు. కల్తీపై ముందుగా ప్రజల్లో అవగాహన, చైతన్యం కల్పిస్తామన్నారు. హోటళ్లకు గ్రేడింగ్ ఇవ్వాలని యోచిస్తున్నామని మంత్రి వెల్లడించారు. మంత్రి వెంట ఐపీఎం డైరెక్టర్ శంకర్, ఆహార తనిఖీ అధికారులు, నిపుణులు పాల్గొన్నారు.





కీలు సమస్యలకు చిన్నగాటుతో శస్త్ర చికిత్స

భుజం, మోకాలు సమస్యలకు ఆర్థరోస్కోపి ద్వారా వాటిని కనిపెట్టడం మరియు పరిష్కరించడం జరుగుతుంది. పెన్సిల్ తరహాలో ఉండి ఒక చిన్న కెమెరా అమర్చబడిన ఆర్థరోస్కోప్‌తో కీలు అంతర్భాగం పూర్తిగా కనపడుతుంది. కాబట్టి లిగమెంట్ సమస్యలు, మెనిస్కస్ సమస్యలు,



మృదులాస్థి సమస్యలు, మోకాలి చిప్ప సమస్యలను కనిపెట్టి పరిష్కరించవచ్చు.

మోకాలిలో నొప్పిగాని, పట్టు లేకపోవడం కాని, మీ డాక్టరు గారు గమనించినట్లయితే, మీరు ఆర్థరోస్కోపి అవసరం అని గుర్తిస్తారు మోకాలి గాయాలలో చిరిగిన లిగమెంట్లు, చీలిన మెనిస్కస్, లూజ్ బాడీస్, మృదులాస్థి గాయం ఎముక గాయాలు, కీలు లోపల సైనోవియం అనే పొర వాయడం వంటివి చూస్తాం. భుజం గాయాలలో పెరి ఆర్థ్రయిటిస్, రోటేటర్ కఫ్ చీలడం, భుజం కీలు జారినప్పుడు జరిగే మృదులాస్థి గాయం (Bankart's/ hill sach'slesions) వంటివి చూస్తాం.

ACL, PCL వంటి గాయాల శస్త్ర చికిత్స ప్రత్యేకమైన స్యూచర్స్, బటన్స్ వాడడం జరుగుతుంది. భుజం గాయాలకు కూడా ప్రత్యేకమైన స్యూచర్ యాంకర్స్ వాడడం జరుగుతుంది. మృదులాస్థి గాయాలకు BMAC/PRP వంటి ఆధునిక పద్ధతులు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి.

లిగమెంట్ గాయాలకు మన శరీరంలో నుండి కండతీసి, చిరిగిన లిగమెంట్ స్థానంలో ప్రత్యేకమైన స్యూచర్స్‌తో పెట్టడం జరుగుతుంది. దీని వలన అతి తక్కువ నొప్పితో తొందరగా కోలుకోవడం జరుగుతుంది. దీని మూలంగా పేషెంటు హాస్పిటల్ నుండి త్వరగా డిశ్చార్జి కావచ్చు. ఆపరేషన్ తరువాత కీలును బలపరిచే వ్యాయామాలు మరియు ఫిజియోథెరపీ క్రమం తప్పకుండా చేసినట్లయితే, 3 నుండి 4 వారాలలోనే రోజువారి పనులు చేసుకోవడమే కాకుండా వాహనం నడపగలగడం కూడా చేయవచ్చు. ఇటువంటి లిగమెంట్ గాయాలను, మోకాలి నొప్పులన నిర్లక్ష్యం చేసినట్లయితే కీలు మృదులాస్థి అరగడం మరియు ఆర్థ్రయిటిస్ రావడం జరుగుతుంది. ఇటువంటప్పుడు మోకాలి చిప్ప మార్పిడి ఆపరేషన్ తప్పనిసరి అవుతుంది. కాబట్టి లిగమెంట్ పునర్నిర్మాణం (Reconstruction) వల్ల పైన చెప్పిన ప్రమాదం రాకుండా నివారించవచ్చు.

శ్రీకర హాస్పిటల్ 4 బ్రాంచిలలో అత్యంత ఆధునికమైన, నవీకరించబడిన సాంకేతికతతో కూడిన వైద్యం అందిస్తుంది. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ఉత్తమ ఆర్థోపెడిక్ హాస్పిటల్స్‌లలో ఒకటిగా నిలిచి, సమర్థవంతమైన వైద్యం ప్రజలకు అందిస్తుంది.



డా॥ కీర్తి పాలడుగు, MS (Ortho)
ట్రామా, జాయింట్ రిప్లేస్‌మెంట్ అండ్ ఆర్థోస్కోపి సర్జన్
ఫోన్: 91000 49797, 040-4747 0000

శ్రీకర హాస్పిటల్స్ నందు EHS సదుపాయం కలదు



కావేరి కేటాయింపుల్లో కర్ణాటక పైచేయి

సీడబ్ల్యూడీటీ అవార్డును సవరించిన సుప్రీంకోర్టు

కర్ణాటకకు 284.75.. తమిళనాడుకు 404.25 టీఎంసీలు

బెంగళూరు నగర తాగునీటి అవసరాలకు 4.75 టీఎంసీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: దశాబ్దాలుగా కొనసాగుతున్న కావేరీ నదీ జలాల వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. కావేరీ నదీ జలాల ట్రిబ్యునల్ (సీడబ్ల్యూడీటీ) కేటాయింపుల్లో స్వల్ప మార్పులు చేస్తూ కర్ణాటకకు 14.75 టీఎంసీలను పెంచుతూ చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం తీర్పు చెప్పింది. ఇంతకుముందు 2007లో తమిళనాడుకు 419 టీఎంసీలు, కర్ణాటకకు 270 టీఎంసీలు కేటాయిస్తూ సీడబ్ల్యూడీటీ నిర్ణయం తీసుకున్నది. దీన్ని సవరించిన ధర్మాసనం.. తమిళనాడు వాటా 404.25 టీఎంసీలకు తగ్గించి. కర్ణాటక వాటాను 284.75 టీఎంసీలకు పెంచింది. రాష్ట్ర రాజధాని బెంగళూరు ఐటీ నగరంగా అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకున్నదని, ఆ నగర తాగునీటి అవసరాలకు 4.75 టీఎంసీల నీరు కేటాయించినట్టు తెలిపింది. నీటి వాటా తగ్గింపునకు పరిహారంగా నది పరీవాహక ప్రాంతంలో తమిళనాడు భూగర్భ జలాల నుంచి 10 టీఎంసీల నీటిని వాడుకోవచ్చునన్నది. కేరళకు 30, పుదుచ్చేరికి ఏడు టీఎంసీల నీరు కేటాయిస్తూ సీడబ్ల్యూడీటీ జారీ చేసిన ఆదేశాలను ధర్మాసనం యథాతథంగా కొనసాగించింది. రెండు రాష్ట్రాల సరిహద్దుల్లోని బిళిగుండులు డ్యామ్ నుంచి తమిళనాడుకు తాజాగా కర్ణాటక 177.25 టీఎంసీల నీటిని విడుదల చేయాలని ఆదేశించింది. నదీ జలాల పంపిణీ విధి విధానాల రూపకల్పనకు కేంద్రానికి ఆరు వారాల గడువు విధించింది. ఈ తీర్పు 15 ఏండ్ల పాటు అమలులో ఉంటుందని వివరించింది. నదీ జలాలు జాతి ఆస్తి అని, రాష్ట్రాలు ప్రత్యేక హక్కు ప్రకటించుకోలేవని స్పష్టం చేసింది.

తమిళనాడులో నిరసనలు

నీటి కేటాయింపులు తగ్గడంపై తమిళనాడులో నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. తమకు సరైన వాటా దక్కే వరకు ప్రయత్నాలను కొనసాగిస్తామని అధికార ఏఐఏడీఎంకే పేర్కొన్నది. తీర్పుపై ప్రతిపక్ష నేత స్టాలిన్, సూపర్‌స్టార్ రజనీకాంత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విలక్షణ నటుడు కమల్‌హాసన్ రాష్ట్రాల మధ్య ఐక్యతకు పిలుపునిచ్చారు.



సుప్రీంకోర్టు తీర్పుకు నిరసనగా చెన్నైలో ప్రదర్శన నిర్వహిస్తున్న ఓ యువజన సంస్థ కార్యకర్తలు

అభ్యర్థులు ఆదాయవనరులు ప్రకటించాల్సిందే

■ భాగస్వామి, పిల్లల ఆదాయం కూడా వెల్లడించాలి: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఆదాయవనరులన్నీ తప్పనిసరిగా ప్రకటించాలని సుప్రీంకోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. అభ్యర్థి తన భాగస్వామి సహా పిల్లల సంపాదనను కూడా వెల్లడించాల్సిందేనని తెలిపింది. ప్రజాస్వామ్యాన్ని బతికించడం కోసం స్వచ్ఛమైన ఎన్నికల విధానాన్ని తీసుకురావడం అవశ్యమని సుప్రీంకోర్టు చెప్పింది. నామినేషన్ వేసే సమయంలోనే తమ ఆదాయవనరులు ఎక్కడి నుంచి వస్తున్నాయో అఫిడవిట్‌లో అభ్యర్థులు వేయాలని జస్టిస్ జే చలమేశ్వర్, జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. అభ్యర్థులు తమ ఆస్తులను వివరంగా చెప్పాలని, అలాగే ప్రభుత్వంతో తమకున్న వ్యాపారసంబంధాలను కూడా తెలుపాలని లోక్‌ప్రహరి అనే ఎన్జీవో, అసోసియేషన్ ఆఫ్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సంస్థలు దాఖలు చేసిన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు బెంచ్ విచారించింది. ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు, వారి భాగస్వామి సహా తనపై ఆధారపడినవారి ఆదాయవనరుల వివరాలను నమోదు చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు ఆదాయవనరుల్లో అమాంతం పెరిగే వ్యత్యాసాలను సమీక్షించాలని కోర్టు కేంద్రప్రభుత్వానికి సూచించింది.

ఎలక్ట్రానిక్ వాహనాలకు ప్రత్యేక విధానం లేదు

కేంద్రమంత్రి గడ్కరీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: ఎలక్ట్రానిక్ వాహనాలకు సంబంధించి ఎలాంటి ప్రత్యేక విధానాన్ని తీసుకురావడంలేదని, కేవలం కొన్ని నిబంధనలను రూపొందిస్తున్నామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఢిల్లీలో ఆయన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వాహనాలకు సంబంధించి ఇప్పటికిప్పుడు నూతన విధానం అవసరం లేదని చెప్పారు. ఈ వాహనాలకు నిబంధనలను, ప్రమాణాలను నీతిఆయోగ్ నిర్ణయిస్తుందని పేర్కొన్నారు.

నన్ను మీ స్నేహితుడిగా చూడండి

'పరీక్షా పే చర్చా'లో విద్యార్థులతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: 'ఈ రోజు నేను విద్యార్థిని. మీరే నా పరిశీలకులు. తర్వాత పది మార్కులకు మీరు నాకెన్ని వేస్తారో చూస్తాను. నన్ను ప్రధానమంత్రిగా చూడొద్దు. మీ స్నేహితుడిగా చూడండి' అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులనుద్దేశించి పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా పరీక్షల ఒత్తిడి నేపథ్యంలో ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత ప్రాధాన్యం గురించి ఆయన నొక్కివక్కాణించారు. పదో తరగతి, 12వ తరగతి బోర్డు పరీక్షల నేపథ్యంలో శుక్రవారం స్థానిక తాల్‌కటోరా స్టేడియంలో విద్యార్థులతో 'పరీక్షా పే చర్చా' కార్యక్రమం నిర్వహించారు. పరీక్షల ఒత్తిడి, తల్లిదండ్రుల నుంచి మానసిక ఒత్తిడి, పోటీని ఎలా ఎదుర్కోవాలి, యోగ తదితర అంశాలపై ప్రధానమంత్రి కార్యాలయం దేశవ్యాప్తంగా విద్యార్థుల నుంచి వేలాది ప్రశ్నలను అందుకున్నది. దీంతోపాటు రాతపూర్వకంగా విద్యార్థులు పంపిన సందేశాలు, ప్రశ్నలకు ప్రధాని మోదీ స్పందించారు. పరీక్షలకు సిద్ధమయ్యాక ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి అని విద్యార్థులు ప్రశ్నలు అడిగారు. దీనికి 'మనమంతా నిజాయితీగా పరీక్షలకు సిద్ధమయ్యాం. కానీ మనకు నమ్మకం లేదు. చివరి నిమిషంలో అన్ని విషయాలు మరిచిపోతుంటాం. మనం సవాల్‌గా తీసుకొని కష్టపడి పనిచేస్తేనే నమ్మకం వస్తుంది. మనల్ని మరింత ఉత్తమంగా తీర్చిదిద్దుకునే అంశాల గురించే ఆలోచించాలి' అని మోదీ సమాధానమిచ్చారు.



పరీక్షా పే చర్చలో మాట్లాడుతున్న మోదీ

ఊహించని ప్రశ్నకు సమాధానం చెప్పని మోదీ

'మీరు వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికలు అనే బోర్డ్ ఎగ్జామ్స్ గురించి ఎలా సిద్ధమవుతున్నారు' అని ఓ విద్యార్థి మోదీని ప్రశ్నించారు. దీనికి ఆయన వెంటనే సమాధానం చెప్పలేకపోయారు. 'నేను మీ టీచర్‌ను అయి ఉంటే.. తప్పకుండా జర్నలిజం వైపు వెళ్లాలని సూచించేవాడిని. ఎందుకంటే నీవు అడిగిన ఇలాంటి మెలిపెట్టే ప్రశ్నలను.. జర్నలిస్టులు అడుగుతారు' అని నవ్వుతూ సమాధానం చెప్పారు.

పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

సుస్థిర అభివృద్ధి సదస్సులో ప్రధాని

పర్యావరణ పరిరక్షణ కోసం భారత్ కట్టుబడి ఉన్నదని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. కానీ మిగతా దేశాలు కూడా వాటి హామీల అమలుకు కట్టుబడి ఉండాలని అన్నారు. భూగోళాన్ని కాపాడుకునేందుకు పారిస్‌లో 2015లో జరిగిన కాప్ – 21 సదస్సులో ప్రపంచ దేశాలన్నీ ఉమ్మడి వైఖరి తీసుకున్నాయని చెప్పారు. శుక్రవారం ఆయన ప్రపంచ సుస్థిర అభివృద్ధి సదస్సులో మాట్లాడుతూ 'మార్పు తేవడానికి కట్టుబడి ఉన్న ప్రపంచంతో మనం పని చేద్దాం. భారత్ ప్రగతినే నమ్ముతుంది. కానీ పర్యావరణ పరిరక్షణ కోసం కూడా కట్టుబడి ఉన్నది' అన్నారు. 2030 నాటికి భారత్ నిర్దేశిత కాలుష్య కారకాల నియంత్రణకు నిబద్ధతతో పని చేస్తుందన్నారు.



ఐఫోన్లను స్తంభింపచేస్తున్న జ్ఞా

త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం: యాపిల్

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఓ తెలుగు అక్షరం ఐఫోన్ వినియోగదారులను ఇక్కట్లకు గురిచేస్తున్నది. ఐఓఎస్ 11.2.5 వెర్షన్‌లో పనిచేస్తున్న ఐఫోన్లు ఆ అక్షరం కారణంగా సాంకేతిక సమస్య ఏర్పడి పనిచేయకుండా పోతున్నాయి. ఐఫోన్ వినియోగదారులు ఐ మెసేజ్ యాప్‌లో సందేశాలు, పోస్టులు పెట్టేటప్పుడు 'జ్ఞా' అనే అక్షరాన్ని వాడుతున్నప్పుడు, లేదా ఆ అక్షరం ఉన్న సందేశాలు తమ ఫోన్లకు వచ్చినప్పుడు ఫోన్ వెంటనే పనిచేయకుండా ఆగిపోతున్నది. ఐఫోన్ వినియోగదారులు ఫేస్‌బుక్, లేదా వాట్సాప్ చర్చల్లో 'జ్ఞా' అనే అక్షరాన్ని వాడినా.. ఇతరులు ఎవరైనా పెట్టిన పోస్టులో జ్ఞా అనే అక్షరం ఉన్నా.. వెంటనే ఫోన్ పనిచేయటం లేదు. ఐఫోన్లు, మ్యాక్ బుక్స్, యాపిల్‌వాచ్‌లపై కూడా ఈ ప్రభావం పడింది. దీనిపై ఐఫోన్ సంస్థ స్పందించింది. ఒక భారతీయ భాష ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్లతో పాటు మిగతా ఉత్పత్తులను క్రాష్ చేస్తున్నదని గుర్తించింది. త్వరలోనే సమస్యను పరిష్కరించి ఈ అక్షరాన్ని తిరిగి వాడుకలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని యాపిల్ సంస్థ పేర్కొన్నది.

లాప్‌టాప్‌ల ఊసే లేని యూపీ బడ్జెట్

నాణ్యమైన విద్యాబోధన అందిస్తామన్న సీఎం యోగి ఆదిత్యనాథ్

లక్నో, ఫిబ్రవరి 16: కళాశాల విద్యార్థులకు డేటా ప్యాకేజీతో ఉచిత లాప్‌టాప్‌లు పంపిణీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో సీఎం యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలోని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విఫలమైంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనల్లో ఉచిత లాప్‌టాప్‌ల పంపిణీ ఊసే లేదు. ఉచిత లాప్‌టాప్‌లు పంపిణీ చేయడానికి బదులు సిలబస్‌లో మార్పులు తీసుకొచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెస్తామని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీజేపీ ప్రకటించిన 'సంకల్ప్ పత్రం (ఎన్నికల ప్రణాళిక)'లో కళాశాల విద్యార్థులందరికీ ఉచితంగా లాప్‌టాప్‌లు పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడం గమనార్హం. ఇదిలా ఉంటే 2018 – 19 ఆర్థిక సంవత్సరానికి యోగి సర్కార్ బడ్జెట్ కేటాయింపులు నిరాశ కలిగించాయని ఎస్పీ అధికార ప్రతినిధి రాజేంద్ర చౌదరి అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వం అంకెలతో గారడీ చేస్తున్నదన్నారు.

30 లక్షల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు

■ ఎన్నికల ముందు సంక్షేమ బడ్జెట్ ప్రవేశపెట్టిన కర్ణాటక సీఎం సిద్ధరామయ్య

బెంగళూరు, ఫిబ్రవరి 16: రెండు బర్నర్ల స్టౌ, రెండు సిలిండర్లతో 30 లక్షల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. 'ప్రధానమంత్రి ఉజ్వల పథకం'కు పోటీగా 'ముఖ్యమంత్రి అనిల భాగ్య యోజన'ను తీసుకువస్తున్నట్లు సిద్ధరామయ్య తెలిపారు. త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కర్నాటక సీఎం సిద్ధరామయ్య తన వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఆరో వేతన కమిషన్ సిఫారసులను అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అదేవిధంగా కేంద్రం తీసుకొచ్చిన అందరికీ ఆరోగ్యం పథకానికి ధీటుగా 'ఆరోగ్య కర్ణాటక యోజన' పథకాన్ని తీసుకువచ్చారు. ఇందుకోసం బడ్జెట్ మొత్తంలో సింహభాగం రూ.6,645 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు. బీడు భూమి వ్యవసాయ దారుల కష్టాలను తగ్గించేందుకు 'కరైత బేలకు' పథకం కింద హెక్టార్‌కు రూ.5 వేల నుంచి రూ.10 వేల పెట్టుబడి నేరుగా రైతులకు అందిస్తామన్నారు. అమ్మాయిల విద్యను ప్రోత్సహించేందుకు పదవ తరగతి నుంచి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందిస్తామని సీఎం తెలిపారు. కాగా గ్యాస్ కనెక్షన్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రాతిపదికను వెల్లడించలేదు.

ఇద్దరు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

కొత్తగూడెం క్రైం/భద్రాచలం,నమస్తేతెలంగాణ: ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు.సుక్మా జిల్లా టోకన్‌పల్లి అడవుల్లో శుక్రవారం కూంబింగ్ నిర్వహిస్తున్న ఎస్‌టీఎఫ్ బలగాలకు తారసపడ్డ మావోయిస్టులు కాల్పులు జరిపారు. జవాన్లు జరిపిన ఎదురుకాల్పుల్లో నాగారం ఎలోసీ మెంబర్ మహిళా మావోయిస్టు సన్నీ అలియాస్ కుంజం లక్మా, మరో మావోయిస్టు నంద గరండం జన మిలీషియా దళసభ్యులని పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనపై బస్తర్ రేంజ్ డీఐజీ సుందర్‌రాజన్ మాట్లాడుతూ లక్మా తలపై రూ.లక్ష రివార్డు ఉందని, సంఘటన స్థలంలో కిట్‌బ్యాగులు, రెండు తుపాకీలు, ఔషధాలు, యూనీఫాంలు, సాహిత్యం లభించిందన్నారు.

నాగ్‌పూర్‌లో రోడ్డు ప్రమాదం.. ఐదుగురు విద్యార్థులు మృతి

నాగ్‌పూర్: ట్రక్కును కారు ఢీకొట్టిన ఘటనలో ఐదుగురు కాలేజీ విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. మరో ముగ్గురు తీవ్రగాయాలకు గురయ్యారు. చనిపోయిన వారిలో నాగ్‌పూర్ క్రైం బ్రాంచ్ డీసీపీ రాజేంద్ర నికమ్ కుమార్తె నిషా నికమ్ కూడా ఉన్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు నగర శివారులోని అమరావతి రోడ్డులో ఎదురుగా వస్తున్న ట్రక్కును ఎస్‌యూవీ కారు ఢీకొట్టింది. మృతులంతా స్థానిక హిస్‌లాప్ కాలేజీ విద్యార్థులే. వేగంగా వెళుతున్న కారును అదుపుచేయలేక రోడ్డు డివైడర్‌ను తర్వాత ట్రక్కును ఢీకొట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

స్వాప్నికుల ఆశలపై నీళ్లు!

ట్రంప్ ఇమ్మిగ్రేషన్ బిల్లును తిరస్కరించిన అమెరికా ఎగువసభ

గందరగోళంలో 18 లక్షల మంది భవిష్యత్తు

వాషింగ్టన్: అమెరికా వలస విధానాల్లో సవరణలు ప్రతిపాదిస్తూ ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నూతనంగా తెచ్చిన ఇమ్మిగ్రేషన్ బిల్లును ఎగువసభ తిరస్కరించింది. దీంతో అమెరికాలో నివసిస్తున్న దాదాపు 18 లక్షల మంది స్వాప్నికుల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది. సెనేట్‌లో బిల్లు ఆమోదానికి 60 ఓట్లకు బదులు 39 ఓట్లు మాత్రమే పడ్డాయి. గ్రీన్‌కార్డుల జారీలో దేశాలకు కోటా విధించాలన్న ట్రంప్ ప్రతిపాదననూ సెనేట్ తోసిపుచ్చింది. అమెరికా, మెక్సికో మధ్య గోడ నిర్మాణానికి రూ.1.6 లక్షల కోట్లు (25 బిలియన్ డాలర్లు) కేటాయించాలన్న ప్రతిపాదనకు సైతం అడ్డు చెప్పింది. స్వాప్నికులకు దశలవారీగా అమెరికా పౌరసత్వం ఇచ్చేందుకు ఒబామా ప్రభుత్వం 'డెఫర్డ్ యాక్షన్ ఫర్ చైల్డ్‌హుడ్ అరైవల్స్' (డీఏసీఏ) పథకాన్ని తెచ్చింది. ట్రంప్ గత సెప్టెంబర్‌లో ఈ పథకాన్ని ఎత్తివేశారు. దీంతో ఆరు నెలల్లోగా పరిష్కారం చూపాలని ప్రజాప్రతినిధుల సభ(కాంగ్రెస్)కు సూచించింది. లేకుంటే మార్చి 5వ తేదీ నుంచి డ్రీమర్స్ అందరూ దేశబహిష్కరణకు గురవుతారు. దీంతో ఇరుపక్షాలు పలు దఫాలు జరిపిన చర్చల్లో అమెరికాలోని 18 లక్షల మంది డ్రీమర్లకు పౌరసత్వం ఇచ్చేందుకు ట్రంప్ ప్రభుత్వం ఒప్పుకోగా.. అమెరికా, మెక్సికో మధ్య గోడ నిర్మాణానికి ప్రతిపక్షం ఒప్పుకున్నది. పరస్పర ఒప్పందంతో బిల్లును రూపొందించి ఎగువ సభలో ప్రవేశపెట్టినా తిరస్కరణకు గురయ్యాయి.

రైలు బోగీలకు రిజర్వేషన్ చార్ట్‌లు అతికించరు



న్యూఢిల్లీ: ఇక రైలు బోగీలకు రిజర్వేషన్ చార్ట్‌లు ఉండవు. ప్రయాణికుడు తాను రిజర్వేషన్ చేసుకున్న సీటు ఎక్కడుందో తెలుసుకోవడానికి స్టేషన్‌లోని ఎలక్ట్రానిక్ డిజిటల్ డిస్‌ప్లేలో చూడాలి. పైలట్ ప్రాజెక్టు కింద వచ్చే నెల ఒకటో తేదీ నుంచి అన్ని జోన్లలో ఈ విధానాన్ని అమలు చేయాలని రైల్వేశాఖ అధికారులను ఆదేశించింది. స్టేషన్లలో ఇప్పటికే ఎలక్ట్రానిక్ డిజిటల్ డిస్‌ప్లేలు ఉన్నందునరిజర్వేషన్ చార్ట్‌లను అతికించాల్సిన అవసరం లేదన్నది. అంతేగాక పేపర్ వినియోగాన్ని తగ్గించడంతోపాటు ఆర్థిక క్రమశిక్షణను పాటించడానికి ఈ నూతన విధానం ఉపయోగపడుతుందన్నది. ఏ1, ఏ, బీ క్యాటగిరీ రైల్వేస్టేషన్లలోని అన్ని రైళ్లకు ఈ నూతన విధానాన్ని వర్తింపజేయాలని కోరింది. ఇప్పటికే ఈ విధానాన్ని బెంగళూరు డివిజన్ పాటిస్తున్నదని గుర్తుచేసింది.

జమ్ముకశ్మీర్‌లో తప్పించుకున్న ఉగ్రవాదులు

ఆపరేషన్‌ను నిలిపివేసిన భద్రతా దళాలు

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా పఠాన్ పట్టణంలో ఉగ్రవాదుల కోసం చేపట్టిన ఆపరేషన్‌ను భద్రతాదళాలు నిలిపివేశాయి. శుక్రవారం తెల్లవారుజామున కాల్పులు జరుపుతూ కొందరు ఉగ్రవాదులు చీకట్లో తప్పించుకొన్నారు. పఠాన్‌లోని తంత్రాయ్‌పొర ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్టు సమాచారం రావడంతో భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టినట్టు పోలీస్ అధికారి తెలిపారు. ఈ క్రమంలో అక్కడి ప్రజలను ఖాళీ చేస్తుండగా విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ ఉగ్రవాదులు చీకట్లో తప్పించుకున్నారని చెప్పారు. ఉగ్రవాదుల కాల్పుల్లో ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడించారు.

ఐదుగురు భారత సైనికులను కాల్చివేశాం

వీడియో విడుదల చేసిన పాక్ ■ అది నిరాధారమన్న భారత్

ఇస్లామాబాద్: సరిహద్దులోని నియంత్రణ రేఖ(ఎల్‌వోసీ) వెంట ఉన్న తట్టాపాని సెక్టార్ ఆర్మీ పోస్టును పేల్చేశామని, ఐదుగురు భారత సైనికులను కాల్చివేశామని పాకిస్థాన్ తెలిపింది. ఇందుకు సంబంధించిన వీడియోను పాక్ సైనిక అధికార ప్రతినిధి మేజర్ జనరల్ ఆసిఫ్ గఫూర్ గురువారం అర్ధరాత్రి విడుదల చేశారు. ఎలాంటి ఆధారాలు లేని వీడియోను పాక్ విడుదల చేసిందని, ఇది తప్పుడు వీడియో అని భారత సైనికాధికారులుతెలిపారు.

'ఐఎన్‌ఎక్స్' కేసులో కొనసాగుతున్న ఈడీ దాడులు

చెన్నైలోని కార్తీ చిదంబరం సన్నిహితుల ఇండ్లలో సోదాలు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత పీ చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరం సన్నిహితుల ఇండ్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాజాగా శుక్రవారం దాడులు నిర్వహించింది. ఐఎన్‌ఎక్స్ వార్తా సంస్థకు కేటాయింపుల్లో అవకతవకలపై నమోదైన హవాలా కేసులో భాగంగా ఈ సోదాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. చెన్నైలోని కార్తీతో సంబంధాలున్న పలువురు మిత్రుల ఇండ్లలో మనీ ల్యాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) ఆధారంగా దాడులు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గతేడాది మేలో కార్తీతోపాటు ఐఎన్‌ఎక్స్ డైరెక్టర్లు పీటర్, ఇంద్రాణీ ముఖర్జియాపై ఈడీ నమోదు చేసింది. సీబీఐ గతంలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈ కేసును నమోదు చేసింది.

కార్తీ చిదంబరం సీఏ అరెస్టు

ఐఎన్‌ఎక్స్ మీడియా మనీల్యాండరింగ్ కేసులో కేంద్ర మాజీ మంత్రి చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరానికి చెందిన చార్టెడ్ అకౌంటెంట్ ఎస్ భాస్కరరమన్‌ను ఓ హోటల్‌లో నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం అరెస్టుచేసింది. ఆయనను ఢిల్లీ ప్రత్యేక కోర్టు జడ్జి సునీల్ రాణా ఎదుట ఈడీ ప్రవేశపెట్టింది. కేసు దర్యాప్తు కోసం ఐదు రోజుల కస్టోడియల్ రిమాండ్ కోరగా, న్యాయమూర్తి ఆ మేరకు ఆదేశాలు జారీచేశారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూ సేకరణ) శాఖ, మెదక్ జిల్లా
ఫారం–సి
రూల్ 6/12, జి.ఓ.యం.యస్.నెం.120 రెవెన్యూ (జె.ఎ & యల్.ఎ) డిపార్ట్‌మెంట్ తేది:30-06-2017
నోటిఫికేషన్

కలెక్టర్ ఫైల్ నం.జి1/41/2017 తేది: 16-02-2018
రెవెన్యూ డివిజనల్ అధికారి/సేకరణ అధికారి, ఫైల్ నం.బి/739/2017 తేది:16-02-2018
Gezette No. తేది: 16-02-2018

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, మెదక్ గారు దిగువ నిర్దిష్ట పరచిన మెదక్ జిల్లాలోని తూప్రాన్ మండలములోని ఘనపూర్ గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం ఎ.25.12 3/4 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా బ్రాడు గేజు రైల్వే లైన్ మనోహరాబాద్ మరియు కొత్తపల్లి స్టేషనుల మధ్య నిర్మాణం కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించనైనది.
కావున మెదక్ జిల్లా తూప్రాన్ మండలములోని ఘనపూర్ గ్రామములో భూ సేకరణకాగా మిగిలిన భూమి సుమారు విస్తీర్ణం ఎ.3.16 గుంటలు గల భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ జారి చేయనైనది.
జిల్లా: మెదక్ మండలము:తూప్రాన్ గ్రామము:ఘనపూర్
షెడ్యూల్
గ్రామము: ఘనపూర్ మండలము:తూప్రాన్ జిల్లా:మెదక్

వరుస సంఖ్య	సర్వే నెం.	[illegible]	[illegible]	భూ సేకరణ చేయు విస్తీర్ణం	భూమి పట్టాదారు/ అనుభవదారు/ ఆసక్తిదారు పేరు/ తండ్రిపేరు మరియు చిరునామా	సరిహద్దులు (సర్వే నెంబర్) తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	చెట్లు రకం	సంఖ్య	నిర్మాణములు రకం	[illegible]
1	2	3	4	5	6	7	8	9	10	11		12	
1	395	పట్టా	ఖుష్కి	1.03	ఐ. సురేందర్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి (ప్రతినిధి: విజయ లక్ష్మి స్టోన్ మెటల్)	393	396	394	393	–	–	–	–
1	396	పట్టా	ఖుష్కి	0.30	ఆర్.రామరాజు తండ్రి వెంకట రామరాజు	393	397	396	396	–	–	–	–
2	396	పట్టా	ఖుష్కి	0.30	ఆర్. జాన్సి రాణి భర్త శ్రీరామరాజు	393	397	396	396	–	–	–	–
3	396	పట్టా	ఖుష్కి	0.29	మంథని చక్ర పాణి తండ్రి ప్రసాదరాజు	393	397	396	396	–	–	–	–
	మొత్తము పట్టా భూమి			3.16									

ఇట్టి ప్రకటన భూ సేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్దమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టము నం. 21/2017) ద్వారా సవరించబడిన భూ సేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్దమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) (కేంద్ర చట్టము నెం. 30/2013) ప్రకారం సంబంధం కలిగిన వ్యక్తులు అందరికి తెలియజేయుటకు గాను ఈ నోటిఫికేషన్ జారీచేయనైనది.
భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, మెదక్ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, తూప్రాన్ వారి కార్యాలయములో ఉంచనైనది. సంబందిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ మెదక్ గారు, రెవిన్యూ డివిజనల్ అధికారి, తూప్రాన్ గారిని మరియు వారి సిబ్బంది ఇట్టి సేకరణకు సంబందించిన సెక్షన్–12 ప్రకారం పైప తెలిపిన భూములలో యేదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూ కమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా స్వరూపం తెలుపు బోర్ వెయ్యటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.
సెక్షన్ 11(4) ప్రకారం భూ సేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, మెదక్ గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి కొనుగోలు/అమ్మకాలు/తాకట్లకు సంబంధించిన చర్యలు చేపట్టరాదు.
సెక్షన్ (15) ప్రకారం, ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపించిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూసేకరణపై అభ్యంతరములు ఉన్నచో అట్టి వ్యక్తులు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో జిల్లా కలెక్టర్/భూ సేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.
సం/– తహసీల్దారు తూప్రాన్ మండలము | సం/– రెవెన్యూ డివిజనల్ అధికారి తూప్రాన్ డివిజన్ | సం/–జాయింట్ కలెక్టర్ మెదక్ జిల్లా | జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూ సేకరణ) శాఖ, మెదక్ జిల్లా
ఫారం–సి
(రూల్ 6/12, జి.ఓ.యం.యస్.నెం.120 రెవెన్యూ (జె.ఎ & యల్.ఎ) డిపార్ట్‌మెంట్ తేది:30-06-2017)
నోటిఫికేషన్

కలెక్టర్, మెదక్ ఫైల్ నం.జి1/41/2017 తేది:16-02-2018
రెవెన్యూ డివిజనల్ అధికారి/భూ సేకరణ అధికారి, ఫైల్ నం.సి/33/2017 తేది:16-02-2018
Gazette No. తేది:16-02-2018

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, మెదక్ గారు దిగువ నిర్దిష్ట పరచిన మెదక్ జిల్లాలోని మనోహరాబాద్ మండలములోని రామయపల్లి గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణం ఎ. 20.28 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా బ్రాడు గేజు రైల్వే లైన్ మనోహరాబాద్ నుండి కొత్తపల్లి స్టేషనుల మధ్య నిర్మాణం కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించనైనది.
కావున మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలములోని రామయపల్లి గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం ఎ. 14.08 1/2 గుంటలు గల భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ జారి చేయనైనది.
జిల్లా: మెదక్ మండలము:మనోహరాబాద్ గ్రామము: రామాయపల్లి
షెడ్యూల్
గ్రామము: రామయపల్లి మండలము:మనోహరాబాద్ జిల్లా:మెదక్

వరుస సంఖ్య	సర్వే నెం.	[illegible]	[illegible]	భూ సేకరణ చేయు విస్తీర్ణం	భూమి పట్టాదారు/ అనుభవదారు/ ఆసక్తిదారు పేరు/ తండ్రిపేరు మరియు చిరునామా	సరిహద్దులు (సర్వే నెంబర్లు) తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	చెట్లు రకం	సంఖ్య	నిర్మాణములు రకం	[illegible]
1	2	3	4	5	6	7	8	9	10	11		12	
1	27	పట్టా	ఖుష్కి	0.09	వి. విట్టల్ రెడ్డి తండ్రి రాజి రెడ్డి	107	30	31	31				
2	30	పట్టా	ఖుష్కి	0.20	గంగుమల్ల విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	31	30	34	34			బోరు మరియు పైపులైన్	
3	31	పట్టా	ఖుష్కి	0.31	వి. విట్టల్ రెడ్డి తండ్రి రాజి రెడ్డి	42	31	33	33				
4	32	పట్టా	ఖుష్కి	0.34	గంగుమల్ల విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	34	27	13	107				
5	33	పట్టా	ఖుష్కి	0.06	వి. విట్టల్ రెడ్డి తండ్రి రాజి రెడ్డి	32	31	32	30			బోరు	
6	34	పట్టా	ఖుష్కి	0.18	జక్కుల కేశవులు తండ్రి లచయ్య	42	33	34	34			పైపులైన్	
7	34	పట్టా	ఖుష్కి	0.18	పొన్నాల శ్రీప్రియ భర్త వెంకట రావు	42	33	34	34				
8	34	పట్టా	ఖుష్కి	0.07	జక్కుల అనసూయ భర్త సత్యనారాయణ	42	33	34	34				
9	43	పట్టా	ఖుష్కి	2.00	కాటిపల్లి మనోహర్ రెడ్డి తండ్రి గంగి రెడ్డి	54	42	42	45				
10	43	పట్టా	ఖుష్కి	0.31	యల్లా సంజీవ రెడ్డి తండ్రి చిన్న రెడ్డి	54	42	42	45				
11	44	పట్టా	ఖుష్కి	0.01 1/2	జక్కుల సత్యనారాయణ తండ్రి పోచయ్య	54	42	42	45				
12	44	పట్టా	ఖుష్కి	0.01 1/2	జక్కుల నర్సింలు తండ్రి నారాయణ	54	42	42	45				
13	113	పట్టా	తరి	0.06	వి. విట్టల్ రెడ్డి తండ్రి రాజి రెడ్డి	32	118	32	33			బోర్ వెల్	
14	114	పట్టా	తరి	0.01	వి. రాజి రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి	107	113	118	33				
15	115	పట్టా	తరి	0.17	గంగుమల్ల సిద్దలక్ష్మి భర్త ప్రతాప్ రెడ్డి	33	121	118	118				
16	116	పట్టా	తరి	0.32	గంగుమల్ల విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	113	115	120	114			బోరు	
17	120	పట్టా	తరి	0.07	గంగుమల్ల విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	113	115	120	114				
18	107	పట్టా	తరి	0.06	జక్కుల ఆంజనేయులు తండ్రి శంకరయ్య	107	115	120	114			బోరు వెల్	
19	107	పట్టా	తరి	0.01	మొగుళ్ళ సాయిలు తండి నర్సయ్య	107	115	120	114				
20	125	పట్టా	తరి	0.19 1/2	బి. నీరజాక్షి భర్త రవీందర్ రెడ్డి	121	127	131	126			రూం, పంపు	
21	125	పట్టా	తరి	0.19 1/2	బి. శశాంక్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి	121	127	131	126				
22	126/అ	పట్టా	తరి	1.17	ఖుర్షీద్ షాపూర్ చెన్నై భర్త చెన్నై షాపూర్	131	125	126	127	మామిడి చెట్లు	106	బోరు, రూమ్	
23	126/ఆ/1	పట్టా	తరి	0.11	గడ్డం అనిత భర్త శ్రీనివాస్ రెడ్డి	131	125	126	127				
24	126/ఈ/1	పట్టా	తరి	0.11	గడ్డం అనిత భర్త శ్రీనివాస్ రెడ్డి	131	125	126	127				
25	127/అ	పట్టా	తరి	0.30	కంకుల జగ్గారెడ్డి తండ్రి నాగిరెడ్డి	125	128	125	127			బోరు	
26	130	పట్టా	తరి	0.00 1/2	ఖుర్షీద్ షాపూర్ చెన్నై భర్త చెన్నై షాపూర్	131	126	126	127				
27	121	ప్రభుత్వం	ఖుష్కి	1.26	పెదకుంట శిఖం	124	99	127	125				
28	125	ప్రభుత్వం	ఖుష్కి	0.06	NHAI	125	127	181	127				
29	126	ప్రభుత్వం	ఖుష్కి	0.08	NHAI	131	127	132	125				
30				0.06	రోడ్డు	131	127	132	125				
31	130	ప్రభుత్వం	ఖుష్కి	0.05 1/2	NHAI	131	127	126	126				
32	131	ప్రభుత్వం	ఖుష్కి	0.01 1/2	NHAI	121	127	181	124				
	మొత్తం పట్టా			11.35 1/2									
	NHAI			0.21									
	SHIKAM			1.26									
	Road			0.06									
	Total			14.08 1/2									

ఇట్టి ప్రకటన భూ సేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్దమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టము నం. 21/2017) ద్వారా సవరించబడిన భూ సేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్దమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) (కేంద్ర చట్టము నెం. 30/2013) ప్రకారం సంబంధం కలిగిన వ్యక్తులు అందరికి తెలియజేయుటకు గాను ఈ నోటిఫికేషన్ జారీచేయనైనది.
భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, మెదక్ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, తూప్రాన్ వారి కార్యాలయములో ఉంచనైనది. సంబందిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ మెదక్ గారు, రెవిన్యూ డివిజనల్ అధికారి, తూప్రాన్ గారిని మరియు వారి సిబ్బంది ఇట్టి సేకరణకు సంబందించిన సెక్షన్–12 ప్రకారం పైప తెలిపిన భూములలో యేదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూ కమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా స్వరూపం తెలుపు బోర్ వెయ్యటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.
సెక్షన్ 11(4) ప్రకారం భూ సేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, మెదక్ గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి కొనుగోలు/అమ్మకాలు/తాకట్లకు సంబంధించిన చర్యలు చేపట్టరాదు.
సెక్షన్ (15) ప్రకారం, ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపించిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూసేకరణపై అభ్యంతరములు ఉన్నచో అట్టి వ్యక్తులు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో జిల్లా కలెక్టర్/భూ సేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.
సం/– తహసీల్దారు మనోహరాబాద్ మండలము | సం/– రెవెన్యూ డివిజనల్ అధికారి తూప్రాన్ డివిజన్ | సం/–జాయింట్ కలెక్టర్ మెదక్ జిల్లా | జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూ సేకరణ) శాఖ, మెదక్ జిల్లా
ఫారం–సి
(రూల్ 6/12, జి.ఓ.యం.యస్.నెం.120 రెవెన్యూ (జె.ఎ & యల్.ఎ) డిపార్ట్‌మెంట్ తేది:30-06-2017)
నోటిఫికేషన్

కలెక్టర్ ఫైల్ నం.జి1/41/2017 తేది: 16-02-2018
రెవెన్యూ డివిజనల్ అధికారి/భూసేకరణ అధికారి, ఫైల్ నం.సి/640/2017 తేది:16-02-2018
Gazette No. తేది: 16-02-2018

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, మెదక్ గారు దిగువ నిర్దిష్ట పరచిన మెదక్ జిల్లాలోని తూప్రాన్ మండలములోని నర్సంపల్లి గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం ఎ.56.18 1/2 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా బ్రాడు గేజు రైల్వే లైన్ మనోహరాబాద్ మరియు కొత్తపల్లి స్టేషనుల మధ్య నిర్మాణం కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించనైనది.
కావున మెదక్ జిల్లా తూప్రాన్ మండలములోని నర్సంపల్లి గ్రామములో భూ సేకరణ కాగా మిగిలిన భూమి సుమారు విస్తీర్ణం ఎ. 15.33 గుంటలు గల భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ జారి చేయనైనది.
జిల్లా: మెదక్ మండలము:తూప్రాన్ గ్రామము: నర్సంపల్లి
షెడ్యూల్
గ్రామము: నర్సంపల్లి మండలము:తూప్రాన్ జిల్లా:మెదక్

వరుస సంఖ్య	సర్వే నెం.	[illegible]	[illegible]	భూ సేకరణ చేయు విస్తీర్ణం	భూమి పట్టాదారు/ అనుభవదారు/ ఆసక్తిదారు పేరు/ తండ్రిపేరు మరియు చిరునామా	సరిహద్దులు (సర్వే నెంబర్లు) తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	చెట్లు రకం	సంఖ్య	నిర్మాణములు రకం	[illegible]
1	2	3	4	5	6	7	8	9	10	11		12	
1	11	పట్టా	ఖుష్కి	1.28	చింతల రామచంద్రయ్య తండ్రి సత్యనారాయణ బి. యాదయ్య తండ్రి వెంకటస్వామి	మల్కాపూర్ రోడ్డు	252	16	256	–	–	–	–
2	15	పట్టా	ఖుష్కి	1.03	జింక చంద్రయ్య తండ్రి శంకరయ్య జింక యాదగిరి తండ్రి శంకరయ్య బి. యాదయ్య తండ్రి వెంకటస్వామి	18	14	51	16	–	–	–	–
3	16	పట్టా	ఖుష్కి	1.21	జింక చందయ్య తండ్రి శంకరయ్య జింక యాదగిరి తండ్రి శంకరయ్య బి. యాదయ్య తండ్రి వెంకట స్వామి	16	13	11	13	నీలగిరి చెట్లు	4	పైపులైన్ డ్రిప్ & కొట్టము	1, 2& 1
4	16	పట్టా	ఖుష్కి	1.27 1/2	బోయిని చంద్రయ్య తండ్రి పెద్ద బాలయ్య బి. యాదయ్య తండ్రి వెంకటస్వామి	16	13	11	13	బత్తాయి చెట్లు& మర్రి చెట్టు	1& 2	పైప్ లైన్	1
5	16	పట్టా	ఖుష్కి	0.36	బోయిని బిక్షపతి తండ్రి పెద్ద బాలయ్య బి. యాదయ్య తండ్రి వెంకటస్వామి	16	13	11	13	మామిడి చెట్లు	3	బోర్ &డ్రిప్	1& 1
6	16	పట్టా	ఖుష్కి	0.35 1/2	బోయిని లక్ష్మి నర్సయ్య తండ్రి పెద్ద బాలయ్య బి. యాదయ్య తండ్రి వెంకటస్వామి	16	13	11	13	–	–	డ్రిప్	1
7	16	పట్టా	ఖుష్కి	0.01	బోయిని కుమార్ తండ్రి పెద్దబాలయ్య బి. యాదయ్య తండ్రి వెంకటస్వామి	16	13	11	13	–	–	–	–
8	175	పట్టా	ఖుష్కి	5.11	బి.విద్యాసాగర్‌రావు తండ్రి రామారావు	179	నాచారం శివారు	176	174	–	–	–	–
9	176	పట్టా	ఖుష్కి	2.30	బి.విద్యాసాగర్‌రావు తండ్రి రామారావు	179	నాచారం శివారు	176	174	–	–	–	–
	మొత్తము పట్టా భూమి			15.33									

ఇట్టి ప్రకటన భూ సేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్దమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టము నం. 21/2017) ద్వారా సవరించబడిన భూ సేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్దమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) (కేంద్ర చట్టము నెం. 30/2013) ప్రకారం సంబంధం కలిగిన వ్యక్తులు అందరికి తెలియజేయుటకు గాను ఈ నోటిఫికేషన్ జారీచేయనైనది.
భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, మెదక్ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, తూప్రాన్ వారి కార్యాలయములో ఉంచనైనది. సంబందిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ మెదక్ గారు, రెవిన్యూ డివిజనల్ అధికారి, తూప్రాన్ గారిని మరియు వారి సిబ్బంది ఇట్టి సేకరణకు సంబందించిన సెక్షన్–12 ప్రకారం పైప తెలిపిన భూములలో యేదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూ కమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా స్వరూపం తెలుపు బోర్ వెయ్యటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.
సెక్షన్ 11(4) ప్రకారం భూ సేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, మెదక్ గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి కొనుగోలు/అమ్మకాలు/తాకట్లకు సంబంధించిన చర్యలు చేపట్టరాదు.
సెక్షన్ (15) ప్రకారం, ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపించిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూసేకరణపై అభ్యంతరములు ఉన్నచో అట్టి వ్యక్తులు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో జిల్లా కలెక్టర్/భూ సేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.
సం/– తహసీల్దారు తూప్రాన్ మండలము | సం/– రెవెన్యూ డివిజనల్ అధికారి తూప్రాన్ డివిజన్ | సం/–జాయింట్ కలెక్టర్ మెదక్ జిల్లా | సం/–జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా


హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
తెలంగాణ రాష్ట్ర
తొలి ముఖ్యమంత్రి గౌరవనీయులు
శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు
గారికి జన్మదిన శుభాకాంక్షలు...
మలిదశ ఉద్యమ కెరటం,
కార్మిక పక్షపాతి,
స్నేహశీలి మానవతావాది,
కాచం ఫౌండేషన్ ఛైర్మన్
డా॥ కాచం సత్యనారాయణ గుప్త
గారికి 50 వసంతాల
జన్మదిన శుభాకాంక్షలు...
కాచం సాయి
డా॥ కాచం సత్యనారాయణ గుప్త
MA(MSW),PGDCJ,LLB
TRS LB Nagar Constituency Ex-Incharge
TFTU State President
Cell: 9441222429
ఎండీ ఖలీల్
వై.కృష్ణారెడ్డి
కాచం నర్సింహులు
సీహెచ్.రాజుగుప్త
కె.రాంనరేష్
ఎం.సుధీర్‌కుమార్
కె.నాగరాజు
సీహెచ్.మధుబాబు
కె.యాదగిరి
సీహెచ్.విద్యాసాగర్
బి.సురేందర్‌రెడ్డి
ఎ.రాంకోటి
KACHAM FOUNDATION
TELANGANA FEDERATION OF TRADE UNIONS
SAMACHARA HAKKU VIKASA SAMITHI
VYSYA VIKASA VEDIKA
TUCC
HUMAN RIGHTS LITERACY MISSION
ALL INDIA PEACE AND SOLIDARITY ORGANISATION
NETAJI SUBHASH KRANTHI MANCH
SHRAMIK MAN POWER CONSULTANCY
TELANGANA VRA ASSOCIATION
RTC OUT SOURCING WORKERS UNION
TELANGANA RTC WORKERS UNION
KACHAM YUVASENA
KACHAM SPORTS ACADEMY
KACHAM PUBLICATIONS
KACHAM CINE CREATIONS
Telangana Photographers & Videographers Welfare Association
TELANGANA SCHOOL SWEEPERS ASSOCIATION
TELANGANA ELECTRICITY AND OUT CONTRACT, OUT SOURCING EMPLOYEES UNIONS
GREATER HYDERABAD TAXI OWNERS AND DRIVERS WELFARE ASSOCIATION
CHAITANYAPURI ARYAVYSYA SANGAM
TELANGANA AUTO DRIVERS UNION
CHAITANYAPURI PAINTERS ASSOCIATION
TELANGANA OC SANKSHEMA SANGAM
ప్రజాబింబం
వైశ్య వికాస వేదిక
సక్సెస్ సీక్రెట్
SUCCESS SECRET
Telangana IKP & NHC Employees and Workers Association
Indian Flavours (Lalitha Catering)
R.K.Chemicals
Navya Sri Caterers

గ్రేట్.. జీహెచ్ఎంసీ

బల్దియా బాండ్లపై కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ ప్రశంస.. వడ్డీభారంలో కొంత భరించేందుకు సంసిద్ధత

జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఫోన్‌చేసి అభినందించిన కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ సంయుక్త కార్యదర్శి సమీర్‌శర్మ



హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: బాండ్ల ద్వారా నిధులు సేకరించి జీహెచ్ఎంసీ మరో సారి దేశంలోని ఆర్థికసంస్థలను ఆకర్షించడంతోపాటు మున్సిపలేతరంగంలో స్థానికసంస్థలకు ఆదర్శంగా నిలిచిందని కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ అభినందించింది. బాండ్ల సేకరణలో పుణె మొదటి నగరంగా ఉన్నప్పటికీ.. పటిష్ఠ ఆర్థిక క్రమశిక్షణ, పకడ్బందీ పన్నుల వసూళ్లు, పాలన, పట్టణాభివృద్ధిశాఖ విభాగాల్లో సంస్కరణలు చేపట్టడం ద్వారా హైదరాబాద్ దేశంలోని ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించింది. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ సంయుక్త కార్యదర్శి సమీర్‌శర్మ జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డికి ఫోన్‌చేసి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ చేసిన విజ్ఞప్తిమేరకు బాండ్లు కొనుగోలుచేసేవారికి జీహెచ్ఎంసీ చెల్లించేవడ్డీలో రెండుశాతం వరకు భరించేందుకు ఆయన సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనలు పంపాలని కోరారు. వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి పథకం (ఎస్సార్డీపీ) కోసం నిధుల సమీకరణలో భాగంగా జీహెచ్ఎంసీ మున్సిపల్ బాండ్లను జారీచేస్తున్నది. దీనిద్వారా రూ.1,000 కోట్లు సమీకరించాలని లక్ష్యంగాను.. మొదటివిడతలో రూ.8.9శాతం వడ్డీపై రూ.200 కోట్లు సేకరించేందుకు ఇటీవల ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ నిర్వహించారు. దీనికి అనూహ్య స్పందన లభించింది. బాండ్ జారీలో విజయవంతమైనందుకు కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి సమీర్‌శర్మ జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఫోన్ ద్వారా అభినందనలు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్లు ప్రభుత్వాలపై ఆధారపడకుండా సొంతంగా ఎదిగేందుకు ఈ విధానం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇతర కార్పొరేషన్లు కూడా ఇదేబాటలో నడవాలని ఆకాంక్షించారు. కమిషనర్ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్‌లో మరే ఇతర నగరాల్లోలేని విధంగా ఎస్సార్డీపీ, డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలను వేల కోట్ల వ్యయంతో జీహెచ్ఎంసీ చేపడుతున్నట్టు.. ఒక్క పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతో ఇంత భారీ ప్రాజెక్టులు చేపట్టే వీలులేనందున బాండ్లు, టర్మ్‌లోన్ల రూపంలో నిధులను సమీకరిస్తున్నట్టు చెప్పారు. బల్దియాకున్న ఆర్థిక మూలాల ప్రాతిపదికన కేర్, ఇండియా రేటింగ్ సంస్థలు ఏఏ రేటింగ్ ఇచ్చినట్టు గుర్తుచేశారు. దేశంలోని 94నగరపాలక సంస్థల్లో కేవలం పది సంస్థలకు మాత్రమే ఏఏ రేటింగ్‌ను ఆర్థిక సంస్థలిచ్చినట్టు చెప్పారు. 2016-17లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆర్థిక సర్వేలోనూ పారదర్శకత, జవాబుదారీతనంలో జీహెచ్ఎంసీ దేశంలోని స్థానిక సంస్థల్లో రెండో స్థానంలో నిలిచినట్టు తెలిపారు. రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కే తారకరామారావు మార్గదర్శకత్వంలో ఇప్పటికే పలుమార్లు నగర మేయర్ బొంతు రామ్మోహన్‌తోకలిసి ఆర్థికసంస్థలతో చర్చలు జరిపినట్టు చెప్పారు.

మార్చి 5 నుంచి ఏపీ బడ్జెట్ సమావేశాలు

హైదరాబాద్/అమరావతి, నమస్తే తెలంగాణ: ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాలు వచ్చే మార్చి 5 నుంచి జరుగనున్నాయి. మార్చి 8న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నట్టు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు. అమరావతిలో శుక్రవారం బడ్జెట్ రూపకల్పనపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. అవసరమైన నిధులపై అంచనాలు సిద్ధం చేసుకోవాలని ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. అన్ని శాఖల్లో సంస్కరణలు తీసుకువస్తున్నామని, అవసరమైతే పాత చట్టాలను రద్దుచేసి కొత్త చట్టాలను తీసుకువస్తామని ఆయన తెలిపారు.

ఐదువేలతో జీవించేదెట్లా?

ఎస్పీడీసీఎల్‌ను ప్రశ్నించిన హైకోర్టు



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: విద్యుత్ ప్రమాదానికి గురైన వ్యక్తికి మానవతా దృక్పథంతో ఉద్యోగమిచ్చి కేవలం రూ.ఐదువేల వేతనం ఇస్తామన్న దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎస్పీడీసీఎల్) తీరుపై ఉమ్మడి హైకోర్టు అసంతృప్తి వ్యక్తంచేసింది. ఆఫీస్ సబార్డినేట్‌గా తాత్కాలిక పోస్టును ఇచ్చి, రూ.ఐదువేల వేతనం చెల్లిస్తే.. అతని జీవనం ఎలా సాగుతుందని ప్రశ్నించింది. కనీస వేతనం చెల్లించాలనే నిబంధనలు విస్మరించడం తగదని పేర్కొన్నది. నాగర్‌కర్నూల్ జిల్లా రాచూర్‌కు చెందిన వెంకటేశ్వర్లు విద్యుత్ పనులుచేసే కాంట్రాక్టర్ వద్ద కార్మికుడిగా పని చేసేవాడు. విధి నిర్వహణ సమయంలో విద్యుత్ షాక్‌కు గురయి కుడిచేయి కోల్పోయాడు. ఎలాంటి ఆధారం లేకపోవడంతో పరిహారం కోసం వెంకటేశ్వర్లు హైకోర్టును ఆశ్రయించాడు. విచారణ చేపట్టిన న్యాయస్థానం.. అతనికి తాత్కాలిక ఉద్యోగం కల్పించాలని ఎస్పీడీసీఎల్‌ను అప్పట్లోనే ఆదేశించింది. ఉద్యోగం కల్పించడానికి నిరాకరించడంతో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలుచేశారు. దీనిపై విచారణ సందర్భంగా ఆఫీస్ సబార్డినేట్ పోస్టును ఇస్తున్నట్టు విద్యుత్ సంస్థ తెలిపింది. నెలకు రూ.ఐదువేల వేతనం ఇస్తామని చెప్పడంతో.. హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. వేతనం విషయాన్ని పునఃపరిశీలించాలని ఆదేశించింది.



సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'ఎస్సీ, ఎస్టీల నిధుల ఖర్చు' అనే అంశంపై జరిగిన సమావేశంలో అభివాదం చేస్తున్న వంగపల్లి శ్రీనివాస్ తదితరులు

ఎస్సీ, ఎస్టీ హక్కుల సాధన కోసం ఉమ్మడిగా కృషిచేస్తాం

ఎమ్మార్పీఎస్(టీఎస్), మాల మహానాడు నేతలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఎస్సీ, ఎస్టీల హక్కుల సాధన కోసం ఉమ్మడిగా కృషిచేస్తామని ఎమ్మార్పీఎస్(టీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్, మాల మహానాడు అధ్యక్షుడు చెన్నయ్య చెప్పారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'ఎస్సీ, ఎస్టీల నిధుల ఖర్చు' అనే అంశంపై దళిత, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో ఖర్చుచేయాలని, నిధులు క్షేత్రస్థాయిలో అందేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలని కోరారు. తమ ప్రతిపాదనలను రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డిని కలిసి వివరిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ నిధుల వినియోగం అంశంపై మార్చి 4న ఆయా కులసంఘాలతో బహిరంగసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఉప కులాల నాయకులు సీహెచ్ రాజమౌళి, చింతల మల్లికార్జున్, ప్రేమ్‌కుమార్, యాదగిరి, బానాల మంగేశ్, టీ వీరేశం, నాగిళ్ల కిష్టయ్య, రాజునాయక్, తూర్పాటి హన్మంతు, రేణికుంట్ల మురళి, మేడిపాపయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 20న జాతీయ ఎస్సీ కమిషన్ 2క

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని దళితుల ఆర్థిక, సామాజిక ప్రగతిపై పరిశీలన కోసం జాతీయ ఎస్సీ కమిషన్ బృందం ఈ నెల 20న హైదరాబాద్‌కు రానుంది. కమిషన్ చైర్మన్ రామ్‌శంకర్ కథేరియా, వైస్‌చైర్మన్ ఎల్ మురుగన్, సభ్యులు కే రాములు, యోగేంద్రపాశ్వాన్, స్వరాజ్‌విద్వాన్, ప్రధాన కార్యదర్శి స్మితతో కూడిన బృందం రెండురోజులపాటు పలు సమావేశాలు నిర్వహించనుంది. 20న ఎస్సీ కులసంఘాల ప్రతినిధులతో సమావేశమై ఫిర్యాదులు, సూచనలను స్వీకరించనున్నారు. 21న ఎస్సీ రాష్ట్ర అభివృద్ధిశాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి, డీజీపీ మహేందర్‌రెడ్డి, ఎస్సీ అభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి జ్యోతిబుద్ధప్రకాశ్, ఇతర ప్రభుత్వ కార్యదర్శులతో రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు.

Free Training Free Training Free Training Free Training Free Training
Be an Entrepreneur & Create Jobs
ENTREPRENEURSHIP & SKILL DEVELOPMENT PROGRAMMES
For UNEMPLOYED YOUTH
Courses Offered Under ATI Scheme-Ministry of MSME 2017-18
125 Hrs: Graphic Design- Faculty: Mr. A. Nageswara Rao -7793961283
Linux Administration, MCP&CCNA-: Mr. J. Anjineyulu-9059582566
SQL Server DBA -: Mr. N. Kota Reddy- 9441003704
Visual Effects- Please contact Registration Desk at a-block ni-msme
250 Hrs: Advance Java : Please contact Registration Desk at a-block ni-msme
Dot- Net Technology & Net Programming: Mr. N. Kota Reddy-9441003704
300 Hrs: Multimedia & Animation, Web Designing - Mr. A. Nageswara Rao-7793961283
3D-Animation: Please contact Registration Desk at a-block ni-msme
Eligibility : Age should be above 18 years and below 35 years
Qualification : 12th pass mandatory / Equivalent for all courses
Identity proofs : Aadhar card + (Any State/Central govt. issued ID's) I.E: (Voter-ID, Driving license, Passport, Pan card, Ration card & Bank Pass book)
For Registration: Please bring the documents i.e. X & XII or Equivalent, Pass memo's, Aadhar card ID, and Any State or central government issued ID Xerox Copies, 3 Passport size photographs only. (Registration are on, First-cum-First Serve basis only)
Contact: National Institute for Micro, Small and Medium Enterprises (ni-msme)
An Organisation of Ministry of MSME, Govt. of India & An ISO 9001-2008 Organisation
At Block-A, ni-msme campus, Yousufguda, Hyderabad, Telangana, Pin: 500045
Phone: 040-23633249/251/300, Website: www.nimsme.org

BSS BSS
BHARAT SEVAK SAMAJ
A National Development Agency Promoted by
GOVT. OF INDIA
Skill Development Program on
బంగారు ఆభరణాల వెలకట్టడం
స్థలం హైదరాబాద్ తేది 5 to 8 March 2018
కోర్సు ఫీజు Rs.8200 అర్హత కనీసం 8th std
కోర్సు కంటెంట్ ప్రాథమిక మెటలర్జీ, టంకము, బంగారు స్వచ్ఛత, జ్యువెలరీ మరియు నకిలీ ఆభరణాల గుర్తింపు, నికర బరువు లెక్కించడం
ప్రయోజనాలు ఆభరణాల అవుట్లెట్ ప్రారంభించడానికి, కుదువ వ్యాపారం ప్రారంభించడానికి బ్యాంకులు మరియు ఆర్థిక బంగారు విలువ నిర్ధారకుడు ఉద్యోగం పొందడానికి సంస్థలు, వాణిజ్య ఆభరణాల కొనుగోలు సహాయపడుతుంది.
మరిన్ని వివరాల కోసం GLOBAL GOLD FOUNDATION PVT LTD
సంప్రదించండి : 9652611011, 9652611022

మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్ ఇ-టెండర్లు కోరుతూ ప్రకటన

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఇంజినీర్ R&D సికింద్రాబాద్, జూబ్లీ బస్ స్టేషన్ ఎదురుగా, పికెట్, సికింద్రాబాద్-500003 వారు దిగువ పని కొరకు సింగిల్ స్టేజ్ రెండు కవర్ల బిడ్ విధానంలో ఆన్‌లైన్ ఐటం రేట్ బిడ్లు కోరుచున్నారు:

1. **పని పేరు:** RCI హైదరాబాద్ వద్ద బిల్డింగ్ నం.లు 0301 మరియు 0302లకు మార్పులు/చేర్పులు.
2. **అంచనా వ్యయం:** రూ. 131.00 లక్షలు.
3. **పూర్తిచేయు కాలం:** 365 రోజులు

తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్ **eprocuremes.gov.in/ eprocure.gov.in**ని చూడగలరు.

సం/- (పి.వెంకటేశ్వర్ రావు)
డిప్యూటీ డైరెక్టర్ (కాంట్రాక్ట్స్), చీఫ్ ఇంజినీర్ తరపున
DAVP 10102/11/2449/1718

మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్ ఇ-టెండర్లు కోరుతూ ప్రకటన

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఇంజినీర్ R&D సికింద్రాబాద్, జూబ్లీ బస్ స్టేషన్ ఎదురుగా, పికెట్, సికింద్రాబాద్-3 వారు దిగువ పని కొరకు సింగిల్ స్టేజ్ రెండు కవర్ల బిడ్ విధానంలో ఆన్‌లైన్ ఐటం రేట్ బిడ్లు కోరుచున్నారు:

1. **పని పేరు:** CVRDE AVADI చెన్నై వద్ద ట్రయల్ స్క్వార్‌డ్రాన్‌లో సింగిల్ లివింగ్ JCOs అకామడేషన్ మరియు JCOs మెస్‌కి ప్రత్యేక మరమ్మతులు.
2. **అంచనా వ్యయం:** రూ. 35.00 లక్షలు.
3. **పూర్తిచేయు కాలం:** 270 రోజులు

తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్ **https://defproc.gov.in**ని చూడగలరు.

సం/- (పి.వెంకటేశ్వర్ రావు)
డిప్యూటీ డైరెక్టర్ (కాంట్రాక్ట్స్), చీఫ్ ఇంజినీర్ తరపున
DAVP 10102/11/2448/1718

తెలంగాణ రాష్ట్ర వైద్యసేవలు & మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ

2వ అంతస్తు, DM&HS కేంపస్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్-500095
ఫోన్ నం: 040-24656688, ఫ్యాక్స్: +91-40-24745510, ఇ-మెయిల్: cetsmsidc@gmail.com

టెండరు ప్రకటన నం. 13/TSMSIDC/2017-18, తేది: 15-02-2018

దిగువ పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం ద్వారా టెండర్లు కోరబడుతున్నవి:
1) నిర్మల్ జిల్లాలో నిర్మల్ వద్ద న్యూ DEIC సెంటర్ యొక్క నిర్మాణం (1వ అంతస్తు) (4వ పిలుపు) 2) పెద్దపల్లి జిల్లాలో CHC ... http://www.tsmsidc.telangana.gov.in వద్ద చూడవచ్చు.

సం/- డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్
DIPR R.O. No. 599pp/CL/ADVT/1/1/2017-18, Dt: 16-02-18

తెలంగాణ ప్రభుత్వం రహదారులు & భవనముల శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

NIT. No. 19/2017-18/ABD/DB/HD/NIT/145 **తేది: 15-02-2018**

P/o తెలంగాణ రాష్ట్ర విధాన సభ, P/o న్యూ MLA క్వార్టర్స్, హైదరాబాద్‌లో 2 ప్రత్యేక మరమ్మతు పనులు చేపట్టుట కొరకు దిగువ సంతకందారుచే టెండర్లు కోరబడుచున్నవి. మొత్తం ECV: రూ. 9,63,470/- డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 15-02-2018న మ. 3.00 గం. డౌన్‌లోడ్ ముగింపు తేది: 19-02-2018న మ. 3.00 గం. బిడ్ తెరుచు తేది: 19-02-2018న మ. 3.30 గం.ల నుండి. ఫోన్ నం. 040-23232065/సెల్ నం. 9440818113, ఇ-మెయిల్: ee_abd@yahoo.com. తదుపరి వివరాల కొరకు https://www.tender.telangana.gov.inను దర్శించండి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, (R&B) అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR RO No. 3043/CL/Advt/1/1/2017-18, Dt: 16/02/2018

తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ, ఖమ్మం

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

NIT No. 92-100/2017-18, **తేది: 10-02-2018 (1వ పిలుపు)**

PR సర్కిల్, ఖమ్మంలో 9 రోడ్ పనులు చేపట్టుటకు దిగువ సంతకందారుచే టెండర్లు కోరబడుచున్నవి. మొత్తం ECV: రూ. 3334.95 లక్షలు. టెండరు నిబంధనలు, SBD & షెడ్యూలు 16-02-2018 నుండి ఇ-మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in/login.htmlలో లభిస్తాయి. టెండర్ల ఆన్‌లైన్ దాఖలుకు ఆఖరి తేది: 24-02-2018. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in/login.htmlలో చూడవచ్చును.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, P.R. సర్కిల్, ఖమ్మం.
DIPR RO No. 3047/CL/Advt/1/1/2017-18, Dt: 16/02/2018

TELANGANA STATE PUBLIC SERVICE COMMISSION

Prathibha Bhavan, M.J.Road, Nampally, Hyderabad

FOREST BEAT OFFICER IN FOREST DEPARTMENT (GENERAL RECRUITMENT)

The candidates who applied for the post of Forest Beat Officer vide Notification No.48/2017 are informed that as per the clarification received from the Board of Intermediate, Diploma holders are not considered for the above said post as Diploma is not considered an equivalent qualification for Intermediate course by the Board of Intermediate education.

Hyderabad
Dt: 16/02/2018
Sd/-
SECRETARY
DIPR R.O. No. 601pp/CL/Advt/1/1/2017-18



తెలంగాణ ప్రభుత్వం రోడ్లు & భవనాల శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

NIT No.642/DCE(R)/EE-R/DEE-1/AE-4/2017, **తేది: 14-02-2018**

రూరల్ సర్కిల్‌లో 2 పనులు అనగా నాన్-ప్లాన్ క్రింద 1 పని మరియు ప్లాన్ క్రింద 1 పని కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరుదారులు టెండరు షెడ్యూళ్ళను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in నుండి 17-02-2018న రా. 10.00 గంటల నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది : 26-02-2018న లేదా ఆలోగా మ. 3.00 గంటల వరకు. సంబంధిత అధికారి పేరు : సూపరింటెండింగ్ ఇంజినీర్ (R&B) రూరల్ సర్కిల్, హైదరాబాద్. ఫోన్ నం. 040-23731748, సెల్ నం. 9440818043. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.inలో చూడవచ్చును.

సం/- ఇంజినీర్-ఇన్-చీఫ్ (R&B) స్టేట్ రోడ్స్ & CRN
DIPR RO No.3039/CL/Advt/1/1/2017-18, Dt: 16/02/2018

తెలంగాణ ప్రభుత్వం వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ

పేపరు ప్రకటన

RC.No.26/TSWMCSF/2017 **తేది : 16-02-2018**

2017-18 సం|| తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున రజకుల మరియు నాయీబ్రాహ్మణల అభివృద్ధికై రూ.1.00 లక్ష మరియు రూ.2.00 లక్షల యూనిట్లతో, రజకుల ఫ్రీ ఫ్యాబ్రికేటెడ్ బంకు, వాషింగు మిషనరి, ఇస్త్రీ పెట్టెలు, ఇతర లాండ్రీ సామాగ్రిలతో, కొత్తగా లాండ్రీ యూనిట్లు, అదే విధముగా నాయీబ్రాహ్మణులకు కొత్తగా హేర్ డ్రస్సింగ్ సెలూనులు, బ్యూటీ పార్లర్, మొబైల్ కిట్, నాదస్వరము మరియు బ్యాండు సెట్ యూనిట్లతో ఏర్పాటు చేయడము జరుగును.
ఆసక్తిగల (E.O.I) కంపెనీలు మరియు డీలర్లు, వ్యాపారములో 3 సం||ల అనుభవము కలిగి సంవత్సరమునకు రూ. 5.00 కోట్ల టర్నోవరుకలిగిన వారినుండి ధరల వివరములు కోరడమైనది.
పైన తెలిపిన పథకముల స్పెసిఫికేన్ల వివరములు Web:http://tsbcwd.cgg.gov.in వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని, ఇందులో పొందు పరచిన స్పెసిఫికేషన్లే కాకుండా పూర్తిస్థాయి ప్యాకేజీతో మీ స్వంత ప్రపోజలు కూడా అన్ని స్పెసిఫికేషన్లతో కలిపి ఇవ్వవచ్చును. పూర్తి చేసిన వివరముల క్రింది చిరునామాకు 17.02.2018 నుండి 28.02.2018 సా|| 4 గంటలలోపు పంపగలరు.
చిరునామ: Managing Director, Telangana Washermen Coop. Societies Federation Ltd., 2. Telangana Nayee Brahmins Cooperative Socities Federation Ltd. DSS Bhavanm, Masab Tank, Hyderabad.
గమనిక: ఇట్టి విరములు పై మార్పు/ రద్దుకు పూర్తి అధికారము ఫెడరేషన్‌కు కలదు. సంప్రదించవలసిన ఫోను నంబరు- 040-23391274

సం/- మేనేజింగ్ డైరెక్టరు, తెలంగాణ వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషను మరియు తెలంగాణ నాయీబ్రాహ్మణ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషను
DIPR RO No.600pp/CL/Advt/1/1/2017-18, Dt: 16/02/18

THE SINGARENI COLLIERIES COMPANY LIMITED

(A Government Company)
Regd. Office: Kothagudem Collieries - 507 101.

E-Procurement Notice

The following list of Tenders have been floated through GEP NIC Portal for procurement. For details, please visit **http://singareni-tenders.gov.in/**

NIT/Enquiry No. - Description/Subject - Last date for Submission of bid(s)
E0317O0325 - Supply of TC AND ST TRR DRILL BITS FOR OC PROJECTS - 27-02-2018 -17:00 hrs.
E1017O0485 - Procurement, Erection and commissioning and AMC of Single Phase Static Energy Meters with AMR of L and T make only - 03-03-2018 - 17:00 hrs.
E0317O0449 - Procurement of Induction Hardened NQ Wire Line Drill Rods - 21-02-2018 - 17:00 hrs.
E0317O0235 - Supply of Ventilators and Pulse Oxymeters for use at our Hospitals with 3 years warranty and 7 years CMC - 13-03-2018 - 17:00 hrs.
E0317O0236 - Supply of Bed Side Monitor for use at our Hospitals with 3 years warranty and 7 years CMC - 13-03-2018 - 17:00 hrs.

PR/2017-18/MP/NEO/169 For GM (MP)









అటవీ భూముల గుర్తింపునకు చర్యలు

రెవెన్యూ ఉన్నతాధికారులతో త్వరలో సమావేశం

అటవీ, పర్యావరణశాఖ మంత్రి జోగురామన్న

హైదరాబాద్, నమస్తేతెలంగాణ: అటవీ భూముల సరిహద్దులను గుర్తించడానికి రెవెన్యూ ఉన్నతాధికారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు. రెవెన్యూశాఖతోపాటు పరిశ్రమలు, గనుల శాఖ అధికారులతో సమన్వయంతో వ్యవహరించి అనుమతుల్లో జాప్యం లేకుండా చూడాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. అటవీ భూముల సర్వే, అర్బన్ పార్క్‌ల ఏర్పాటుపై ఆయన శుక్రవారం సచివాలయంలో అటవీశాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. వరంగల్, నాగర్‌కర్నూలు, భూపాలపల్లి, ఆసిఫాబాద్, మహబూబాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్ జిల్లాల్లో అటవీ భూముల సరిహద్దులను గుర్తించాల్సి ఉందని అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ప్రశాంత్‌కుమార్ ఝా మంత్రికి వివరించారు. కొన్నిచోట్ల రికార్డులు అందుబాటులో లేకపోవడంతో భూముల గుర్తింపు సరిగ్గా జరుగలేదని తెలిపారు. రెవెన్యూ అధికారుల సహకారంతో త్వరలో భూముల వివరాలను తేలుస్తామన్నారు. రాష్ట్రంలో అటవీభూముల లెక్కల్లో తేడా లేదని స్పష్టం చేశారు. దీనిపై రెవెన్యూ ఉన్నతాధికారులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తామని అధికారులకు మంత్రి తెలిపారు. మరోవైపు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు అర్బన్ లంగ్ స్పేస్‌లు, ఉద్యానవనాల అభివృద్ధి ప్రణాళికలపై మంత్రి సమీక్షించారు. అటవీ భూములను కాపాడుకోవాలని, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అటవీ అనుమతులపై జాప్యం ఉండొద్దని అధికారులకు సూచించారు. గనుల శాఖ పంపే ప్రతిపాదనలకు వెంటనే అనుమతుల జారీకి చర్యలు తీసుకోవాలన్నారు.

జీవో 31 రద్దుపై సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

అంబర్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం జీవో 31ని రద్దు చేసినందుకు సీఎం కేసీఆర్, బీసీ సంక్షేమశాఖ మంత్రి జోగు రామన్నకు తెలంగాణ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుందారం గణేశ్‌చారి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం రద్దుజీవో కాపీని మంత్రి రామన్న ద్వారా అందుకున్నారు. జీవో 31 రద్దు ద్వారా విశ్వబ్రాహ్మణులకు, రైతులకు తుమ్మ, వేప కట్టె కొట్టేందుకు వెసులుబాటు కలిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జోగు రామన్నను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకుడు నెరేళ్ల గురుచరణం, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, యాదాద్రి, రంగారెడ్డి, జిల్లాల అధ్యక్షులు ఉపేంద్రచారి, కందుకూరి జంగాచారి, భువనగిరి సంఘం గౌరవ అధ్యక్షుడు వల్లబోజు రఘుపతిచారి, నాయకులు ప్రతాప్, మేడోజు శంకరచారి, వల్లబోజు నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.



జీవో 31ని రద్దు చేసిన జీవో కాపీని మంత్రి జోగురామన్న చేతులమీదుగా అందుకుంటున్న కుందారం గణేష్‌చారి తదితరులు





ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత తెలంగాణ భవన్‌లో కేక్ కట్‌చేస్తున్న టీఆర్‌ఎస్ కార్మిక విభాగం నేత రాంబాబు యాదవ్ తదితరులు

త్వరలో రజక, నాయీబ్రాహ్మణులకు పరికరాల సరఫరా

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కులవృత్తులను ప్రోత్సహించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రజక, నాయీబ్రాహ్మణులకు రూ.500 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించింది. ఈ నిధులతో రజకులు, నాయీబ్రాహ్మణులు తమ వృత్తిని కొనసాగించేందుకు ప్రభుత్వపరంగా ఒక్కొక్క లబ్ధిదారుడికి రూ.2 లక్షలలోపు విలువైన యూనిట్లను అందజేస్తారు. ఆయా పరికరాలను సరఫరాచేసేందుకు కంపెనీల కొటేషన్లను శనివారం నుంచి 28 వరకు స్వీకరిస్తారు. రజకులకు ప్రీ ఫ్యాబ్రికేటెడ్ బంకు, వాషింగ్‌మిషనరీ, ఇస్త్రీపెట్టెలు, ఇతర లాండ్రీ సామగ్రితోపాటు కొత్తగా లాండ్రీ యూనిట్లు అందజేస్తారు. నాయీబ్రాహ్మణులకు కొత్తగా హెయిర్‌డ్రెస్సింగ్ సెలూన్లు, బ్యూటీపార్లర్, మొబైల్‌కిట్, నాదస్వరం, బ్యాండు యూనిట్లను అందజేస్తారు. వీటిని సరఫరాచేసేందుకు ఆసక్తి కలిగిన కంపెనీలు, డీలర్లు, వస్తువులవారీగా ధరల వివరాలను http//tsbcwd.cgg.gov.in వెబ్‌సైట్లో పేర్కొన్న ఫార్మాట్ ప్రకారం నమోదుచేసి తెలంగాణ రజక, నాయీబ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్లకు వేర్వేరుగా దరఖాస్తుచేయాలని బీసీ సంక్షేమశాఖ అధికారులు సూచించారు.



సెప్టిక్‌ట్యాంకులో ఊపిరాడక ఏడుగురు కూలీల దుర్మరణం

చిత్తూరు జిల్లాలో విషాదం.. మృతుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా పలమనేరు మండలం, మోరం గ్రామంలో ఘోరం జరిగింది. గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర హేచరీస్‌లో సెప్టిక్ ట్యాంకు శుభ్రం చేయడానికి దిగిన ఏడుగురు కార్మికులు ఊపిరాడక మృత్యువాతపడ్డారు. శుక్రవారం ఉదయం హెచరీస్ యాజమాన్యం ఆదేశాలతో వ్యర్థాలను శుభ్రం చేసేందుకు కార్మికులు సెప్టిక్ ట్యాంకులోకి దిగారు. మొదటదిగిన నలుగురు కార్మికులు స్పృహ కోల్పోయారు. వాళ్లను పైకి లాగేందుకు ప్రయత్నించిన మరో ముగ్గురు కార్మికులు కూడా అపస్మారకస్థితికి వెళ్లారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకొని డ్రైనేజీ పైకప్పును తొలిగించి కార్మికులను వెలికి తీశారు. చికిత్స కోసం వారిని పలమనేరు ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో నలుగురు కార్మికులు మృతిచెందారు. మరో ఇద్దరు దవాఖానలో చికిత్స పొందుతూ చనిపోయారు. చిత్తూరు వైద్యశాలకు తరలిస్తుండగా మరో కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. మృతులను రెడ్డప్ప, రమేశ్, రామచంద్ర, కేశవ, గోవిందస్వామి, బాబు, వెంకట రాజుగా గుర్తించారు. తీవ్ర అస్వస్థతకు గురైన శివ అనే వ్యక్తిని వెంటనే బయటికి తీసి దవాఖానకు తరలించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10లక్షలు, హెచరీస్ రూ.15 లక్షల చొప్పున పరిహారం చెల్లించనున్నది. మృతుల కుటుంబా లను కలెక్టర్ ప్రద్యుమ్న, ఎమ్మెల్సీ దొరబాబు పరామర్శించారు. మృతుల భార్యలకు వితంతువు పెన్షన్లు ఇస్తామని కలెక్టర్ ప్రద్యుమ్న హామీ ఇచ్చారు. వెంకటేశ్వర హేచరీస్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ దవాఖానకు తరలించారు.








ఏపీలో కేఈ కుమారుడిపై అరెస్ట్ వారెంట్


హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా పత్తికొండ నియోజకవర్గానికి చెందిన వైసీపీనేత చెరుకులపాడు నారాయణరెడ్డి హత్యకేసులో ఏపీ ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి కుమారుడు శ్యాంబాబుపై డోన్ కోర్టు శుక్రవారం అరెస్ట్ వారెంట్ జారీచేసింది. గత ఏడాది మే 22వ తేదీన హత్యకు గురైన నారాయణరెడ్డి హత్య కేసులో కేఈ కుటుంబపై ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో డిప్యూటీ సీఎం కుమారుడు శ్యాంబాబుతో సహా మరో ఇద్దరిని నిందితులుగా చేర్చి, అరెస్ట్ చేయాలని డోన్ న్యాయస్థానం శుక్రవారం తీర్పునిచ్చింది. తన భర్త నారాయణరెడ్డితోపాటు మరోవ్యక్తిని అతికిరాతకంగా హత్యచేసిన శ్యాంబాబు, పోలీసులపై ఒత్తిడితెచ్చి చార్జిషీట్లో ఆయన పేరు, అనుచరుల పేర్లు తొలగించుకున్నారని ఆరోపిస్తూ మృతుని భార్య శ్రీదేవి డోన్ కోర్టులో ప్రైవేటుకేసు దాఖలు చేశారు. ఈ కేసులో కేఈ శ్యాంబాబుతోపాటు ఆస్పరి జడ్పీటీసీ కప్పెట్రాల బొజ్జమ్మ, అప్పటి వెల్దుర్తి ఎస్‌ఐ నాగతులసీప్రసాద్‌లను ముద్దాయిలుగా చేర్చాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం కేఈ కుమారుడు శ్యాంబాబు, బొజ్జమ్మ, ఎస్‌ఐ నాగప్రసాద్‌లపై అరెస్ట్ వారెంట్ జారీచేస్తూ, వారిని కేసులో నిందితులుగా చేర్చాలని పోలీసులకు సూచించింది.













జై తెలంగాణ! జై కేసీఆర్!

కారణ జన్ముడు మన ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి...
జన్మదిన శుభాకాంక్షలు




ప్రతి రైతు ఇంట వెలుగు నింపిన దీపం మీరు
ప్రతి రైతు కంటి నిండా కనిపించే సిరి సంపదల రాశి మీరు
మిషన్ కాకతీయతో పరుగుపెట్టే పంట కాలువలు
భగీరథతో తీరుతున్న తాగునీటి వెతలు
సాగుకు సతమతమయ్యే రైతుకు
విత్తునాటే కాలానికి అంది వస్తున్న సాగు సాయం
రైతు మదినిండిన సంతోషం

ఇరవై నాలుగ్గంటలు వికసించిన విద్యుత్తేజం
రైతు జీవితాన నింపే వెలుతురు హారం
సకాలానికి చేతికందుతున్న విత్తనాలు, ఎరువులు
రైతు హృదయంనిండా బంగారుపంటల కలలు
రైతు బాంధవా! తెలంగాణ విధాతా!!
అభివృద్ధికి దారంటే తెలంగాణ ప్రభుత్వ పథకమేనని
విశాల భారతం కొనియాడే వేళ
మీ జన్మదినం... తెలంగాణకు సంబురం



డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి
MLC & ప్రభుత్వ విప్
TRS రాష్ట్ర ప్రదాన కార్యదర్శి,
చైర్మన్, అనురాగ్ గ్రూప్ విద్యాసంస్థలు

ఇద్దరు ఐపీఎస్‌లకు కేంద్ర డిప్యూటేషన్




సీవీ ఆనంద్



చారుసిన్హా

- సీఐఎస్ఎఫ్ ఐజీగా సీవీ ఆనంద్
- సీఆర్‌పీఎఫ్ ఐజీగా చారుసిన్హా
- రాష్ట్ర సీఎస్‌కు కేంద్ర హోంశాఖ లేఖ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర క్యాడర్‌కు చెందిన ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్ (1991), చారుసిన్హా (1996) డిప్యూటేషన్‌పై ఐదేండ్లపాటు కేంద్ర సర్వీస్‌లో విధులు నిర్వహించనున్నారు. సీవీ ఆనంద్‌ను సీఐఎస్ఎఫ్ ఐజీగా, చారుసిన్హాను సీఆర్‌పీఎఫ్ ఐజీగా నియమించినట్టు కేంద్ర హోంశాఖ అండర్ సెక్రటరీ ముఖేష్ సహాని రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి గురువారం లేఖరాశారు. ఇద్దరినీ రిలీవ్ చేయాలని కోరారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా పనిచేస్తున్న ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్, పోలీసు ట్రైనింగ్ ఐజీగా పనిచేస్తున్న ఐపీఎస్ అధికారిణి చారుసిన్హా కేంద్ర సర్వీసుల్లో పనిచేసేందుకు గతంలోనే దరఖాస్తు చేసుకున్నారు. ప్రతి రాష్ట్రంలోని ఐపీఎస్ అధికారులు కేంద్ర సర్వీసుల్లో పనిచేయాల్సి ఉంటుంది. రాష్ట్ర డీజీపీగా పనిచేస్తున్న ఎం మహేందర్‌రెడ్డి కూడా 1998-2003 మధ్యకాలంలో నేషనల్ పోలీసు అకాడమీలో అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేశారు.



స్వచ్ఛ సర్వేక్షణ్‌పై నేడు భారీ సభ

ఉప్పల్ స్టేడియం వేదికగా 30 వేల మందికి అవగాహన

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:

ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్-2018పై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు శనివారం ఉప్పల్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భారీ సభను ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం కానున్న ఈ సభలో నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, పద్మారావు, నగర మేయర్ బొంతు రామ్మోహన్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్‌లు, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులతోపాటు సీఎంవో ఓఎస్డీ దేశపతి శ్రీనివాస్, సినీనటి అమల, గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, పలువురు క్రీడా, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. కార్యక్రమంలో భాగంగా దాదాపు 30వేల మందికి స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పించనున్నారు. ఉప్పల్ సర్కిల్‌లోని స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరవుతారని అధికారులు తెలిపారు. సాంస్కృతికసారథి కళా బృందాలతో కళా ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ మేరకు మేయర్ బొంతు రామ్మోహన్ శుక్రవారం ఉప్పల్ స్టేడియాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆటో డ్రైవర్లు ముందుకొచ్చారు. శుక్రవారం జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయం వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ఆటోల ద్వారా ప్రచారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ బొంతు రామ్మోహన్ ఆటోలకు స్వచ్ఛ సర్వేక్షణ్ పోస్టర్లను అంటించారు.








ఏప్రిల్‌లో చంద్రయాన్-2

చంద్రుడి దక్షిణ ధ్రువంపై రోవర్‌ను దింపనున్న ఇస్రో

న్యూఢిల్లీ: చంద్రుడిపై పరిశోధనలకు ఉద్దేశించిన చంద్రయాన్-2 ప్రయోగాన్ని ఏప్రిల్‌లో నిర్వహించనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటిసారి చంద్రుడిపైకి రోవర్‌ను పంపనున్నారు. ఈ ప్రాజెక్టు వ్యయం రూ.800 కోట్లని, తుది ఏర్పాట్లు జరుగుతున్నాయని ఇస్రోచైర్మన్ కే శివన్, కేంద్ర ప్రభుత్వ అంతరిక్ష విభాగం ఇంచార్జి జితేంద్ర సింగ్ తెలిపారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై రోవర్‌ను దింపి నీటి జాడలపై పరిశోధనలు జరుపనున్నామన్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువానికి సంబంధించిన సమాచారం ప్రపంచానికి పెద్దగా తెలియదని, ఇక్కడ లక్షల ఏండ్ల కిందట ఏర్పడిన పురాతన శిలలు ఉన్నాయని, విశ్వం పుట్టుకపై పరిశోధనలకు ఇవి ఉపయోగపడుతాయన్నారు.





సౌర వ్యవస్థ వెలుపల 100 నూతన గ్రహాలు

లండన్: సౌర వ్యవస్థ వెలుపల 100 నూతన గ్రహాలను కనుగొన్నామని శాస్త్రవేత్తలు తెలిపారు. దీంతో నాసా చేపట్టిన కే2 మిషన్ ద్వారా ఇప్పటివరకు కనుగొన్న నూతన గ్రహాల సంఖ్య 300కు చేరిందని చెప్పారు. 'మొత్తం గ్రహాల్లో 275 గ్రహాలను పరిశీలించాం. అందులో 149 గ్రహాల లక్షణాలను కలిగి ఉన్నాయి. ఈ 149లో 95 నిజమైన గ్రహాలుగా తేలాయి' అని డెన్మార్క్‌లోని టెక్నికల్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి అండ్రూ మయో తెలిపారు. నూతన గ్రహాలను కనుగొనడానికి 2009లో కెప్లర్ అంతరిక్ష నౌకను అంతరిక్షంలోకి పంపారని, ఈ నౌక పంపిన చిత్రాలను మొదట 2014లో విశ్లేషించారని చెప్పారు.









